
ఆంధ్రసాహిత్యపరిషత్ప్రకాశితము. సంఖ్య—౨౪.

శ్రీరస్తు.

శాసనపద్యమంజరి.



ఇది

జయంతి రామయ్యపంతులు బి. ఏ., బి. ఎల్. గారిచే

సంపాదింపఁబడి

కాకినాడ

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

మొదటికూర్పు ౧౦౦౦ ప్రతులు.

కాకినాడముద్రాక్షరశాల.

1930.

వెల రు. 0—12—0.

ANDHRA SHREE CO
BOOK SELLERS & STATIONERS
230 SULTAN BAZAR
HYDERABAD-DECCAN.

494-8138
RAM-S

5, 11
530

బట్టి కవిప్రయుక్తపాఠముల నిర్ణయించుట శ్రమసాధ్యము. ఈశాసనపద్యము లన్నియో కవులజీవితకాలములో నెట్లు లిఖింపఁబడినవో యట్లే మనకు లభించుటచేఁ గవిప్రయుక్తపాఠనిర్ణయమున కత్యంతప్రబలసాధనములుగా నున్నవి. ఈవిషయములో నేమి యితరవిషయములలో నేమి వీనిప్రామాణ్య మేమాత్రమును జెడకుండుటకై పద్యపాఠములు తూచాలు తప్పకుండ నున్నవి యున్నట్లే ముద్రింపఁబడినవి. ప్రమాదముచే నెక్కడనయిన నొక్కపాఠము తప్పి యుండిన నుండునేమో కాని తప్పకుండ నుండవలయుననియే సర్వప్రయత్నములు చేసినారము.

ఈపద్యములం దయినను గవ్యుద్దిష్టములు కానిపాఠములు కొన్ని ప్రవేశించి యుండఁగూడదా యన్నచోఁ బ్రవేశించి యున్న వని యొప్పుకొనక తప్పదు. లేఖకప్రమాదజనితదుష్టప్రయోగము లనేకము లచ్చటచ్చటఁ గన్పట్టుచున్నవి. ఆపాఠము లున్నవి యున్నట్లే మూలమం దుంచి వానిని సవరించువిధ మాయాపుటలయం దడుగున సూచింపఁబడినది.

ఇవి గాక కవిప్రయుక్తము లనఁదగిన పాఠములలోఁ గూడ వర్ణక్రమమునందును శబ్దలక్షణమందును నిప్పటి సదాచారమునకు విరుద్ధము లయిన ప్రయోగములు కొన్ని కనఁబడుచున్నవి. ఇవి కూడ లేఖకప్రమాదజనితములే కాఁగూడదా యన్న నట్లు కానేరదని చెప్పవలసియున్నది. వివిధ కాలముల వివిధప్రదేశములందుఁ బుట్టిన వివిధ శాసనము లన్నింటిలో నొక్కవిధముగా నున్న ప్రయోగము లాయా కాలములందు జనసామాన్యసమ్మతము లయినవే గాని యాయాయి లేఖకులు కల్పించినవి కా వని చెప్పక తప్పదు. అట్టిప్రయోగములలో ముఖ్యమైన వీక్రింద వివరింపఁబడుచున్నవి. వీనిలో I, వర్ణక్రమమునకు సంబంధించినవి కొన్ని, II, శబ్దలక్షణమునకు సంబంధించినవికొన్ని—

I. వర్ణక్రమసంబంధములు-

౧. అనుస్వారస్వరూపమును గుఱించి ముందుగా విచారింతము. అనుస్వారము తెనుఁగులోఁ బూర్ణ మనియు నర్ధ మనియు రెండువిధములు. నిండుసున్న పూర్ణానుస్వార రేఖ. అఱసున్న యర్ధానుస్వార రేఖ. శాసనములందుఁ గాని పూర్వపుప్రాఁతపుస్తకములందుఁ గాని యఱసున్న యెచ్చటను గానరాదు. అది యుండవలసినచోటఁ గూడ నిండుసున్నయే కనఁబడుచున్నది. ప్రాచీనశాసనములలో నిండుసున్నకు బదులు వర్గాంత్యానునాసికాక్షరములు కనఁబడుచున్నవి. అనఁగా- కట్టిఞ్చి, తమ్ముణ్డు, అన్త యేనియు, ఫలమ్బు, ఇత్యాది రూపంబులు కనఁబడుచున్నవి. దీనిని బట్టి చూడఁగాఁ దెలుఁగులో ననుస్వార మని వాడఁబడుచున్నది వర్గాంత్యానునాసికాపరరూప మని యు, అది తొలుత ననునాసికాక్షరముగానే వ్రాయఁబడుచుండి కొంతకాల మైన పిదప సౌకర్యార్థము బిందురూపముగా వ్రాయఁబడె నని యు, ఆబిందువు తొలుతఁ బూర్ణముగానే యుచ్చరింపఁబడి రాను రాను లాఘవార్థము దీర్ఘముమీఁద నిత్యముగాను హ్రస్వముమీఁద వైకల్పికముగాను దేల్చి పలుకఁబడసాగె నని యు దీనివలననే పూర్ణార్ధానుస్వార భేద మేర్పడియె ననియుఁ దేలుచున్నది.

౨. శాసనములలోఁ గొన్నిచోటుల వ్రాఁత యొకవిధముగాను బలుకుబడి యొకవిధముగాను గనఁబడుచున్నది. ఉదాహరణము:—

(క) బెండపశాసనములో "నెగి దీచ్చె మతంబు" (౨ వ పద్యము) "అశ్వమేధంబు ఫలంబు" (౩ వ పద్యము) అనుచోటుల మతము, ఫలము అని చదువవలయును. లేకున్న ఛందోభంగ మగును. మతశబ్దమునకు మతంబు, మతమ్ము, మతము నని మూఁడురూపము లున్నవి. అందు మతంబు అనునదియే మొదటిరూప మయినట్లును అది మాఱి మతమ్ము, అయినట్లు ను, అది తేలిచి పలుకుటచేత మతము

అయినట్లును గనఁబడుచున్నది. పలుకుబడి యీవిధముగా మాఱినను వ్రాఁతమాత్రము మఱంబు అనియే కొంతకాలమువఱకు నుండెను. మఱమ్ము అనురూపము గ్రంథములందుఁ గానవచ్చుచున్నది, గాని, శాసనములం దంతగాఁ గనుపడుటలేదు. ప్రాసార్థము కవు లారూపము నంగీకరించియుందురు.

(చ) మూఁడవశాసనములో "బురుడించ్చునట్లు" అనుచోట "బురుడించునట్టుల"అనియు నాలుగవశాసనములో "శ్రీశకునేణ్డ్లు" అనుచో "శ్రీశకునేణ్డులు" అనియుఁ దొమ్మిదవశాసనములో "ఇష్ట్లకు" అనుచోట "ఇష్టులకు" అనియు "గుడ్లకు" అన్నచోట "గుడులకు" అని యు, నిరువదియొకటవశాసనములో "చెఱ్వు" (౨ వ పద్యము) అనుచోట "చెఱువు" అనియుఁ జదువవలయును. ఈజంట రూపములం దసంయుక్తరూపములే పూర్వరూపములు. సంయుక్త రూపములు తరువాత వచ్చినవి. అయినను వాని క్కొకానొకప్పు డసంయుక్తోచ్చారణమే చెప్పవలసియున్నది. సంశ్లిష్టములుగా నుండవలసిన యక్షరములు కొన్నితావుల విడిగా వ్రాయఁబడినవి. ఉదా:—నిలిపె (39 వ శాసనము.)

(ట) ఋకారమునకు బదులుగా ఇకారసహిత రేఫమే ప్రాచీన శాసనములలోఁ గనఁబడుచున్నది. ఉదా:-బ్రింద, వ్రిక్షము, మ్రిగాంక (10 వ శాసనము) సమ్రిద్ధి (41-6). ఒకానొకప్పుడు "నృ" అనుదానికి బదులుగా "ంద్రి"అనురూపము కనఁబడుచున్నది. ఉదా:- సూంద్రిత (41-2) సకంద్రిపావనీపాల (41-13).

(త) పాదాంతములందుఁ గేవలము హల్లుగా నుండవలసిన నకార లకారములు సాధారణముగా అజంతములుగానె కనఁబడుచున్నవి. అచ్చునకుఁ బలుకుబడి లేదు. ఒకానొకచోట నకారము పొల్లు రూపమును గలదు. ఉదా:- అర్థిన్ (2-1) హేతిచేన్ (52-2) పదము

ధ్యమందుఁగూడ హల్లుమాత్రముగానె యుండవలసిన నకారలకారము లచ్చుతోఁ గూడి కనఁబడుచున్నవి. ఉదా:- శకాబ్దములు (55-5) దువ్వేఁవసాయులను (7-4) భంగదులు (12-4).

(ప) ఐ కి మాఱుగా, అయి, అయికి మాఱుగా, ఐ, తఱచుగా వ్రాయఁబడినవి.

(గ) అనుస్వారపూర్వకాక్షరము పెక్కుతావుల ద్విగుణీకరింపఁ బడినది. అట్లు కానిచోటులునుం గలవు.

(జ) సంయుక్తాక్షరములలో రేఫపరక మగునక్షరము తఱచుగ ద్విగుణీకరింపఁ బడినది. ఉదా:-కర్త్త (58-2) ధర్మ్మంబు (58-3).

(డ) క్రావడియుండవలసినచో శకటరేఫముండుట- ఉదా:- వస్త్ఱాణ్డు (1) చేబ్ఱోలనుణ్డి (2-4).

(ద) ఴన్ని, అఴిసిన (2-3) ఇత్యాది శబ్దములందు ఴ యను వింతయక్షరమొక్కటి కనఁబడుచున్నది. ఇది యఱవములోని ழ, కన్నడములోని ೞ యనునక్షరములకు సజాతీయమైనది. దీనియుచ్చారణ మిప్పుడు డకారోచ్చారణముగా మాఱినది. ఈయక్షరమును గూర్చిన విమర్శన మాంధ్రసాహిత్యపరిషత్పత్రికలోఁ గననగు.

పైనుదాహరింపఁబడిన వర్ణక్రమదోషముల నన్నింటిని సవరించినచో గ్రంథవిస్తర మగునని విడిచిపెట్టినారము. పాఠకులు యథోచితముగ సవరించుకొనవలయును.

II. శబ్దలక్షణమునకు సంబంధించిన ప్రయోగవిశేషములు-

౧. సంస్కృతశబ్దములు కొన్నింటికి లక్షణవిరుద్ధములైన రూపములు కనఁబడుచున్నవి.

(క) కల్హారగంధి యనుటకు బదులుగా కలుహారగంధి యని (15-3).

(చ) కమలనేత్రి (3-1) వనజనేత్రి (4-1) విశాలనేత్రి (5-5) అంభోరుహానేత్రి (15-3) ఇత్యాదిస్థలములందు నేత్ర యనుటకు నేత్రి యని ప్రయోగించుట.

(ట) వల్లభ యనుటకు బదులుగా వల్లభి యనుట (4-1, 5-3)

(త) బాలిక యనుటకు బదులుగా బాలకి యనుట (5-5)

(ప) ఉదయించె ననుటకు బదులుగా ఉదియించె నని తఱచుగాఁ గన్పట్టుచున్నది.

(గ) అకారాంతశబ్దములకు డుప్రత్యయము పరమైనప్పుడు ప్రకృతిరూపమందలి చివరియకారమున కుకారము రాకుండుట- బ్రహ్మదేవండు (40-3,5) శరణండు (46-14) భీమునిఁ (48-2) మల్లిదేవండు (58-12,13).

౨. డుప్రత్యయాంత శబ్దములు కొన్ని డుప్రత్యయము లేకయే కనఁబడుచున్నవి. చోడుఁడు అనుటకు బదులు చోడ (58-7) తమ్ముఁడు అనుటకు బదులు తమ్ము (58-15,16)

3. నన్నయభట్టారకుని కవిత్వమందుఁ గలప్రయోగవిశేషములు కొన్ని యీశాసనములందుఁ గనుపట్టుచున్నవి.

(క) "అందు" నకుఁ బ్రయోగవిశేషము.(16-6)

(చ) ప్రథమకు బదులుగా షష్ఠీవిభక్తి ప్రయోగము. నీపడసిన (9) వెలనాంటిచోడినృపునిచ్చిన (42-1)

(ట) అస్వమేధంబున ఫలంబు (1)

౪. కళలపైవచ్చు కచటతపలకు గసడదవాదేశము సాంస్కృతికములందుసైతము తఱచుగాఁ గనఁబడుచున్నది. ఈయాదేశము నిత్యమనియే పూర్వులు భావించినట్లు కనుపట్టుచున్నది.

ఛందోవిషయము.

1. రెండవశాసనములోని మధ్యాక్కరలలో యతి ప్రతిపాదము నందు నైదవగణము మొదటఁ గనఁబడుచున్నది. నన్నయభట్టారకుని కవిత్వమందు నిట్లే యున్నది. కవిజనాశ్రయమునందుఁ గూడ నిట్లే విధింపఁబడియున్నది కాని యిటీవలి కవిత్వమందు నాలుగవగణము మొదటఁ గనఁబడుచున్నది. అప్పకవ్యాదు లగులాక్షణికులు నిట్లే నిబంధించినారు.

2. మొదటిశాసనములో "గొళల్చి" యనుచోటను, రెండవశాసనములో "గొరగల్గా కొరు లిందు" అనుచోటను లకారము విడిచి యుచ్చరింపవలయును. ఈసంప్రదాయము కన్నడములో నక్కడక్కడఁ గలదు.

ఇంతకంటె ఛందస్సులో విశేషము లగపడవు.

వర్ణక్రమమందుఁ దప్ప నితరవిషయములందు శాసనపద్యభాషకును నేఁటిపద్యభాషకును భేద మంతగాఁ గనఁబడదు. ఆనాఁటికే భాషాలక్షణము చాలవఱకు స్థిరపడి యున్నది.

పద్యసంజ్ఞలును పద్యసంఖ్యయు మేము చేర్చినవి గాని మాతృకలోనివి కావని గ్రహింపవలయును. ఒక్కొక్కచో మాతృకలో కందం, వృత్తం అని యున్నచోటులు చూపింపఁబడినవి.

జ. రామయ్య.

సవరణపత్రము.

పుట.	శాసనము.	పద్యము.	తప్పు.	ఒప్పు.
12	9	అవతారిక	Collections	Collection
13	10	పుటయడుగున	3. గుడులకు	3. గుడుల
16	12	౭	పుట్టపుంబట్టను	పట్టపు నెట్టను (చూ॰ 25- 3)
17	13	అవతారిక	Collections	Collection
19	15	పుటయడుగున	9. ప్రస్తుతింప	9. ప్రస్తుతింప్పం
32	23	పుటయడుగున	3. తృతీయ్య	2. తృతీయ
43	35	౨	గొంక్క-నిపు	గొంక్క-ప్రిపు
49	40	౩	ధితి	ధ్రితి
53	41	౧౩	డిటు	డిట్లు
		పుటయడుగున	16. నెట్టనిన	16. నెట్టనినం
57	45	౧	డిష్ట(జన)	డిష్ట(జన)?
66	51	అవతారిక	ద. శా. 6-183	South Indian Inscriptions Vol. VI. No. 183.
68	53	౧	జగప్రఖ్యాతి	జగత్ప్రఖ్యాతి
71	56	అవతారిక	list	Collection
77		పుటయడుగున	24. మిండ=మీద	24. మిండ=మీఁద
83	62	అవతారిక	నెల్లూరు	గుంటూరు
91	69	అవతారిక	౧౮౫౦	౧౩౦౦
100	77	అవతారిక	ఈశాసనము	ఇది

శాసన ప్రతిబింబములు.

1. పండరంగుని అద్దంకిశాసనము—మొదటిపుట కెదురుగా.
2. యుద్ధమల్లుని బెజవాడశాసనము—౨, ౩, పుటలనడుమ.
3. చేబ్రోలుశాసనభాగము—౨౭ వ పుటకెదురుగా.
4. ఫిరంగిపురశాసనభాగము—౯౮ వ పుటకెదురుగా.

పండరంగుని అద్దంకిశాసనము.

(౧ వ పుట కెదురుగా)



శాసనపద్యమంజరి.

1.

శ. స. ౭౭౦ ప్రాంతము.

(ఈశాసనము గుంటూరుమండలమునందు అద్దంకిగ్రామమున నొకపొలములో నున్నఱాతిమీఁద చెక్కఁబడియున్నది. శాసనము పైభాగము కొంతయు నడుగుభాగము కొంతయు శిథిల మైపోయినది. Epigraphia Indica Vol. XIX)

తరువోజ. 11

పట్టంబుగట్టిన ప్రథమంబునేణ్డు
బలగవ్వఱంబొప్పంగ పై లేచి[1] సేన
పట్టంబు గట్టిఞ్చి[2] ప్రభుబణ్డరంగు[3]
బఞ్చిన సమత్త[4] పడువతో బోయ
కొట్టంబు ల్వణ్ణెణ్డు గొణి[5] వేంగినాణ్టిం
గొళల్చి[6] యా త్రిభువనాంకుశబణ[7] నిల్పి
కట్టెపుదుర్గ్గఱంబు గడు బయల్సేసి
కణ్డుకూ ర్బెజవాడ[8] గావిఞ్చె మెచ్చి.

పణ్డరంగు పరమమహేశ్వరుణ్డు ఆదిత్యభటారనికి[9] ఇచ్చినభూమి యొనుబొదివుడ్ల ఆడ్లపట్టు[10] నేల దమ్మపురంబున దమ్ముపులు వీని రక్షిఞ్చినవారికి అస్వమేధంబున పలంబు[11] అగు.

---

1. బొప్పంగం బైలేచి – అనిచదువునది.
2. గట్టిఞ్చి ,,
3. ప్రభుం బణ్డరంగుం ,,
4. సామంత ,,
5. కొట్టము ల్వణ్ణెణ్డు గొని ,,
6. గొళచి – అని యుండనోపు.
7. త్రిభువనాంకుశమున – అని చదువునది.
8. కందుకూ ర్బెజవాడ ,,
9. భట్టారకునకు ,,
10. వుట్లఆళ్లపట్టు ,,
11. అశ్వమేధంబునఫలంబు ,,

2.

శ. స. ౮౨౦ ప్రాంతము.

(ఈశాసనము బెజవాడగ్రామమందు మల్లేశ్వరస్వామియాలయములో నొకఱాతి మీఁద మూఁడుప్రక్కలను చెక్కఁబడియున్నది. Epigraphia Indica Vol. XV)

మధ్యాక్కర.

స్వస్తి నృపాంకుశాత్యన్తవత్సల సత్యత్రినేత్ర
విస్తర(శ్రీ)యుద్ధమల్లుం డనవద్యవిఖ్యాతకీర్తి
ప్రస్తుతరాజాశ్రయుండు త్రిభువనాభరనుండు సకల
వస్తుసమేతుండు రాజసల్కిభూవల్లభుం డాత్తికీ[1] ౧

పరగంగ బెజవాడ గొమరస్వామికి[2] భక్తుండై గుడియు
నిరుపమమతి నృపధాముం డెత్తించ్చె నెగి దీర్చె మఠంబు[3]
గొరగల్గా కొరు[4] లిన్దు విడిసి బృన్దంబు గొని యుణ్డువారు
...రిగాక యబ్బారణాసి వ్రచ్చినపాపంబు గొణ్డు. ౨

నెలయంగి నియ్యొట్టు టస్సి మలినురై విడిసిన వ్రోల[5]
గలతానపతులును రాజు పట్టంబు గట్టినపతియు
నలియం బయ్యార్వరల[6] వెల్వఙించిన నశ్వమేధంబు
ఫలం బు[7]పేక్షించిన లింగం బటిసిన[8]పాపంబు దమకు 3

---

1. వల్లభుణ్డాత్తి- అని చదువునది.
2. గొమరసామికి ,,
3. మఠము ,,
4. ఇక్కడ "గొరగల్గాక" అనుచో లకారము తేల్చి పలుకవలయును.
5. విడిసినం బ్రోలం అనిచదువునది.
6. నలియం జైవ్వారల ,,
7. ఫలము ,,
8. మటిసిన ,,

5.

శ. స. ౧౦౩౦.

(ఈశాసనము గుంటూరుమండలములో అమరావతీగ్రామమందు అమరేశ్వరస్వామియాలయమునందు పెద్దమండపము దక్షిణపుగోడలోఁ గట్టఁబడియున్న యొక రాతిమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI, No. 240.)

ఉ. శ్రీరమణీయుణ్డర్థిజనసేవ్యుణ్డు భవ్యుణ్డు దివ్యమూర్త్తి శౌ
ర్యార్జ్జరభ(టీభుతా?)తినిశితాశివిదారితశత్రువర్గ్గుణ్డా
ధారితబన్ధుమిత్ర(జ)నతామణి గొంక్కనరేంద్రుమంత్రి (ప్రో)
త్సారితలోభమోహవ్రితసత్వుణ్డు(ప్రో)లణ్డు ధన్యుణ్డున్నతిని. ౧

క. శ్రీరాజప్రోలిశాసను
ణ్డారాధితనీలకణ్ఠు ణ్డ(భి)నవమదనా
కారుణ్డు ప్రోలణ్డు విబుధా
ధారుణ్డనం బొన్నరాంబతనయుణ్డు నెగడెను. ౨

క. ఆతనివల్లభి గొమ్మమ
మాతంగ్గమరాలయాన మనసిజురతివి
ఖ్యాతయశోనిధి గొంక్కను
హీతలపతికరుణ లక్ష్మి నొంత్తయు వెలసెను. ౩

ఉ. చారువిశుద్ధవంశదధిసాగ(ర)సంభవితేందులేఖ ల
క్ష్మీరుచితాంగ్గ(భాతి) నుపమింప్ప సతీత్వగుణప్రసిద్ధిమెయి[1]
నారయ నెజ్జప్రోలనికులాంగ్గన గొమ్మమ మేలు సీతకును
వారిజబన్ధుకాంత్తకును వాసవుకాంత్తకు లక్ష్మిదేవికిని. ౪

ఉ. అంబరమూర్త్తిఖేందుమితమై సక[2]వత్సరములు సనంగ్గ భూ
మ్యంబుదివాకరాత్మకల యంత్తకు భక్తి నఖణ్డమైన దీ

1. మై అని చదువవలయును. 2. శక అని చదువవలయును.

5.

శ. స. ౧౦౩౦.

(ఈశాసనము గుంటూరుమండలములో అమరావతీగ్రామమందు అమరేశ్వరస్వామియాలయమునందు పెద్దమండపము దక్షిణపుగోడలోఁ గట్టఁబడియున్న యొక రాతిమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI, No. 240.)

ఉ. (శ్రీ)రమణీయ్యు ణ్డ్విజజనసేవ్యుణ్డు భవ్యుణ్డు దివ్యమూర్తి శౌ
యౌర్యకరభ(టీఘుతా?)తినిశితాశివిదారితశత్రువర్గుణ్డా
ధారితబన్ధుమిత్ర(జ)నతామణి గొంక్కనరేంద్రుమంత్రి (ప్రో)
త్సారితలోభమోహవ్రితసత్వుణ్డు(ప్రో)లణ్డు ధన్యుణ్డున్నతిని. ౧

క. (శ్రీ)రాజప్రోలిశాసను
ణ్డారాధితనీలకణ్ఠు ణ్డ(భి)నవమదనా
కారుణ్డు ప్రోలణ్డు విబుధా
ధారుణ్డనం బొన్నరాంబతనయుణ్డు నెగడెను. ౨

క. ఆతనివల్లభి గొమ్మమ
మాతంగ్గమరాలయాన మనసిజురతివి
ఖ్యాతయశోనిధి గొంక్కను
హీతలపతికరుణ లక్ష్మి నెంత్తయు వెలసెను. ౩

ఉ. చారువిశుద్ధవంశదధిసాగ(ర)సంభవితేంద్దులేఖ ల
క్ష్మీరుచితాంగ్గ(భాతి) నుపమింప్ప సతీత్వగుణప్రసిద్ధిమెయి[1]
నారయ నెజ్జప్రోలనికులాంగ్గన గొమ్మమ మేలు సీతకును
వారిజబన్ధుకాంత్తకును వాసవుకాంత్తకు లక్ష్మిదేవికిని. ౪

ఉ. అంబరమూర్త్తిఖేందుమితమై సక[2]వత్సరములు సనంగ్గ భూ
మ్యంబుదివాకరాత్మకల యంత్తకు భక్తి నఖణ్డమైన దీ

---

1. మై అని చదువవలయును. 2. శక అని చదువవలయును.

పం బమహేశ్వరార్ధముగ బాలకి లోలవిశాలనేత్రి గొ
మ్మాంబిక నిల్పె భక్తిమతి యై యెఱియాంబతనూజ ప్రీతితోను. ౫

స్వస్తి సమస్తప్రశస్తిసహితం శ్రీమన్మహామణ్డలేశ్వరకులోత్తుంగ్గ చోడగాంక్కరాజుల దివ్యశ్రీపాదపద్మోపజీవి యైన సెజ్జ ప్రోలెనాయకుని పెణ్డ్లము విణ్ణాల కొమ్మాసాని శ్రీమదమరేశ్వరమహాదేవర కాచంద్రార్క్కతార మఖణ్డవర్త్తి దీపంబున కిచ్చిన గొఱియలు ౫౫॥ (ఇత్యాది)

6.

శ. స. ౧౦౪౬.

(ఈశాసనము కృష్ణామండలములో బెజవాడగ్రామమందు ఇంద్రకీలపర్వతము క్రిందిభాగమున ఖిలమయి యున్న మండపములో నొకఱాతి స్తంభముమీఁద చెక్కఁబడి యున్నది. మొదటి ౧౧ పంక్తులు వచనము. దానితరువాత నొకకందపద్యమును నొక వచనమును గలవు. అవి చాలవఱకు శిథిలమైనవి. తరువాత నీక్రిందిపద్యము లున్నవి- South Indian Inscriptions Vol. IV. No. 737.)

ఉ. ఆతనితమ్ము ణ్డన్వయవియత్తలమిత్రు ణ్డసేష[1]దిక్తట
ఖ్యాతయశోత్త్రి[2] భీ(మ)ణ్ణు సుఖస్థితి రాజై[3] యబ్ధివేష్టిత
క్ష్మాతలనాథు లెల్ల నరిగాపులమాడ్కి న తీఱువెట్ట మాం
ధాతయయాతివేణు నృగధర్మ్మరాజుల ట్లు[4]తిప్రగల్భుండై. ౧

---

1. శేష అని చదువవలయును.
2. యశోర్థి ,,
3. రాజయి అని చదువవలయును.
4. లట్టులతి ,,

5.

శ. స. ౧౦౩౦.

(ఈశాసనము గుంటూరుమండలములో అమరావతీగ్రామమందు అమరేశ్వరస్వామియాలయమునందు పెద్దమండపము దక్షిణపుగోడలోఁ గట్టఁబడియున్న యొకఱాతిమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 240.)

ఉ. (శ్రీ)రమణీయ్యు ణ్డర్థిజనసేవ్యుణ్డు భవ్యుణ్డు దివ్యమూర్త్తి శౌ
ర్య్యాకర భ(టీఘ తా?)తినిశితాశివిదారితశత్త్రువర్గ్గుణ్డా
ధారితబన్ధుమిత్ర(జ)నతామణి గొంకనరేంద్రుమంత్రి(ప్రో)
త్సారితలోభమోహవ్రితసత్త్వుణ్డు(ప్రో)లణ్డు ధన్యుణ్డున్నతిని. ౧

క. (శ్రీ)రాజప్రోలిశాసను
ణ్డారాధితనీలకణ్ఠు ణ్డ(భి)నవమదనా
కారుణ్డు ప్రోలణ్డు విబుధా
ధారుణ్డనం బొన్నరాంబతనయుణ్డు నెగడెను. ౨

క. ఆతనివల్లభి గొమ్మమ
మాతంగ్గమరాలయాన మనసిజురతివి
ఖ్యాతయశోనిధి గొంకమ
హీతలపతికరుణ లక్ష్మి నెంత్తయు వెలసెను. ౩

ఉ. చారువిశుద్ధవంశదధిసాగ(ర)సంభవి తేన్దులేఖ ల
క్ష్మీరుచితాంగ్గ(భాతి) నుపమింప్ప సతీత్వగుణప్రసిద్ధిమెయి[1]
నారయ నెజ్జప్రోలనికులాంగ్గన గొమ్మమ మేలు సీతకును
వారిజబన్ధుకాంత్తకును వాసవుకాంత్తకు లక్ష్మిదేవికిని. ౪

ఉ. అంబరమూర్త్తిఖేందుమితమై సక[2] వత్సరములు సనంగ్గ భూ
మ్యంబుదివాకరాత్మకల యంత్తరు భక్తి నఖణ్డమైన దీ

---

1. మై-అని చదువవలయును. 2. శక-అని చదువవలయును.

పం బమ రేశ్వ రార్థ్రముగ బాలకి లోలవిశాలనేత్రి గో
మ్మాంబిక నిల్పె భక్తిమతియై యెఱియాంబతనూజ ప్రీతితోను. ౫

స్వస్తిసమస్తప్రశస్తిసహితం శ్రీమన్మహామణ్డలేశ్వరకులోత్తుం
గ చోడగొంక్కరాజుల దివ్యశ్రీపాదపద్మోపజీవి యైన సెజ్జప్రోలెనాయ
కుని పెణ్ణము విణ్ణల కొమ్మాసాని శ్రీమదమరేశ్వరమహాదేవర కాచం
ద్రార్క్క తార మఖణ్డవర్త్తి దీపంబున కిచ్చిన గొఱియలు ౫౫॥
(ఇత్యాది)

6.

శ. స. ౧౦౮౦.

(ఈశాసనము గుంటూరుమండలములో చేబ్రోలుగ్రామమందు తుఱకవీథిలోఁ బడియున్న రాతిమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. VI. No. 117.)

సీ. శకమహీపాలకసంవ(త్స)రంబులు
 గ)గనాబ్ధివి(య)దిందు(గణ)నం దనర
వడి... ... ...న్వరంబున మహా
 ద్వాద(శి)తిథి నుదితోదయుణ్డు
... ...సూద్రకప్రభృతులతోడి
 కులమువాడను కలితనమువాడు
మ(ణ్డ)భూపాలకు మహనీయ్య[1] సాంబ్రాజ్య[2]
 రాజ్యాభివృద్ధిపరా(య)నుండు
సూరం డ(తులశౌర్య్య)సారుణ్డు సేంబ్రోల
బహిర్వాహనునకు భక్తి వెల(య)
... ...నఖణ్డదీపంబు నిల్పె నా
చంద్రతారకముగ రుంద్రయశుణ్డు. ౧

1. మహనీయ. అనిచదువవలయును. 2 సామ్రాజ్య- అని చదువవలయును.

7.

శ. స. ౧౧౪౦.

(ఈశాసనము గుంటూరుమండలములోఁ జేబ్రోలుగ్రామమందు తురకవీథిలోఁ బడియున్న రాతిమీఁద చెక్కఁబడియున్న మఱియొకశాసనము. ఇందు కాలము సూచింపఁబడలేదు గాని 6వ సంఖ్యశాసనము నిదియు నొక్కనివే. ఒక్కరాతిమీఁద నేచెక్కఁబడియున్నవి. South Indian Inscriptions Vol. VI. No. 117.)

క. (శ్రీ)రమ(ణీయు)ణ్డు గులని
స్తారకుణ్డున......వ్యచంద్రు(ణ్డు)సుజ(నా)
ధారుణ్డు గన్నయపుత్త్రుణ్డు
సూరణ్డు(సూ)...పత్త్రికొణ్డసూరక పేర్మిఁని. ౧

చ. జితరిపు(బే)తమణ్డలికసంఘము[1] జేగిరి[2] పశ్చిమ(ంబు)న
పతి యగు[3] (నె)ఱ్ఱమణ్ణజనపాలకు లేశమహాప్రధానిక
స్థితియును నం(ద)లంబును విశేషవిభూతియుం (బే)ర్మిఁ తోడప్ర[4]
స్తుత(మ)గుచుణ్డం గండ డనిసూర(ణ్డు)పౌరుషధర్మ్మఁసారుణ్డై. ౨

చ. తన......లోకవిదితంబుగాఁ బ్రోచిన[5] పణ్డధరుణీ[6]
జనపతిమస్తవంబున[7] భ్రిశస్తితి[8] నబ్బెజవాడ నన్యసా
ధనసుభటావలిం దున్ని[9] తన్ములు దానునుం బోరిలోనం బే
క్కొఁని గెలిపించె నా(డు)నధికుణ్డగుసూరణ్డు శౌర్య్యఁసారుణ్డై.

---

1. సింహము- అని చదువవలయును.
2. శ్రీగిరి- అని యుండనోపు.
3. పశ్చిమంబునం బతియగు- అని చదువవలయును.
4. తోడం బ్ర- అనిచదువవలయును.
5. తంబుగం బ్రోచిన- అనిచదువవలయును.
6. ధారుణీ ,,
7. సంస్తవంబున- అనియుండనోపు.
8. భృశస్థితి- అని చదువవలయును.
9. దునిమి- ,,

ఉ. బిరుదుమూడలుం[10] జైనదె పెన్గ(ను)నిం త్రియ కాని (త)మ్ములో
పారయలేనిపందల దురాత్ముల దుర్వ్యవ[11]సాయులను దురా
చారులం జెప్పనేక్కి లసద్గుణధీరు ....వీరదు
ర్వారర(ణు)విస్వకర్మ్మ[12]కులవల్లభు సూరనిం జెప్పు ణ్డిమ్మహిని. ౪

చ. అనుపమసాహసస్ఫురన[13] నర్మ్మమెయిం దలపోయ నా(శిం?)జే
కొర్కని కడువీరులై నెగడుకున్నులు బొం(ద్ద)లతోడియాడనం
జనునసహాయసాహసరసప్రియు మణ్డమహీత లేశుక
ట్టనుంగు నుదగ్ర శౌర్య్య సుభటాగ్రణిం బ్రోలమపుత్రుసూరణిని.

ఉ. రాజవిభూషణుణ్డు సురరాజవిలాసు ణ్డనన్తకీర్త్తి వి
భ్రాజితుం డెఱ్ఱమణ్డజనపాలకునచ్చినవజ్రదండగ
న్నోజుసుతుణ్డు సూరని మహోర్వ్వవసన్నిధిం చెన్ను రాజస
తోజితు విశ్వకర్మ్మకులభూషణు వైరినరేంద్రభీషణుణ్. ౫

చ. గొడుగులు నందలంబును నగు(వ్వ)గుచున్న మహావిభూతియుం
బ్బడసెను[14]విశ్వకర్మ్మముని బార్వతివల్లభుచేత విద్యమెయి[15]
గొడుగులు నన్దలంబును నగువ్వగుచున్న మహావిభూతియుం
బ్బడసెను[14] నెఱ్ఱమణ్డజనపాలకుచేతను సూరం డర్మ్మమైయి.[16]

క. శ్రీపవ్వతంబు చుట్టునుం
జేపొప్ప(ం)గ(ం) బహిడతీవసనుం[17]గీర్త్తి
శ్రీపతి యగురిషిమన్న
ణ్డాపున ....స్వర ....ణ్డనంగా. ౬

---

10. మొదట గణముతప్పినది.

11. దుర్వ్యవసాయు-అనిచదువవలయు.

12. విశ్వకర్మ- ,,

13. స్ఫురణ ,,

14. బడసెను- అని చదువవలయును.

15. మై- ,,

16. మై- ,,

17. ఇచ్చట ఛందోభంగము కలిగినది. అన్వయము కుదురుటలేదు.

8.

శ. స. ౧౦౪౬.

(ఈశాసనము కృష్ణామండలములో బెజవాడగ్రామమందు ఇంద్రకీలపర్వతము క్రిందిభాగమున శిథిలమయియున్న మండపములో నొకఱాతి స్తంభముమీద చెక్కఁబడియున్నది. మొదటి ౧౧ పంక్తులు వచనము. దానితరువాత నొకకందపద్యమును నొకవచనమును గలవు. అవి చాలవఱకు శిథిలమైనవి. తరువాత నీక్రిందిపద్యము లున్నవి- South Indian Inscriptions Vol. IV. No. 737.)

ఉ. ఆతనితమ్ము డన్వయవియత్తలమిత్రు డశేష[1]దిక్తట
ఖ్యాతయశోర్త్తి[2]నీ(మ)ణ్డు సుఖస్థితి రాజై[3]యబ్ధివేష్టిత
క్ష్మాతలనాథు లెల్ల నరిగాపులమాడ్కిన తీఱువెట్ట మాం
ధాతయయాతివేణుత్రిగధర్మజుల ట్ల[4]తిప్రగల్భుండై. ౧

గీ. పరమహీశులు భక్తులై బంప్పం బనులు
సేయు చుణ్డంగ్గం దపనురస్మి[5]యును గాడ్పు
చొచ్చినచ్చొన తనయాజ్ఞ సొ(చ్చి) వెలుంగు[6]
భూమి యెల్లను బంగ్గెనభీము డ్డేలె. ౨

స్వస్తి సమస్తభువనాశ్రయ రాజాధిరాజ రాజపరమేస్వర పరమభట్టారక రవికులతిలక సత్యాశ్రయవం(శ్య) చాలుక్యాభరణ శ్రీత్రిభువనచక్రవర్త్తి శ్రీమత్పెర్మ్మానడి దేవరదివ్యసహస్రవర్షంబులు ౪౬ గు శ్రాహి శ్రీవేంగిదేశచాలుక్య ... ... కకాఱపరమణ్డల మాఱకారపతిదేవ(గురుద్విజభక్తులైన)కుఱుమఱజమ్ముణ్డైన మహామణ్డలిక భీమ.........లకు మెచ్చి బెజవాడ రణ్డికంబు దయసేసిన.

1. శేష-అని చదువవలయును.
2. యశోర్థి ,,
3. రాజయి ,,
4. లట్టులతి ,,
5. రశ్మి- అని చదువవలయును.
6. వెలుంగ- అని యున్న నన్వయము సుకరముగా నుండును.

ఉ. (ఉరుశకవత్స)రంబులు రసోదధివాయుపథేందుసంఖ్యగా
.... న్భజవాడరక్షికం
బరిపురభేది రాజపరమాత్మునిచేం బడసె న్రవీందులును
ధరణియు నంబురాసులు సదాగతిమార్గము గల్గునంత్తకును. ౩

9.

శ. స. ౧౦౫౦.

(ఈపద్యము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందలి శంకరేశ్వరాలయములో నొకరాతిస్తంభముమీఁద నున్నది. ఆరాతిమీఁదనే గుండిమడ అన్నమంత్రి చేసినధర్మములను గుఱించిన పెద్దశాసనము కలదు. ఈపద్య మాయన్నమంత్రికే సంబంధించిన దయినట్లు కనఁబడుచున్నది. అన్నమంత్రితండ్రి గుండమంత్రి త్రిభువనమల్లదేవునికొడుకు నన్నిచోడుని మంత్రి యయిన ట్లున్నది. ఈనన్నిచోడుఁడే శ. స. ౧౦౦౨ లో కొణిదెనగ్రామమందలి త్రిభువనమల్లికార్జునమహాదేవరకు కొణిదెనయుఁ దూర్పన నున్న దేఁగఱమూఁడి యిచ్చినట్లు దేఁగఱమూఁడిలో నొకశాసన మున్నది. మఱియు నీపద్యమే శంకరేశ్వరస్వామియాలయములో వేఱొక రాతిమీఁదఁ గూడ నున్నది. ఆరాతిమీఁద నీపద్యముక్రింద "కమ్మనాటిస్థలము అడ్డసుంకములు" శ. స. ౧౦౬౭ లో శంకరేశ్వరస్వామికి ధర్మము చేసిన ట్లొకశాసన మున్నది. ఈ రెంటిలిపియు నొకరీతిగానే యున్నది. దీనినంతను బట్టి చూడ నీపద్యము శ. స. ౧౦౫౦ ప్రాంతమున చెక్కఁబడిన ట్లూహింపవచ్చును. Government Epigraphist's Collections No. 175 of 1899.)

చ. గడుసరిలోభి యర్థమది గన్నపుంగానికి బంద్దికానికిం
బుడమికి నన్యకాంతలకు భూపతికిం జను మంత్రియన్న ని[1]

---

1. నీ యనియుండవలెను. మంత్రియన్న అనునది సంబోధన మగును.

పడిసినయర్థఁ మిష్ట్లకు[2] బన్ధుజనాలికి దీనకోటికిని
గుడ్ల[3] కవారిసత్రములకుం జను సుద్ధ[4]చరిత్రం బాత్రమై.[5]

10.

శ. స. ౧౦౫౨.

(ఈశాసనము గుంటూరుమండలములో నాదెళ్లగ్రామమందు మూలస్థానేశ్వరాలయములో నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. IV. No. 677.)

*   *   *   *   *

శ్రీమన్మహామండలేశ్వరబుద్ధనరేంద్రునకు॥

ఉ. శ్రీరమణీలలాముండు వశీకృతవీరవిరోధి హారనీ
హారసరోజరాజహరహాసయశోనిధి వందిబ్రిందమం
దారుం డపారవిభ్రమజితస్మరమూర్తిఁ సతుర్థఁ[1]వంశని
స్తారకుం డెఱ్ఱమండండు బుధప్రణతుం డుదియించ్చె[2] వానికిని. ౧

క. సూరికవిస్తుతు ణ్డనఘుండు
చారుచతుర్థాఁన్వయాబ్ధిచంద్రుణ్డు గులని
స్తారకుణ్డు సుజననిధి రిపు
వారణగజరిపుణ్డు బుద్ధవర్మఁ జనించెను. ౨

---

2. మిష్టులకు- అని చదువవలయును.
3. గుడులకు ,,
4. శుద్ధ- ,,
5. శుద్ధచరిత్రపాత్రమై యని యున్నఁ గవిహృదయానుసారముగా నుండు నని తోఁచుచున్నది.

10 శా. 1. చతుర్థ-అని చదువవలయును.
10 శా. 2. డుదయించ్చె- ,,

మ. అమ్రితాంశుఁడు వయఃపయోధి నుదయం బయ్యట్లు[3] మంద్దారత్రి
క్షము హేమాద్రి జనించినట్లు రవిరాగంబొందం బూర్వాఁచలేం
ద్రమునం దుద్భవమయిన[4]య ట్లతని కుద్యత్తేజు డ్డాయి[5] మస్తమ
డ్డమహీపాలుఁడు వృట్టె వైరిపురలుంటాకుఁడు శౌర్యోఁన్నతిని. ౩

క. ఆస్థానగగనతరణి మ
నస్థగితమ్రిగాంకమాలి[6] నాదిండ్ల[7]మూ
లస్థానమృడున కాసమ
రస్థలహాలి మస్తమండెరా జతిభక్తిని. ౪

ఉ. అంబకసాయకాంబరమ్రిగాంక్కమితం బగుచుండంగా శకా
బ్దంబులు మేషమాససితపంచ్చమి నిజ్జరనాథమంత్రివా
రంబున దేవదేవునకు రాగముతోడ నఖండదీపర
త్నం బొనరించ్చె నారవిసుధాకరతారకమై వెలుంగ్గంగాను. ౫

11.

శ. స. ౧౦౫౪.

(ఈశాసనము గుంటూరుమండలములో నిడుబ్రోలుగ్రామమందు శ్రీచోళేశ్వర స్వామిగుడియెదుట నున్నరాతిమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. VI. No. 123.)

సీ. లాటవిలాసినీలాలాటతిలకునిం
గేరలికరలగ్న కేలిపద్మం
గన్నాటసుందరీకన్నావతంసునిం
గుంతలీకుంతలకుసుమదాము

3. బైనట్లు- అని చదువవలయును.
4. మైనయట్లు- ,,
5. తేజుడ్డై- ,,
6. మాలి- అని చదువవలయును.
7. నాదిండల- అని కవిపాఠ మని తోఁచుచున్నది.

గౌడసతీనేత్రకాలాంజనుని నంగ
భామాకపోలాప్తపత్రరచను
నేపాలకామినీనీరంధ్రకుచహారు
నంధ్రీతనూకుంకుమాంగరాగు
రమణతో నాదిదానుల రాసికెక్కి
దీనజనముల యడఁ బెల్లం దీర్చునట్టి
యనఘచారిత్రు మారపండనిన తగిలి
పొగడ విందుము నెల్లభూభుజులసభల. ౧

శా. పెంచెం జుట్టల నెల్ల(ం)బేర్మి వెలయ న్బట్టించె సత్రంబు గ
ట్టించె న్భక్తి శివాలయంబు లిలం బ్రాకింద్వాల్చి యొప్పంగ(ం)గ్రొ
ప్పించెం బూన్నతటాకములు జలధిగంభీరంబ్లుగాంచె న్నిధులు*
నించె న్మారయపండ(ం)డర్త్రి భవనానీకంబుల(ం)గీర్త్యర్థ్మై. ౨

స్వస్తి॥ శ్రీమత్త్రిభువనచక్రవర్తి శ్రీవిక్రమచోడదేవరవిజయ
రాజ్యసంవత్సరంబుల పదియేడగు నేండు శకవర్షంబులు ౧౦౫౪ గు
నేంట్టి వైశాఖశుద్ధతృతీయ్యాయు గురువారమునాణ్డు- (ఇత్యాది)

12.

శ. స. ౧౦౫౪.

(ఈశాసనము కృష్ణామండలములో గన్నవరముతాలూకా ఎనమలకుదురుగ్రామమందు శ్రీ కేశవస్వామిగుడియెదుట నొకరాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. ఈగుడిలోనే వేఱొకశాసనములో నీభీమరాజే ౧౦౫౪ సంవత్సరమున- శాకే యుగబాణఖేందుగణితే- మఱియొకధర్మము చేసినట్లున్నది. South Indian Inscriptions Vol. VI. No. 100.)

శా. శ్రీకాంత్తాప్రియు లిష్టసిష్ట[1]జనతాశీర్వ్వర్ద్ధనులు ధా(ర్మ్మి) కు
ల్నాకీశోన్నతభోగభాగులు జనానందప్రదు ల్విద్విషా

---

*. గంభీరంబుగాంబెన్నిధుల్ - అని యుండవలయును.

1. శిష్ట- అని చదువవలయును.

నీకారణ్యమరుత్సఖులు బహుకలానిష్ణాతు లుద్యత్సిత
శ్లోకులు గేతణ్ణుం దమ్ముబంగియు జగల్లుంఠాక[2] భంగప్రదుఃలూ. ౧

ఉ. అందు గిరీ(శు)కంటె సుభటాగ్రని[3] అక్కర్జుకంటె దాని (శ్రీ)
నంద్దనుకంట్టె చూపి సురనాతుని[4]కంటె విలాసు ణ్ణొపగా
నంద్దనుకంటె శౌచి నలినప్రియుకంట్టెం బ్రతాపి దణ్ణశ్రీ
న్నంద్దనుకంటె సూన్రితు ణ్ణనం దగు బంగ్గి ధరాతలంబునను. ౨

క. ఆతమ్ముబంగ్గికిని రా
మాతిలకం బైనబాదమకు నయవినయా
న్వీతుణ్ణు బొద్దణ్ణు బుధసం
ప్రీతికరుణ్ణైన తమ్ముభీమణ్ణు ననంగ్గాను. 3

చ. అతులితపుణ్యమూర్త్తుః లభియాతి నృపాలకభంగ్గదులు జగ
ద్ధితహితసచ్చరిత్రు లుదియించ్చిరి[5] అంద్దునుం దమ్ముభీమ ణ్ణూ
ర్జితుణ్ణై[6] సప్తసంతతులుం జేకొని నిల్పి ధరామరోత్తమ
ప్రతతికి నగ్రహారము ల(పా)రము లిచ్చె దయానుభా(వ)నను. ౪

శా. ఆదిం జెప్పంగంబడ్డధర్మ్మఃవులు ధర్మ్మారంభు ణ్ణై చేసె వి
ద్యాదానంబు హిరణ్యదానమును భూదానంబు గోదానక
న్యాదానంబులు నాంగ్గం బూని మహిలోనను పుట్టపుంబట్టను
త్పాదించ్చె న్మతి తమ్ముభీమ ణ్డొగి సత్రంబులు ప్రపలు వెక్కులును.

---

2. లుంటాక-అని చదువవలయును.
3. సుభటాగ్రణి ,,
4. నాథుని- ,,
5. లుదయించ్చితి- అని చదువవలయును.
6. జ్జితుణ్డయి ,,

13.

శ. స. ౧౦౫౯.

(ఈశాసనము గుంటూరుమండలమందు కోణిదెనలో శ్రీశంకరేశ్వరస్వామిగాలయమం దున్న యొకఱాతిస్తంభము మీఁద నున్నది. Government Ephigraphist's Collections No. 166 of 1899)

స్వస్తి॥

చ. త్రిభువనగీతకీర్తి నరదేవశిఖామణి గామధారుణీ
ప్రభుతనయుండు మాండలికభగ్గుండు[1] భర్గపదాబ్జషట్పదుం
డభినవరాముం డయ్యకమకులాగ్రణి గుండియపూండి భక్తితోం
ద్రిభువనమల్లదేవంను వ్రతీతిగ శంభున కిచ్చెం జెన్మిగాతోను.

స్వస్తి చరణసరోరుహ ... ... శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవచోడమహారాజులు శకవర్షంబులు ౧౦౫౯ యగు నేంటి విషువుసంక్రాంతిని...

1 భగ్గుఁడు- అని చదువవలయును.

14.

శ. స. ౧౦౬౧.

(ఈశాసనము గుంటూరిమండలములో నాదెళ్లగ్రామమందు మూలస్థానేశ్వరాలయములో నొకజాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. IV. No. 666.)

శా. శ్రీలోలుండు వడాలుకాటనికి రాజీవాక్షి సూరాంబనాం
గా లీలం జ్జనియించెం[1] దత్సతికి విఖ్యాతప్రభాభాసి గో
త్రాలంకారుండు దారిబుద్ధనకునుం ద్దత్పుత్రి నాదింఢ్లను(ఁ)
మూలస్థానము శూలికి(న్సు)కృతమును మోదప్రసాదార్థిఁ యై. ౧

చ. అమర శకాబ్దములు హిమకరాంగవియత్శసి[2] సంఖ్యగాను బా
(ష్య)మున సితేతరార్కఁతిథి శౌరిదినంబున[3] భక్తి యేప్పఁడం
గమలదళాక్షి వెన్నమ ప్రకాశముగాంగ నఖండదీపర
త్నము రచియించె నారవిసుధాకరతారక మై వెలుఁగంగాను. ౨

స్వస్తి! శ్రీశకవర్షఁంబులు ౧౦౬౧ యగు నేంటి పౌష్యబహుల సప్తమి వడ్డవారమున వెన్నమ శ్రీనాది(ం)డ్లమూలస్థానమహాదేవరకు నఖండవర్తిఁ దీపమునకుం బెట్టిన గొఱియలు ౫౫॥

---

1. జనియించెఁ- అని చదువవలయును,
2. వియచ్ఛశి- ,,
3. సౌరిదినంబున- అని చదువవలయును.

15.

శ. స. ౧౦౬౧.

(ఈశాసనము గుంటూరుమండలములో నాదెళ్లగ్రామమందు మూలస్థానేశ్వరాలయములో నొకరాతిస్తంభముమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. IV. No 672.)

ఉ. హారతుషారశంఖవిమలాభ్రమహోజ్జ్వలకీర్తిఁ జాలఁ జే
ల్వారిన బ్రహ్మమండలికి నగ్రసుతుం డగు బ్రహ్మమండం డా
చారపరుండు నాదెండ్లం[1] జారుతరం బగు వెండికొండ నాఁ
గోరి శశాంకమౌలికి విగుర్వణతోఁ[2] గుడి నిల్పె భక్తునను[3], ౧

చ. గడియము దేవినర్తనుఁ డగన్య[4] గుణాకరధర్మశీలుఁ డి
ప్పుడమి వెలుంగు నొంచెల్లపూండి[5] మహేశున కిందుమౌళికిం
గడు ననురాగ[6] చిత్తమునం గట్టి నిజం బగు మండ నిచ్చె నీ
జలనిధులుం దివాకరుఁడు చంద్రుఁడునుం గలయంతగాలమును. ౨

ఉ. మేరుగుణావతారుఁ డగు మేడనికిం గలుహారగన్ధి అం
భోరుహ[7] నేత్రి అన్వయ[8] విభూషణి నాఁదగు మేడమాంబకునుం
గారవలీలఁ బుట్టి గుణగౌరవసంపద కీర్తిరిల్లి గా
ధారికి సీతకు న్శచికిం దా నధికం బని బ్రస్తుతింపఁ[9] గాను. 3

---

1. నాదెడలం- అని చదువవలయును.
2. విగుర్వణతోఁ అను నది సాధువుగాఁ గాన్పింపదు. విగుర్వణ శబ్దమైనచో నకారమునకుఁ బ్రసక్తి లేదు. విగుర్వణశబ్దమైనచో విగుర్వణముతో నని యుండవలయును.
3. భక్తినిఁ- అని చదువవలయును.
4. గణ్య- అని చదువవలయును.
5. నొంచెపలపూండి- అని చదువవలయును.
6. అనురాగ=అనురాగము. ఈశబ్దమును జరిత్రాదిగణములోఁ జేర్చినచో ముపర్ణలోపము సిద్ధించును.
7. యంభోరుహ- అని చదువవలయును.
8. యన్వయ- ,,
9. ప్రస్తుతింప- అని యుండవలయును.

చ. వరశకవత్సరంబు లుడువల్లభతర్కగనభేందుసంఖ్యగాం
బరగి వెలుంగు మాఘసితపంచమియుం గవివాసరమునం[10]
దురుతరకీర్తి లోలుం డన నొప్పిన బుద్దంమ్రపాలు[11] కాంత్త దా
నరు దగుచుండ నాదింట్ల అందు ప్రసిద్ధిగ[12] శూలపాణికిని. ౪

క. వ్యాలేభచర్మధారికి
మూలస్థానంబునాదిమూర్తికి (శ్రీ)కా
పాలికి మృడునకు హరునకు
నీలగ్రీవునకు నీశునికి నుమపతికిని. ౫

క. స్తిరమతి[13] గడియను దేవులు
దిరమైయుండంగ నఖండదీపము నిల్పెం
దరతర మొన్నతముగ నీ[14]
ఖరకరజలజారితారకముగ ధరిత్రిని. ౬

యీదీపంబున కిచ్చిన గొఱియలు ౫౫। వీనిం జేకొని మన్యగొ(ష్ఠ)యకొష్ఠ ప్రోలబోయుండు ఆచంద్రార్కముం బుత్రానుపౌత్రికము నిత్యమా నెండు నెయి దివియకుం బోయంగలవాండు.

చ. చిరముగ దేవదేవునకు (శ్రీ)బలిదేవరదేవి శంఖులా[15]
భరణము గీతవాద్యములుం (బ)ట్టిన చీరలు ధూపఘంటయుం
దిరమగుఘంట వరియలము[16] దీపనికాయము ధేనుసంఘము
న్నరు(దు)గమనుము[17] మండంమ్రియంబొనరనురచియించెభక్తితోను.

10. వాసరంబునం- అనియుండవలయును. 14. మున్నతముగనా-అనియుండవలయును.

11. బుద్దనృపాలు- ,, 15. సంకులా- ,,

12. నాదిడలయందుం బ్రసిద్ధిగ ,, 16. వర్యలము- ,,

13. స్థిరమతి- ,, 17. దున్న- ,,

చ. అతిసయ[18] మైన ఛత్త్రమును నద్దము నుల్లము నాలవట్టమును
జితమగుం జామరావలియుం జిందచయంబులుం గేతనంబులు
న్నతులమహోక్షవాహనున క(ద్రి)జ(నా)తున కిం(ద్దు)మైవులికా[19]
యతమణి మస్తమండండు(జ)యాస్పదుం డొప్పంగ నిచ్చెభక్తితోను.

నొంచినిపాడు గోరుకొన్న కొల్చు దేవరకు వీస వి(డువం)గలవారు.

16.

శ. స. ౧౦౬౨.

(ఈశాసనము గుంటూరుమండలములో నాదెళ్లగ్రామమందు మూలస్థానేశ్వ రాలయములో నొకఱాతి స్తంభముమీఁద చెక్కఁబడియున్నది. మొదట ౫ సంస్కృతపద్యములును బిదపఁ దెనుఁగుపద్యములు నున్నవి. సంస్కృతభాగములో "కరరసవియదిందుమితే శకసమనిచయే" యని యున్నది- South Indian Inscriptions Vol. IV. No. 675.)

శా. శ్రీవేంగీవసుధాంగనాతిలకమై శిష్టక్షమాదేవ(బృ)ం
దావాసం బగువానరంబుపతి యుద్యత్కీర్తి యజ్ఞత్రయ
వ్యావర్ధిష్ణుమహిష్ణుతప్రకటపుణ్యారంభుం డై[1] యొప్పె స
ద్భావిం[2] బోతనసోమయాజి నిచితబ్రహ్మాండతేజుం డిలన్. ౧

చ. అతనికి నాత్మజుండు సుజనాగ్రణి దొడ్డపనాయకుండు ద
త్సుతుం డనవద్యకీర్తి మతిసూర్యుఁడు వానితనూజుం డుజ్వల
వ్రతుం డగుమంత్రి శ్రీధరుండు వానికి సూరవసానికిని బృహ
స్పతినిభుం డుద్భవించె బుధబంధునిధానుండు గంటం డిమ్మహిని.

---

18. అతిశయ-అనియుండవలయును.

19. నాథున కిందుమౌళి కా- ,,

1. మహిష్ణుతాప్రకటపుణ్యారంభుం డై- అని చదువవలయును.

2. సద్భావముతో- అని కవియభిప్రాయ మైయుండును.

ఉ. శ్రీలలనా పరిగ్రహుండు శ్రీధరునగ్రతనూభవుండు వి
ద్యాలలనుండు గంటం డుదయస్థితి నొప్పుటంజేసి పౌషణం[3]
జేలికి యిచ్చెం[4] జెన్మిఁ నుతికెక్కె వదాన్యత ప్రస్ఫురించె భూ
పాలకనీతినిస్తరణ (వ)ట్టముగట్టె[5] ధరాతలంబునను. 3

అట్టి కంటనామాత్యకులస్వామి-

క. ధర సిద్ధిబేతచీ(ఱ్ఱు)లి
హరిణమృగేంద్రుండు బడిగొలార్జునుం డాజిని
శ్రీవచ్చ[6]లక్ష్మ గోయింద[7]-
గిరివరవజ్రము జగజ్జిగీషుండు వేమ్మిఁని. ౪

ఉ. శ్రీలలనుండు దాయగజసింఘము సో(డి)యగొంక్కధారి(ణీ)
పాలకశేఖరుం డతనిభక్తికి శక్తికి మెచ్చి యందలం
బాలలితాతపత్రనిచయంబునుం గాహళ్లును[8] దయారస
క్షాలితదోషపంకుం డగుకంటని కిచ్చె నమాత్యలక్ష్మితోఁ. ౫

క. చతురుపధాశుద్ధమహా
మతి గంటనితమ్ముం డుచితమార్గుఁడు గొంక
క్షితిపాలకునం దనిమిష
పతియందు గురుం(డు)పోలెం బరగుచు నుండెఁ. ౬

---

3. పౌరుషం- అని చదువవలయును.

4. ఏలిక కిచ్చెం- అని యుండనోపును.

5. గట్టె- ,,

6. సిరివచ్చ- ,,

7. గోయింద- ఇది గోవిందుఁ డనునొకరాజుపేరై యుండవచ్చును. గోవింద యన్నను గోయింద యన్నను నొకమాత్ర యధిక మయినది.

8. గాహళులుం- అని చదువవలయును.

క. మేలగు నాదిండ్లం ద
స్మాలస్థానమున పుణ్యమూర్తికి భాస్వ
ద్భాలాక్షివహ్నిదగ్ధ
వ్యాలాంగభవాంగునకు మహాదేవునకుఁ. ౭

శా. ఇంద్రారాధ్యున కాదిదేవునకు బాలేందు... ...
చంద్రార్కంబుగ దీపిక నిల్పెను[9]త్సాహంబుతో
............(మంత్రి)కుప్పండు శకాబ్దంబు ల్గరత్నఁ...
............న్విషువునం(ద్విష్టా)ర్థసిద్ధార్థి యై. ౮

17.

శ. స. ౧౦౬౮.

(ఈపద్యములు గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందలి శంకరేశ్వరస్వామియాలయమం దొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడి యున్నవి—Government Epigraphist's Collection No. 179 of 1899.)

తరువోజ. శరధి గట్టించి రాక్షసుని జయించి
చనిన శ్రీరాఘవస్వామినుమండు
గరికాలవంశశేఖరుండు జగదొబ్బ[1]
గండండు పొత్తపికామభూపతికి
ధరజ సీతకు నరుంధతి కెన యనంగ
దగు శ్రీయమాదేవికిం దనయుండు ధర్మఁ

---

9. దీపిక న్నిలిపె- అని చదువవలయును.

1. ఇచ్చట నొకమాత్ర యెచ్చయినది. మూర్ఖు, వృద్ధు, అనునట్లు శేఖరు అని పఠించిన సరిపోవును. ఇదియే కవిహృదయ మై యుండును.

పరుండు ధీరుండు శత్రుభంజనుం డాది
పతి త్రిభువనమల్లపార్థివోత్తముండు. ౧

తరువోజ. జలనిధిరసవియత్కశిసంఖ్య దనర
శకునేండ్లు దుందుభిసంవత్సరము(న)
విలసిత మగుతులావిషువుసంక్రాంతి
వెలసిన కమ్మమెలు విన[2]బల్లికుఱువ
యలకాపురికి నెనయగు కొట్యదొన మ
హాదేవునకు నిచ్చె నాదిత్యవంశ
తిలకుండు డెంక్కణాదిత్యుం డూర్జితుండు
త్రిభువనమల్లధాత్రీనాథుం డుర్విఁ. ౨

భూమిదానాత్పరం దానం- ఇత్యాది.

18.

శ. స. ౧౦౬౬.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామగ్రామమందు భీమేశ్వరాలయమం దున్నది- South Indian Inscriptions Vol. IV, No. 1169.)

* * * * *

చ. తదవరజుండు బాన్ధవనిధానుఁడు మానధనుండు సూరిహృ
ద్వదనస(రోజభానుఁడు) దివాకరుఁ డుజ్వలకీర్తి చ(ంద్ర)మా
సదమల[1]సర్వదిఙ్ముఖుఁడు జంగమకల్పమహీరుహంబు భూ
విదితమహానుభావుఁడు (ప)విత్రచరిత్రుఁడు వాత్రుఁ డీక్షితిని. ౧

---

2. కమ్మమెల్వెన- అని యుండనోపును.

1. చంద్రమస్సదమల- అని చదువవలయును.

క. (శ్రీ)మద్రాఘవనృపతికి
సౌమిత్రియు ధర్మ్మజునకు(శ)క్రాత్మజుణ్డును
రామునకు హరియుం బోలుగ
......వత్రు ణ్డగ్రజునకు నాప్తు ణ్డయ్యెను. ౨

ఉ. వాసవసన్నిభు ణ్డగు దివాకరరాజునకుం బులోమక
న్యాసమశీల యైనెగడు నాయమసానికి నుద్భవించె గం
గ్గాసలిలేశహాసశశికాశవికాసపయోజకీర్త్తికాం
త్తాసహితుండు దీప్రకరధామసుధాముణ్డు సోము ణ్డున్నతిని. 3

క. భీమబలుణ్డును నచ్చిర్త
భీమేస్వరు ణ్డై[2]నవీరపెర్మ్మాడినృప
గ్రామణిం గొల్చి దివాకరు
సోమణ్డు విశ్వాసి యయ్యె సూనృతమహిమను. ౪

క. విశ్వాసి సోమనార్య్యుణ్డు
విశ్వంభరయంన్దు నెగడె విశ్రుతమహిమను
శాశ్వతకీర్త్తి దయామతి
నీశ్వరపదభక్తి నధిపహితనయశక్తిని. ౫

చ. సుచిరయశోవిలాసు ణ్డగు సోమనకుం కుల[3]పాలికాశిరో
విచకిల[4]పుష్పదామ మగువెన్నమకుం బ్రభవించె భారతీ
కుచతటతారహా(రు) ణ్డనఘు ణ్డలఘుణ్డు వినిర్గ్గలత్సుధా
వచనుణ్డు ధర్మ్మలోలుణ్డు దివాకరు ణ్డి...పై సుధాకరుణ్డిలను[5]. ౬

---

2. భీమేశ్వరు ణ్డైన- అని చదువవలయును.

3. గుల- ,,

4. విచికిల- ,,

5. దివాకరు ణ్డీవి సుధాకరు ణ్డిలను- అని యుండనోపు,

క. సారమతి నతులధృతి సువి
చారంబున నీతి నఖిలశకునజ్ఞ(ను)[6] నా
చారము నడవన... ... ...
వారాశిప్రితావని(ని)దివాకరు సరియొజ్జోలను[7]. ౭

ఉ. (వారిజ)మిత్రతేజుణ్డు దివాకరరాజునకుం బతివ్రతాం
భోరుహవాస నాం బరగు ప్రోలమకుంజ... ... ...షుం[8]
ద్దారుణ్డు మేరు(ని)... ... ణ్డు సిత్తసంభవా
కారుణ్డుసూరి... ...[9]సహకారుణ్డుదేకనమా(ధ)వణ్డున్నతిని.[10]

మ. సముదారాతినృపావనీధరపవి(ని)శత్రు(క్షి)క్షమా... ...
... ...పరపత్న్యాపరాజీమునః
కుముదాక్షుల్కను వెలనాణ్డి గొంక్కవిభు దిక్పూర్ణ ప్రతాపో
... ... ౯

క. ... ... ,పంక్కజవనను ణ్డ[11]మాత్యపదవీ(స్థి)తుణ్డై. ౧౦

శా. (శ్రీ)మత్తక్కరసాంబరేందుగణన(శ్రీ)... ...
... ...

(తరువాతశిథిలము)

---

6. శకునజ్ఞత- అని చదువవలయును.

7. ఈపాదము సరిగాలేదు. మూఁడునాలుగుపాదములు-
"చారమునం దపసున నొసలు, వారాశిప్రితావనిని దివాకరు సరియే"
అని యుండినఁ గవియభిప్రాయమునకు సరిపోవు నని తోఁచుచున్నది.

8. జనియించె దీన - అని యుండనోపు.

9. సూరిజన- అని యచ్చుపాఠము. ఇందు ఛందోభంగము కలదు. "సూరిజాత" అని యుండనోపు.

10. మాధవ ణ్డున్నతిని- అని యచ్చుపాఠము. ఇందు ఛందోభంగము గలదు. "మావణ్డున్నతిని" అని యుండనోపు.

11. వదనుణ్డ- అని చదువవలయును.

ఫిరంగిపురము శాసనభాగము.

(౯౪ వ పుట కెదురుగా)



19.

శ. స. ౧౦౬౭.

(ఈశాసనము గుంటూరుమండలమందు, చేబ్రోలుగ్రామములో నాగేశ్వర స్వామియాలయములో నొకశిలాస్తంభముమీఁద చెక్కఁబడియున్నది— South Indian Inscriptions Vol. VI. No. 103.)

శా. శ్రీనారీపతినాభిపంకజభవశ్రీపాదజాతోత్తమ
క్ష్మానాథాంబుజభాస్కరుండు నిజవంశం బెల్ల దీపింపంగా
దీనానాథకవీంద్రగాయకులు కీర్తింపంగ్గం గీర్తీశుం డై
భూనాథాగ్రణి బుద్ధవర్మ ప్రభతోం బుట్టె న్మహాశౌర్యుం డై.

స్రగ్ధర. శ్రీరమ్యక్ష్మావధూకాం
ఛ్చికి నెనయగు కాంచ్చీపురీనాథు నుగ్రా
కారును లాలాటనేత్రుం
గవిజనహితు ముక్కంటికాడ్వెట్టిం బుణ్యా
చారుం ద్దద్బుద్ధవర్మే
శ్వరుండు గొలిచి మునుశాసనం బ్బొంద్దంగనోర్ణ
దారుం డ్దొంగేఱుసాగ్గ
త్రయమువడసె నాతారచంద్రార్కలీలను. ౧

ఉ. ఆవిభునన్వయంబ్బున గుణాఢ్యుండు గండ్డండు పుట్టె వానికిని
దేవమహీజదాని అగు[1] దేసటిపండ్డండు పుట్టె షట్సహ
స్రావని ఏలెం[2] తత్సుతుండు దగ్గ్రండు విల్లమభీము డంభల
క్ష్మీవని తేరుచేం బడసెం జెల్వగువంచ్చినికుఱ్ఱు గ్రీర్తిగాను. ౩

ఉ. ఆతని కుద్భవించ్చె నధిపాగ్రణి గండ్డండు వానికిం గ్గుల
శ్రీతిలకంబు మేడమకు ధీరుండు వండ్డండు పుట్టె వానికిని

1. యగు- అని చదువవలయును.
2. యేలెం ,,

శీతకరాస్య బూరమకు సింధురవైరిబలుండు రాజమా
న్ధాతుండుపుట్టె భీమండు వదాన్యుండు ధన్యుండు పుణ్యమూర్తియై.

చ... ... ...
... ...దీధితిరేఖవరేణ్యపుణ్యదో
హాల అనం[3] బెంపుగన్న ఎఱియాంబ్బకు[4] నుద్భవమయ్యె భారతీ
నిలయుం డనంగ్గం బండ్డధరణీపతి సర్వకలాప్రవీణుం డై. ౫

చ. తలంపు సదర్థభావమునం దద్గతసూక్తులం గూడ వర్ణన(లు)
గొలసు[5] గొనంగ్గ బ్రావళ్లు[6] గోరినభంగ్గిక వచ్చి ముట్టం గో
మలగతి దేసిమార్గములు మట్టుపడం గ్గటనంబ్బులొప్ప నా
ద్యులక్రియం జెప్పనేర్చె నృపధూర్జటి భీమయపండ్డండిమ్మహిని.

మ. స్వరతత్త్వాంబరచంద్రసంఖ్యం జను తచ్ఛాకాబ్దచైత్రామలే
తరపంచ్చాదశి సౌరివాసరసముద్యన్మేషసంక్రాంతి సు
స్థిరతం బ్బొలుచు[7] మయూరవాహనునకుం జేంబ్రోలం బెట్టించె భా
స్వరదీపం బ్బతిభక్తిం బండ్డనిపుం డాచంద్రార్క తారంబుగాను.

స్వస్తి శకవర్షంబులు ౧౦౬౭ గు నేంట్టి చైత్రబహుల పంచ్చాదశియు శనైశ్చరవారమున శ్రీకుమారస్వామిదేవరకు మహామణ్డలేశ్వర పండ్డయ దమతండ్రి భీమరాజునకు ధర్మార్థముగా నఖండదీపమున కిచ్చిన ఎళ్లు ౫౫ వీనిం జేకొని నల్లంగాటయబోయుని కొడుకు కొండబోయుణ్డు దనపుత్త్రానుపౌత్త్రిక మాచంద్రార్కము మహాసేనమున నిత్యమానెండు నేయు వోయంగ్గలవాణ్డు శ్రీ శ్రీ శ్రీ.

---

3. యనం అని- చదువవలయును.
4. యెఱియాంబకు,,
5. గొలుసు ,,
6. ఁబ్రావడులు- అని చదువవలయును
7. బొల్చు ,,

20.

శ. స. ౧౦౬౮.

(ఈ శాసనము కృష్ణామండలములో బెజవాడగ్రామమందు ఇంద్రకీలపర్వతము సమీపమున ఖిలమై యున్న మండపములో నొకటాతి స్తంభముమీఁద చెక్కఁబడి యున్నది—South Indian Inscriptions Vol. IV. No. 749.

శ్రీస(క)వర్షంములు ౧౦౬(౮)గు నేంటి కార్త్తిక బహు(లప)ంచ(మి)యు[1] నాది వారమున సూర్య్యగ్రహణనిమిత్తమున శ్రీ వేంగ్గిదేశ చాలుక్య నంక కాఱ పరమండలచూఱకాఱ పతిదేవగురుద్విజ భక్తలుం గుఱుమఱజముండును నైన శ్రీమన్మహామండలిక భీమన సన్ధివిగ్రహి సోమనపెగ్గడ బెజవాడమల్లేశ్వరమహాదేవరకు నఖండదీపము నకు నిత్త్యనై(వేద్యా)లకు తానిచ్చిన యిన్పయెడ్లు ౫౫। వీనిం జేకొని కుమ్మఁగురికామనబోయుని కొడ్కు ప్రోలెబోయుని కొడ్కు ప్రోలయ(నంది) నిత్యమానెండు నెయి యాచంద్రార్కంముం బుత్రానుపౌత్రికము నడపంగలవాండు.

సీ. భీమాపురము డాకరేమి వాల్గొలను ద్రా
చ్యారామ[2] పురి శ్రీమదమరడాలు
యను[3] నంధ్ర ధరణి పంచారామముల మహా
దేవరలకు బుద్ధదేవరకునుం
జేంబ్రోల నమ్మహాసేనునకునుం బి(ద)
పురము హుంకారశంకరికిం గరము

1. "బహుళపంచమి" అనునచ్చుపాఠము తప్పనుటసిద్ధము. గ్రహణము పంచమి నాఁడు కలుగదుగదా !

2. ద్రాక్షారామ- అని చదువవలయును.

3. నను- ,,

రూఢికెక్కిన బెజవాడ మల్లేశ్వర
దేవరకు నఖండదీపతతులు

వెట్టి గొంట్టా(ర)ం జెఱ్వులుం బెక్కుగుక్కు[4]
నిల్పి [5]సప్తసంతతు లసంఖ్యలుగం జేసె
దత్త(నా)మాత్యసోముండు ధర్మపరుం డు
దారభానుజుం డాచంద్రతారక(ముగ). ౧

శా. (భార)ద్వాజపవిత్రగోత్రుండు జగత్ప్రఖ్యాతిగాం బెట్టెం బు
ణ్యారంభుం డొరగొండివల్లభుండు దత్తామాత్యసోమండు దా
క్షారా(మ)ప్రముఖోల్లసత్ప్రకటపంచారామతీర్థంబులను
సారాఖండదశాప్తదీపకము లాచంద్రార్కతారంబుగాను. ౨

21.

శ. స. ౧౦౬౮.

(ఈశాసనము గోదావరిమండలమున దాక్షారామమునందు భీమేశ్వరాలయమున నున్నది. శాసనకాలము గలమొదటిభాగము శిలమై పోయినది. కాని, యీశాసనములో వర్ణింపబడిన సోమనప్రెగ్గడయు 20 సంఖ్యగల శాసనములోని సోమనప్రెగ్గడయు నొక్కండే యని స్పష్టపడుచున్నది. ఆశాసనము శ. స. ౧౦౬౮ లోఁ బుట్టినది. కాన నీశాసనము కూడ నాప్రాంతమునందే పుట్టియుండును- South Indian Inscriptions Vol. IV. No. 1180.)

శా. భారద్వాజపవిత్రగోత్రుణ్డు జగత్ప్రఖ్యాతిగాం బెట్టెం భూ
...భుం డ్డొర[1]గొండివల్లభుండు దత్తామాత్యసోముణ్డు దా

---

4. గుడులం- అని చదువవలయును.

5. నిలిపి- ,,

1. పుణ్యారంభుండ్డొర- అని యుండనోపు.

షా॑రామ ప్రముఖోల్లసత్ప్రకటపంచారామతీర్థంబులను
సారాఖణ్డదశా ప్తదీపకము లా(చం)ద్రార్క తారంబుగాన్. ౧

ఉ. దానదధీచి సోముం డవదాతయశః ప్రసారుణ్డు[2] పుత్రసం
తాన(స)మృద్ధుండై చెఱ్వు[3] ధర్మవివాహము దేవగేహము
......నము[4] సత్ప్రబంధము నిధాన మసం జనుచున్న సప్తసం
తానములుం బ్రసిద్ధముగ ధారుణిపై నిలిపెం గ్రమంబునన్. ౨

22.

శ. స. ౧౦౬౯.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు శ్రీకేశవస్వామి గుడిగోడమీఁద చెక్కఁబడియున్నది. పద్యములకు ముం దున్నవచనములో "శ్రీశక వర్షంబులు ౧౦౬౯ శ్రీప్రభవసంవత్సర పాఁడివమియు గురువారము నుత్తరాయనసంక్రాంతినాణ్డు కొట్యదొన శ్రీకేశవదేవరకు నఖణ్డదీపమునకు నిచ్చిన ఎడ్లు ౫౫" అని యున్నది. South Indian Inscriptions Vol. VI. No. 648.)

తరువోజ.

కమల..

....

............దివెలనుత్త
రాయనమునం గేతనామాత్యరత్న
మమర లక్ష్మీధరు డైన కేశవున
కత్యంతభక్తితో నాచంద్ర తార

---

2. ప్రసరుణ్డు- అని చదువవలయును.
3. చెలువు- ,,
4. ధ్యానము- ,,

కముగాంగ నిలిపె నఖండ దీపంబు
గలియుగకాలంబు కలయంత్తకెల్ల. ౧

క. పతి... ... ...
... ...
... ... వరుణ్డు
క్రితక్రిత్యు ణ్డీయమాత్యకేతణ్డు ధరణిని. ౨

క. వినయనిధి దేచనామా
త్యునకును నెఱమాంబికకు సుతుణ్డు ధన్యుండు కే
తనపెగ్గడ కేశవదే
వనికి(ం)దీపంబు నిలిపె వసుమతిలోనన్. ౩

23.

శ. స. ౧౦౨౦.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు శ్రీకేశవస్వామి గుడిగోడమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 647.)

తరువోజ. ప్రభువరశకనృపాబ్దంబులు గగణ[1]
పర్వతాంబరరాత్రిపతిసంఖ్యం దనరు
విభవాబ్దమునం జైత్రవిమలత్రితీయ్య[2]
విధుసుతుదినమున విషువుసంక్రాంత్తిం
డ్రిభువనమల్లధాత్రీనాథుకులస
తీరత్న మగుకామిదేవి సద్భక్తిం

1. గగన. అని చదువవలయును.
2. తృతీయ్య. ,,

త్రిభువనాధిపున కీర్తించె నఖణ్డ
దీపంబు కేశవదేవర కొప్ప. ౧

చ. ఇల నమరాద్రినాథునకు నల్లి[౩]మహీపతి కి(ద్ధ)కీర్తికిం
బొలుపుగ వెన్నమాంబికకుఁ బుట్టిన లక్ష్మణి గామిదేవి మి
క్కిలి సిరిసంతతిం బడసి కేశవదేవరకును ముదంబుతో
నిలిపె నఖణ్డదీప మొగి నింగి శశులు గలయంత్తగాలమును. ౨

24.

శ. స. ౧౦౨౦.

(ఇది గుంటూరుమండలములో కొణిదెన గ్రామమందలి శంకరేశ్వరస్వామి యాల
యమునం దొకటాతి స్తంభముమీఁద నున్న యొకశాసనములోని చివరభాగము—
Government Epigraphist's Collection No. 169 of 1899.)

క. ఖమునివియచ్ఛశిమితశక
సమములం దనరంగ్గ విషువుసంక్రాన్తినిమి
త్తమున సితకీర్తి భైరయ
గొమరుగ భీమేశ్వరునకు గుడి యెత్తించెను. ౧

శకవర్షములు ౧౦౨౦ గు నేణ్టి చైత్రబహుల ౧౫ యు మంగ్గళవారము సూర్య్యగ్రహణనిమిత్తమున సాదముభైరయ గొట్యదొనభీమేశ్వరమహాదేవరకు అఖణ్డదీపములు రెణ్టికి నిచ్చిన ఎడ్లు ౧౦౦ వీనిం జేకొని భీమేశ్వరమహాదేవర దీవియకాంపు లైనకేతబోయణ్ణును నల్లబోయణ్ణును రెణ్డఖణ్డదీపములకు నిత్యఅడ్డెండు నెయి ఆచంద్రార్క్కము బోయంగ్గలవారు॥

౩. యతిచెడినది- నెల్లమహీపతి యని యుండనోపు.

క. (నిర)తము వేయిని డెబ్బది
(పరు)వడి శకునేం డ్లమర* భైర(య) భీమే
శ్వరునకు నిలిపె(ను)మహిసు
స్థిరమై యుం(డ)గ నఖండదీపము లొప్పను. ౨

క. (ఇ)హపరధనసంసిద్ధిగ–
(దీని తరువాతిపాయి భూమిలోఁ బాఁతుపడియున్నది)

25.

శ. స. ౧౦౨౧.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామగ్రామమందు భీమేశ్వరాలయము గోడమీఁద చెక్కఁబడియున్నది– South Indian Inscriptions Vol, IV. No. 1061.)

శా. ... ...
... ...
భారద్వాజపవిత్రగోత్రుణ్డు నా[1]శుంభస్మూర్తి సద్వృత్తి వా
ల్పారంగ్గా నుదియించ్చెం[2] బ్రోలణ్డు డి......స్ఫురత్కీర్త్తి య్యై[3]

ఉ. అర్జ్జనకీర్త్తిలోలుణ్డు సహస్రకరోపమ తేజుణ్డా సహ
ప్రార్జ్జనపౌరుషుణ్డు శచివాగ్రణి[4] సన్తతపుణ్యసంచ్చయో
పార్జ్జితు ణ్డింద్రధేనుదితిజాభవదాన్యుణ్డు దణ్డనాథనా
గార్జ్జను తమ్ముంబ్రోలణ్డు[5] ధరామరవంశలలాము ణ్డువ్వరను. ౧

---

* నేండు లమర– అని చదువవలయును.

1. గోత్రుణ్డాను– ,,
2. నుదయించ్చెం– ,,
3. దిశావకాస్ఫురత్కీర్త్తియై– అని యుండనోపు.
4. సచివాగ్రణి– అని చదువవలయును.
5. తమ్ముంబ్రోలణ్డు– ఇది ప్రయోగవిశేష మని గ్రహించునది.

ఉ. అంబుజగర్భ వంశమణి యై దయం బట్టపుమెట్ట యగ్రహా
రంబుగ నిచ్చి యంద్ద యుడురాజశిఖామణికి న్వరున్నివా
సంబెసగంగ నిల్పి విలసన్మతి నొప్పిన దండనాథర
త్నం బగు నాగదేవవిబుధస్తుతు తమ్ముఁడు ప్రోల ఁడున్నతిని. 3

శకవర్ష ౧౦౭౧ నెణ్టి విషువుసంక్రాన్తినిమిత్తమున (శ్రీ)మన్మ
హామణ్డలిక బొద్దనభీమనమంత్రి గోరణ్ణప్రభువు మ్మానయకొడ్కు దణ్డ
నాయకనాగదేవయ్య తమ్ముంబ్రోలయ[5] (శ్రీ)భీమేశ్వరమహాదేవరకుం
బెట్టిన అఖణ్డవర్తి లోహదణ్డుదివియ ౧ణ్టికి......

క. (శ్రీ)మహితం బగుదాక్షా
రామపురాధిపునకు(ను) సురస్తవనునకును
భీమేశ్వరునకు నతులసు
ధీమాణిక్యు... ... ... ౪

26.

శ. స. ౧౦౭౧.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామగ్రామమందు భీమేశ్వరాలయము గోడమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No 1073.)

... ...

చ. అన(ఘుం)... ...కుర కాతనికిం గులకాన్త యైన యం
గ్గన ఎఱియాంబకును మదనకల్పుఁడు పుట్టెం జతుర్థవంశవ
ర్ధను ణ్డనవద్యు ణుత్తమవదాన్యుఁడు(మాన్యు)ఁడు వీరలక్ష్మికిని
గనియగు దణ్డనాయకశిఖామణి గామన సుప్రసిద్ధుం డై. ౧

శా. ధీరోదాత్తుఁడు గామినాయకుఁడు భక్తిం జేసి నిత్యస్థితిని
భూరిఖ్యాతి శశక్షితీశసమములు భూశైలదిక్సంఖ్యయం

5. తమ్ముంబ్రోలయ ఇది ప్రయోగవిశేషము.

దారామంబుల కెల్ల నాయకమునా నత్యున్నతిం* బొల్చుదా
క్షారామంబున నిల్పె దీపము సదాఖండప్రభాభాసిగాను. ౨

27.

శ. స. ౧౦౭౧.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు శ్రీకేశవస్వామి గుడిగోడమీఁద చెక్కఁబడియున్నది. ఈశాసనములో మొదట మూఁడుపద్యములును దరువాత నొకవచనమును బిదప నొకపద్యమునుం గలవు. మొదటిమూఁడుపద్యములును 34 సంఖ్య శాసనములోని పద్యములు నొక్కటే. మూఁడవపద్యము మొదటిపాదములో "ముద్దమూంబరు" అనుటకు బదులుగా "ముదువమూంబరు" అని యున్నది. ఇదియే సరియైనపాఠము. నాల్గవపద్యముమాత్ర మిచట వ్రాయఁబడుచున్నది- South Indian Inscriptions Vol. VI. No 643.)

క. ధర గిరి ది గ్గితశశకవ
 త్సరములు ... ...
 (శ్వరునకు) నఖండదీపము
 మురుదధిపనిభుం డమాత్యమల్లండు నిలిపెను.

28.

శ. స. ౧౦౭౧.

(ఈశాసనము గుంటూరుమండలములో బాపట్లగ్రామమందు శ్రీభావనారాయణస్వామి గుడిగోడమీఁద చెక్కఁబడినది- South Indian Inscriptions Vol. VI. No. 128.)

చ. అరుదాల[1]ధర్మవర్తి యగునం ధనరేశ్వరు సర్వ.. (వా
 రికి)ం బ్రభవించె నావయ ....శౌరివా

---

* నత్యున్నతిం- అని చదువవలయును.

1. గణమును బ్రాసయుఁ జెడినవి. "అరుతల" అని యుండనోపు.

నికి జనియించ్చె గుండెన మనీషిజనప్రణు(తు)ండు వానికిం
జకితకురంగలోచనకుం జందనగంధికి గుప్పమాంబకును. ౧

క. ధీరుండు గశ్యపగోత్రో
ద్ధారుండు గుండిమడవిభుం డుదారుండు మదనా
కారుండు గవలియ యన్నండు .
గారవమునం బుట్టి వంశకరుం డై పేర్మిని. ౨

స్వస్తి శకవర్షంబులు ౧౦౭౧ గు నేంటి ఉత్తరాయనసం
క్రాంతినిమిత్తమున—ఇత్యాది.

29.

శ. స. ౧౦౭౨.

(ఈశాసనము కృష్ణామండలములో బెజవాడగ్రామమందు ఇంద్రకీలపర్వత
ము నడుగున ఖిల మయిన యొకమండపములో నొకజాతిస్తంభముమీఁద చెక్కఁబడి
యున్నది. South Indian Inscriptions Vol. IV. No. 731.)

తరువోజ. కరగిరివియదిండుగణనమై పరగం
గాశకునేండ్లు అక్షత్రి[1]తీయయు మి
హిరవాసరమున బాలేందుధరుండ
యిన బెజవాడ మల్లీశ్వరగారి
వల్లభునకుం గాం(ను)[2] వరవీరచోడ
వల్లభుండు అఖండవర్తి[3] దీపంబు

---

1. నేండు లక్షత్రి- అని చదువవలయును.

2. ఈపాదమందు ప్రాస చెడినది. "వరునకుం గాంగను" అని యున్న సరి
పోవును.

3. ఇచటఁ గవి విసంధి చేసినాఁడు.

సురుచిరంబుగ నాత్మసుత ఎఱకమకును

…… …… …….సుభముగాని(చ్చె)[4]

యిద్దివియకుం చెరియబోయిని కొడ్డు గాటయబోయినివసము నం బెట్టిన యినుపఎడ్లు ౨౨। వీనిం జేకొని నిత్యమానెందు నెయ్యి యాచంద్రార్క్కఽముం బోయంగ్గలవాండు.

30.

శ. స. ౧౦౭౨.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు చెన్నకేశవస్వామి యాలయములో నొకఱాతిమీంద చెక్కంబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 644.)

సీ. దినకరకులుండైన త్రిభువనమల్లండు

కమ్మనాండును గుండికల్లు మొట్ట

వాడియుం జేకొని రూఢిగా నేలంగ్గం

గొట్టియదొాన యనుపట్టనమున

నభినవరైవతకాద్రిణి[1] నొప్పిన

గిరిమింది[2]విహగేంద్రకేతనునకు

ధనదవంశేశుండు పెనుగొండభైరవ

నాయకుకాపయనందనుండు

ఘనుండు బయ్యనసెట్టి సంక్రాంతితిథిని

మిత్తమున నేత్రశైలవియత్తలేందు

---

4. ఈపాద మసంపూర్తిగా నున్నది.

1. రైవతకాద్రిని- అని చదువవలయును.

2. మింది = మీంది, ఈ రూప మిప్పుడును పడమటిదేశమందు వాడుకలో నున్నది.

సంఖ్య సక[3] ధారుణీపాలు సమము లమరం
బ్రబలుచుండ నఖండదీపంబు నిలిపె. ౧

31.

శ. స. ౧౦౭౨.

(ఈశాసనము గుంటూరుమండలములో నాదెళ్లగ్రామమందు గోవర్ధనస్వామి యాలయములో నొకజాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No. 806.)

స్వస్తి.

శా. శ్రీమన్మూర్తి నడాలుకాటయకు రాజీవాక్షి సూరాంబ భూ
భామాసన్నిభ(నా) జనించ్చె వినుతప్రా(ధా)న్య దత్తాంత్త కు
ద్దామశ్రీ జనిమించె[1] వెన్నమ మహాధర్మిక్షి నాదిండ్ల(ను)
న్రామారత్నము నిలిపె[2] దీపము జగద్రమ్యంబుగా శౌరికిని.

క. కరగిరిదిగ్గితశకవ
త్సరముల శుక్లసితపక్షదశమియు విధువా
సరమున శ్రీకేశవదే
వరకును దీపంబు నిలిపె వసుమతిపెలయును. ౨

3. శక- అని చదువవలయును.

1. జనియించె- ,,

2. నిల్పె- ,,

32.

శ. స. ౧౦౨౩.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామగ్రామమందు భీమేశ్వరాలయములో నున్నది- South Indian Inscriptions Vol. IV. No. 1108.)

ఉ. శ్రీరమణుణ్డు మణ్డలిక శేఖరుండ ... ...
... ...
శూరగుం డాహవార్జునుండ భణ్డనభీము
... ... ౧

చ. ... ...
... ...నాంబరగు గుండియబోయుని కంబుజాస్య గో
మలి కులదీపకంబు గుణమండ... ...
... ... అక్కత్తఱాశుల
గ్గలముగ నిచ్చి ప్రోచె నురుఖండితవిద్విషుం డెఱియం డిద్ధరను.[1]

చ. శకవర్ష...ల[2] సంఖ్యగుణశైలవియెత్సిత[3]రశ్మింబర్వంగాం
బ్రతి[4] ... ... మం బయిన పంచమితో విషుసంక్రవేల న
స్థకరిపుండైన ఈశునకు[5] దక్షవిరో(ధి)కి డాకరేమి దీ
పక(మొ)నరించె శౌర్యార్ణ[6](వ)రభార్గవు ణోద్ధవిలాసుండై[7].

1. డెఱ్ఱం డిద్ధరను- అని చదువవలయును.
2. శకవరుషాల- అని కవిప్రయోగింపనోపు.
3. వియత్సిత- అని చదువవలయును.
4. "బ్రతి" అనినఁ బ్రాసచెడును. 'బ్రకట' అని యుండనోపు.
5. యీశునకు- అని చదువవలయును.
6. శౌర్యార్ణ- ,,
7. విలాసుండై ధరను- అని యుండనోపు.

33.

శ. స. ౧౦౭౩.

(ఈశాసనము గుంటూరుమండలములో నరసారావుపేట తాలూకాలోని చెన్నుపల్లి అగ్రహారమందు పశ్చిమపుదిక్కున పానవేశ్వరస్వామి యాలయమందు దాక శిలాస్తంభముమీఁద చెక్కఁబడియున్నది.)

స్వస్తిశ్రీ.

సీ. శ్రీకుబేరాన్వయశఖురుం[1] డనఘుండు
వాసయసెట్టికి వనజపత్ర
నేత్రి దండ్యమకు సుపుత్రుండు గొసనయ
సెట్టి గొట్టియదొనం జెఱువు గుడియుం
గట్టించి పరివారగణసహితముగ సో
మేశ్వరదేవర సాశ్వతముగ[2]
నిలిపి తటాకంబు మలపించి వృత్తులు
మానులకును గుడిసానులకును
నట్టుపోజులకునుం బెట్టుచ హవిబలి[3]
యర్చనలకు మేలియమదునకును
దేవభోగముగను దేవర కాచంద్ర
తారకముగం జెఱువు నూరు నిచ్చె. ౧

క. శ్రీవైశ్యవంశవర్ధనుం
డీవసుమతిం గొసనిసెట్టి యీశ్వరునకు గౌ
రీవరునకు సోమేశ్వర
దేవర కొప్పంగ నఖండదీపము నిలిపెను. ౨

---

1. శేఖరుం- అని చదువవలయును.
2. శాశ్వతముగ- ,,
3. బెట్టిహవిర్బలి- అని యుండనోపు,

క. పురగిరిదిక్తతిశకవ
త్సరములం బుణ్యాతిథి విషువుసంక్రమమున ని
ద్ధర గొసనయసెట్టి సుధా
కరమాళికి నిలిపె నావగంబము ప్రీతిని. 3

(ఈపద్యము పిదపఁ బైయర్థమే విపులముగా గద్యరూపమున వ్రాయఁబడియున్నది.)

34.

శ. స. ౧౦౭౩.

(ఈశాసనము గుంటూరుమండలములో బాపట్లగ్రామమందు శ్రీభావనారాయణస్వామి గుడిగోడమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 132.)

క. (శ్రీ)రమణు(ం)డత్రిజ[1](పికసహ
కారు)ండు వొఅండూరివిభుండు గశ్యపగోత్రో
ద్ధారు(ం)డనం బరగె నిల సర
సీరుహసంభవకులుం(డు) శివదేవు(ం)డనను. ౧

క. (ఆ)తనికిం బుణ్యమూర్తిజకి
నాతతగుణనిధికి గుండమాంబకు ధర్మో
పేతుండు సత్యనిత్యని
కేతనుం(డై) పుట్టె మంత్రికేత(ం)డు వేర్మిజని. ౨

చ. అతనికి(ం) బ్రీతు(ం)డై ముద్దమాంబకు[2](ం)బుట్టెనమాత్యవిద్ధ(ం)డూ
ర్జితతనయశాలి యాతనికి సింధురగామిని దోనమాంబకును

---

1. డత్థిజ- అని యుండవలయును.

2. ముమవమాంబకు- అని యుండవలయును. చూ. శా. 27

హితమితభాషి గేత(ం) డుదియించ్చె[3] సమస్తజనానురాగు(ం) డై
శతమఖభోగి వాని అనుజన్ముండు[4] విద్దనమల్ల(ం) డున్నతిని. 3

స్వస్తి శ్రీశకవర్షములు ౧౦౭౩ గు నేంటి ఉత్తరాయన సంక్రాంతినిమిత్తమున శ్రీమన్మహామండలేశ్వర త్రిభువనమల్లదేవ పౌత్రపి(చోడ)మహారాజుల(రాజా)ధ్యక్షవిద్దనపెగ్గడకొడుకు మల్లయపెగ్గడ కమ్మనాంటిలోని ప్రేంపల్లి భావనారాయణదేవర కాచంద్రార్కము ఖండవర్తిదీపమునకుం బెట్టిన బిరుదుమాడలు (౧౨)-ఇత్యాది.

35.

శ. స. ౧౦౭౮.

(ఈశాసనము కృష్ణామండలములో అవనిగడ్డగ్రామమందు లక్ష్మీనారాయణ స్వామి యాలయములో నొకఱాతి స్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No. 945. See No. 943)

క. శ్రీరమణీయు రణవిజయ
శ్రీరమణీయు నిందుకుందసితవిపులయశ(ః)
శ్రీరమణీయు వరియించ్తురు
(గో)రి కులోత్తుంగచోడగొంకనరేంద్రుఁ. ౧

ఉ. ఆరయ నట్టిగొంక నిపునన్వయ భిత్త్యంన్ను వి(శ్వ)శాసన
శ్రీరమణీయమై తనరం జింతమనాయకు డుద్ధరించె గొ
ల్లారివిభుండు వంశమహిమోన్నతు లన్నియు నేర్పడం బ్రతీ
హారిపదార్థపూర్వముగ నారవితారకశాసనంబుగాఁ. ౨

క. అతనికి నగణ్యపుణ్యా
వ్రతయగుగుండమకుం బుట్టె వసుమతి వీర

3. డుదయించ్చె- అని చదువవలయును.

4. వానియనుజన్ముండు- ,,

ప్రతుండు పడిహారిముత్తన
హతశత్రుచయుండు నాయకాభరణుం డై. 3

చ. మురహరవిక్రముం డైన[1]ముత్తనకు న్నరలోకరంభ నాం
బరగిన మేడమాంబకు శుభస్థితిం బుట్టె మనుష్యలోకసుం
దరి యన నొప్పు నూంకమ లతాలలితాంగ్గి సుమధ్య మల్లికా
(పరిమ)లగన్ధి మత్తపికభాషిణి గోత్రపవి(త్ర)మై[2] మహిని. ౪

ఉ. శ్రీయుతపుణ్యకీర్తనలు సేకొని నూంకమ భక్తిం జోడనా
రాయణ దివ్యసన్నిధిం జిరస్థిరదీపము నిల్పె నాశకా
బ్దాయతి వేదశైలగగనాబ్జమితంబుగ ఫాల్గుణామల
శ్రీయువతీశసత్తిథిని జెల్వగ నారవితారకంబుగానూ. ౫

36.

శ. స. ౧౦౭౫.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు చెన్నకేశవస్వామిగుడిలో నొకఱాతిమీఁద చెక్కఁబడియున్నది. ఱాతిమొదటిభాగము గుడిగోడలోఁ జేరినందునఁ గొన్నియక్షరములు కనఁబడుటలేదు- South Indian Inscriptions Vol. VI. No. 634.)

సీ. ... ...
... ...

---

1. డయిన- అని చదువవలయును.

2. యై- ,,

మఱి తల్లి జడచోడమన్నతాలారవి
కులతిలకాంకయగు[1] తొండిళవియట్ల
యంధ్రాధిపతి విజయాదిత్యదేవండు
మహిమమెయిం[2]దన మేనమామ యట్ల
కరికాలకులరవి వరకామచోడధా
త్రీవిభు ... ...
... ...
... ... ప్రిద్ధినెసగినదియు
లలితలక్షణోపలక్షితశ్రీదేవి
కీర్త్తిమహిమ వొగడం గేవలంబె. ౧

క. చోడనిమఅందలు విజయుతు[3]
కోడలు కామక్షితీశకులసతి నిఖిలా
మ్రేడితచరిత్రం బ్రిపసతు
లీడే శ్రీదేవికిని మహీదేవి కిలను. ౨

.. ... వత్సరములు ౪ గు శ్రాహిని శకవర్షములు౧౦౭౫ గు నేంట్టి విషువుసంక్రాంత్తినిమిత్యమున- ఇత్యాది.

---

1. యగు అను నక్షరములు తీసివైచిన గణములు సరిపోవును.
2. మహిమమై- అని చదువవలయును,
3. విజయుని- అని యుండనోపు.

37.

శ. స. ౧౦౭౬.

(ఈశాసనము కృష్ణామండలములో అవనిగడ్డ గ్రామమందు లక్ష్మీనారాయణ స్వామి యాలయమునం దొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No. 943.)

క. శ్రీకమనియ్యుండు పుణ్య
శ్లోకుం (డ)ధఃకృతవిలాససురవిభుండు జితా
మిత్రానీకుండు[1] యశ
శ్రీకరుణ్డు[2] వెలనాంటి గొంకనృపసింహుం డిలను. ౧

ఉ. ధారుణి నట్టి గొంకవసుధావిభు నన్వయభృత్యుం డైనకొ
ల్లూరివిభుండు శౌర్య్యగుణమొప్పంగం జింతమనాయకుండు దే
జోర(మ)ణియ్యుం(డై) పడసె సుస్థిరలీల వెలుంగంగాం బ్రతీ
హారిపదా(ర్థ)మాద్యమున నారవితారకశాసనంబుగాన్. ౨

క. ఆతనికి వికసితాంభో
జాతానన గుండమకును జన్మించె జగ
త్ఖ్యాతుండు ముత్తమనాయకుం
డాతతతేజుండు నాయకాభరణుం డై. 3

చ. క(లి)యు(గ)శూద్రకుం డన జగంబున వీరగుణప్రసి(ద్ధుం)డై
వెలసినయట్టి ముత్తనకు ...మద(నా)ంగ్గి సుమధ్య పుణ్యదో
హాళి యననొప్పు(మే)డమకు నభ్యుదయంబుగం బుట్టె నంబుజో
(జ్వ)లదలలోలనేత్రి మదసామజయాన లతా(సుమ)ల్లికా
మిలితసుగన్ధి గొమ్మమన మేరు(వదాన్య) మహీతలంబునన్. ౪

---

1. జితానేకామిత్రుండు- అని చదువవలయును.
2. శ్రీకణ్డు- ,,

శకవర్షములు ౧౦౨౯ అగు నేంటి శ్రావణశుద్ధైకాదశి యు గురువారము(న) శ్రీధనదప్రోలిచోడనారాయణదేవరకుం బడిహారి ముత్తియనాయకుని కూ(ం)తురు కొమ్మమ దనకు ధర్మ్మవుగా(న)ఖం డదీపమునకుం బెట్టిన బిరుదుగద్యలు ౧(౯) వీనిం జేకొని కండ్ల బ్రహ్మ నకొష్ఠ (ముత్తయ) దనపుత్త్రానుపౌత్త్రికము నిత్యమానెండు నెయి ఆచంద్రార్కము నడపంగలవాండు॥

38.

శ. స. ౧౦౨౯.

(ఈశాసనము కృష్ణామండలములో పెదకళ్ళేపల్లిగ్రామమందు శ్రీ నాగేశ్వర స్వామిగుడిలో నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. VI. No. 88)

స్వస్తి.

సీ. శ్రీసోమవంశవిశేషకుణ్డగు బల్ల
భూపాత్మజుణ్డు దిలీపనిభుణ్డు
చాలుక్యభీమభూపాలు ణ్డన్నరపతి
కబ్బలదేవికి నగ్రసుతుణ్డు
బల్లాధినాథుణ్డు భరథ[1]భగీరథ
ప్రస్తుతచారిత్రం బరగుచున్న
యాతనివల్లభి సీతాసమాన సో
మలదేవి సుభ[2](గు)ణలలిత కడలు

---

1. భరత- అని చదువవలయును.
2. శుభ- ,,

పల్లి నాగేస్వరునకు[3] దీపం బఖణ్డ
వర్తిఁ యాచంద్రతారకవర్తిఁ గాంగ
నిలిపె రసగిరివ్యోమేందువిలసితంబు
లైశకాబ్దంబు లుర్వ్వీశ నభిమతముగ. ౧

39.

శ. స. ౧౧౦౬.

(ఈశాసనము కృష్ణామండలములో పెద్దకళ్లేపల్లి గ్రామమం దున్న శ్రీనాగేశ్వరస్వామిగుడిలో నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 87.)

స్వస్తిశ్రీ॥

ఉ. బల్లనరేంద్రువల్లభి (శు)భస్థితిం గామపరాణి శ్రీకడ
(ల్పల్లిభు)జంగమేశునకు భక్తి న(ఖం)డితదీప మాశశాం
కోల్లసితా(భ) మై వెలుంగుచుండంగ నిలిపె[1]ర(సా)ద్రిఖేందులను
సల్లలితంబుగాంగ ... ... శారదములు ధరణీతల(ంబు)నను. ౧

40.

శ. స. ౧౧౮౦.

(ఈపద్యములు గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు శంకరేశ్వరస్వామి యాలయమునం దొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నవి. వీనికి ముందు కొంత వచనభాగము కలదు. South Indian Inscriptions Vol. VI. No. 625.)

క. శ్రీరమణుం డక్కసూరిచ
కోరసుధాకరుండు హారితగోత్రుండు గులని

3. నాగేశ్వరునకు- అనిచదువవలయును.
1. నిల్పె- ,,

స్తారుండు వాముదిండి[1] విభుండు
సారగుణుండు పుట్టె నయితశౌరి ధరిత్రిని. ౧

క. ఆతనికిం బుణ్యాధన్యున
కాతతగుణమణికి మేడమాంబకు ధర్మో
పేతుండు వారిజభవసం
జాతకులోత్తముండు పుట్టెం జామెన యనంగాను. ౨

క. సితకీర్తి సామిరాజున
కతులితచారిత్ర గుండమాంబకు లక్ష్మీ
పతిసముండు పుణ్యచరితుండు
ధృతిసురగిరినిభుండు బ్రహ్మదేవుండు పుట్టెను. ౩

క. మతిగురుం డా బ్రహ్మన శ్రీ
యుతుం డనఘుండు భూసురాన్వయోత్తముండు దయా
న్వితుండై ధర్మార్వు... ...
మతిప్రీయ వేదవిహితమార్గంబు ధాత్రిని. ౪

సీ. అంబరవసువియద్రాత్రాంశుమితశక
ధాత్రిపాబ్దములు[2] బహుధాన్యవర్ష
వైశాఖసితపక్షవారిజోదరతిథి
గురువాసరమున నగుపర్వగాంగ
గడుభక్తి విషువసంక్రాంతిం గొట్టియదాన
శంకరునకు భూశంకరునకుం
బరమధర్మాత్ముండు బ్రహ్మదేవుండు దన
తల్లిదండ్రులకును దాతలకును

---

1. ఇచ్చట నొకమాత్ర యధికమైనది-వాద్దిండి-అని చదువదగును.
2. ఇచ్చట నొకమాత్ర యధికమైనది. లువర్ణము వదలి పలుకవలయును.

బేర్మిఁ దోడం గరము ధర్మ్మఁవుగాంగ న
ఖండదీప మఖిలమండనముగ
నిలిపె వంశమెల్ల వెలుగంగ నాచంద్ర
తారకంబుగాంగ ధాత్రిమింద.* ౫

41.

శ. స. ౧౦౮౦.

(ఈశాసనము గుంటూరుమండలములో అమరావతిగ్రామమందు అమరేశ్వర స్వామియాలయమునం దుత్తరద్వారమునొద్ద నున్నచిన్నమండపములో నొక స్తంభము మీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. Nos. 233, 234 and 235.)

శా. (శ్రీ)కాంతానిలయంబు శిష్టజనతాసేవ్యంబు శాలీవనా
నీకస్వాంతజలాశయోన్నతలసన్నీరేజశోభాన్వితం
బాకీర్ణ్ణద్విజసంఘసంబు రమణియ్య[1] స్థానమై కన్నులో
నాకాధీశపురంబుకంటె నిది మేలునా నొప్పు రాయూరిలను. ౧

ఉ. రాజితకీర్త్తి ల్లిట యకరంబునం[2] గమ్మకులోద్భవులు భర
ద్వాజమునీంద్రగోత్రజులు వలువురు[3] వారలలోన సద్గుణ
భ్రాజితకీర్త్తి గంటెన ప్రభావసమన్వితుం డుద్భవించెం దే
జోజయశాలి సూంద్రితవచోనిధి బంధుజనాశ్రయుం డనన్తు. ౨

క. కందం॥ సాధులకం గప్పఁ డనను
సాధుజనానంగకరుండు సననతనికి నం
భోధిగభీరుం డన నా
రాధితశంకరుండు దేవరా జుదియించ్చెను.[4] 3

* మింద = మీఁద.

1. రమణీయా - అని చదువవలయును.

2. అకరమన - కరరహితమైన యగ్రహారమా?

3. వల్వురు- అని చదువవలయును.

4. రాజుదయించ్చెను- ,,

ఉ. ప్రిత్తం॥ వానికి జన్నమాంబకును వంశకరుం డుదయించె[5] బ్రహ్మతే
జోనిధిబాంధవాబ్జవనశూర్యుండు[6] గొమ్మయపూర్ణచంద్రబిం
బానన సర్వలక్షణగుణాన్విత సూరమ(ం బె)ండ్లి యయ్యె సం
తానవివృద్ధిపొంటె నుచితస్థితిం జారుచరిత్ర నిల్వంగాను. ౪

చ. జననుతకీర్తి గొమ్మయకు సామజగామిని సూరమాంబకును
మనుచరితుండు సత్పురుషమాన్యుండు భూసురవంశశేఖరుం
డన నుదయించెం[7] బెన్నయ గుణాగ్రణి వారిజపత్రలోలలో
చన యగుప్రోలమాంబ విలసన్మతిం బెండ్లి[8] యయ్యెం బ్రీతితోను.

ఉ. లాలితసర్వలక్షణవిలాససమృద్ధికి నాస్పదంబు నాం
జాలి పతివ్రతావిమలచారుచరిత్రకు నాలవాలమై
శీలమునను సమానమగు శీతకు[9] ధాత్రికి నద్రిజాతకుం
బ్రోలమ నన్యకామినులు వోలుదురే గుణగౌరవంబునను. ౬

ఉ. ప్రీతివిశుద్ధసత్త్వ న్గాగుపెన్నయకును దలితాంబుజాస్య భూ
జాతసమాన ప్రోలమకు సత్కవిసజ్జనబంధుమిత్రసం
ఘాత(సు)పోషకల్పతరుకల్పు న్గానం బ్రభవించ్చె నెల్లన్గ
ద్యోతసరత్స[10]మాగమవిధుద్యుతి సర్వజనానురాగు న్గై. ౭

మ. పదుమూర్ద్ద్రేణ్ణ[11] నా మాత్యపదవిం బ్రాపించ్చి తత్సంప్పదా
స్పదున్గై సత్కవిబంధుమిత్రజనసంపత్కారి య్గై సాధుస
మ్మదశుద్ధప్రతిభాప్రపంచ్చితలసన్మార్గస్థితిని సంతతా
భ్యుదయున్గై విలసిల్లె నెల్లన్గ జగత్పూర్ణచ్ఛకీర్తిచ్ఛవిని. ౮

---

5. కరుం డుదయించె- అని చదువవలయును.
6. సూర్యుండు- ,,
7. నుదయించెం- ,,
8. బెండిలి- ,,
9. సీతకు- అని చదువవలయును.
10. శరత్స- ,,
11. పదుమూర్ద్ధేణ్డల- ,,

ఉ. మానితసచ్చరిత్ర(కు)పమాన మమానుషమానవంబు సం
త్తానకతుల్య మర్థిజనతాప్రణుతాభిమతార్థ మిూగి మెయి[12]
మానవనాథమాన్యతకు మన్న్యపమంత్రి సమానుఁ డొంచ్చు ల
క్ష్మీనిధి నెల్లనిని విబుధమిత్రు నుతింత్తురు సత్కవీశ్వరులు. ౯

ఉ. మన్న్యపవైభవు ణ్డభిగమశ్రుతిచోదిత ధర్మవర్తి సౌ
జన్యనిధాను ణ్డర్థిజలజాతహితప్రియనందనుణ్డు వా
గ్జన్యవిశేషనిష్టపదసత్యయుధిష్ఠిరుణ్డై వెలింగ్గె భూ
మన్న్యకులోత్తము ణ్డతిసమగ్రత నెల్లణ్డు ధన్యు ణ్డున్నతిని. ౧౦

ఉ. పాలితధర్మమార్గు ణ్డనుపాలితసత్యవచోవిలాసు ణ్డు
త్క్షాలితపాపకల్మషనికాయ విశుద్ధపవిత్రగోత్రు ణ్డా
న్మేలిత సర్వశాస్త్రమతి మిత్రజనాంబుజమిత్రమూర్తి ది
గ్గాలితకీర్తి నిశ్చలితలక్ష్మిసమన్వితు ణ్డెల్ల ణ్డుర్వరను. ౧౧

శ్రీయమ రేశ్వరదేవర శ్రీపాదారాధకుణ్డైనన ల్లపాచార్య్య నిలిఖితము

(ఆ స్తంభముమిూఁదనే వే ఱొకప్రక్కను)

చ. క్రితకనియోగలబ్ధ మగు కేవలలక్ష్మికి నీ్వంగి గర్వప
ర్వతశిఖరాధిరూఢు లగువారల నవ్వ ననింద్యమూర్తి ని
ర్గతకలికాలకల్మషుండు గావున నెల్లంతు ని(ర్మళాతిని)
శ్చితమితవాణి గావున విశుద్ధయశోనిధి (దా)న కావునను.[13] ౧౨

సీ. సకంద్రి పావనీపాల[14] నికర మంబరగజ
వియదిందుసంఖ్యం దద్విషువదమల
సంక్రాన్తివేల నిశ్చలభక్తితో దీప
(మా)చంద్రతారార్కమై వెలుంగ్గ

12. మై- అనిచదువవలయును.

13. ఈపాదమందు యతి తప్పినది.

14. శకనృపవత్సర-అనియుండవలయును.

నెత్రించ్చెం బరమేశు నిందుశేఖరుం డమ
రేశ్వరదేవర కిల ప్రా(ఘూ?) ప
కొలము ప్రీతితోడ నివేద్య మిన(ని
ఘూ?) ని (చిమూ?) నులకర్త్థ మిచ్చె[15]
సరసిజాసనవంశశేఖరుండు పురుష
కారగుప్తుండు వంశవిస్తారకుండు
గరణయెల్లండు సుచరితాభరణుఁ డిటు
భాసురంబుగా ధర్మువు సేసి వెలసె. ౧౩

(పై శాసనపుఁ బంక్తులనడుమ నీక్రిందిపద్యము చెక్కఁబడియున్నది. ఇటీవల చెక్కఁబడినట్లు కనఁబడుచున్నది.)

ఉ. దిట్టకవిప్రసిద్ధిగల తిప్పనసత్కవి సార్వభౌముం డా
యెట్టనినం[16] గవిత్వమున నెవ్వరు వానికి నీడుగామిం దాం
గట్టినగోచి దక్క నొకకాని యు డాంప్పక యర్త్రి[17] కోటికిం
బెట్టుట బాపురే బిరుదువెట్టిన వానిక చెల్లు నుర్వరను. ౧౪

15. ఈపాద మనన్వయముగానున్నది.

16. నెట్టనిన- అని చదువవలయును.

17. యర్థి- ,,

42.

శ. స. ౧౦౮౦ (ప్రాంతము.)

(ఇది గుంటూరుమండలములో సిరిపురముగ్రామమందు రామేశ్వరాలయమున నొకరాతిమీఁద నున్నశాసనము చివరభాగము. శాసనకాలమును దెలుపు మొదటి భాగము పోయినది. Government Epigraphist's Collection No. 49 of 1909.)

చ. ఇల వెలనాంటిచోడినృపు నిచ్చినదత్తము దీని కన్యథా
దలంచినదుర్వినీతుండు మ(దం)బ్బఱి దుర్దశం జెంద్రి వంద్రియా
కులుండై[1] కాలుప్రోలు సొరం గొట్టిన విడ్మఱి గాన కంద్ర తా
నెలకొని రౌరవాంబుధి మునింగ్రి యడంగ్రు ననేకకాలములు. ౧

చ. చెఱువులు నూఱు వన్నస లచింత్యము సత్రము లగ్రహారములు
గుఱుకొని లక్షగంగు లొకకోటిశివాలయములు సహస్రకం
బఱువదివేలు వావులు సతాధ్వరములు[2] వదివేలు బ్రహ్మముం
జెఱిచిన(య)ంతవాతకము సిద్ధము దీనికి హింససేసినన్. ౨

క. తనదత్తమన్యదత్తం
బనంజనము స్వదత్త మెట్లట్ల[3] రక్షిం
పనియతం డఱువదివేలేం
డ్లనవరత మమేధ్యక్రిమి[4]యై జనియించ్చును. ౩

---

1. కులుండయి- అని చదువవలయును.
2. బావులు శతాధ్వరములు- ,,
3. మెట్టులట్టుల- ,,
4. మమేధ్యముక్రిమి- అని చదువనొప్పు.

43.

శ. స. ౧౦౮౧.

(ఇది గుంటూరుమండలములో కంచెఱ్ల(గ్రామమందు భీమేశ్వరాలయమునం దలి జాతి స్తంభముమీఁది శాసనము.)

క. శ్రీయువతీప్రియు నాభీ
తోయజమునఁ బుట్టె బ్రహ్మ దురితేతరుఁ డా
తోయజభవునకు శాలం
కాయన(ఋషి) వుట్టె ధర్మ్మకర్మ్మఠుఁ డ(నంగా)ను. ౧

సీ. తద్గోత్రమునఁ బుట్టె ధన్యుండు వెగ్గడ
దే(చి)దేచికిఁ బురంధ్రీలలామ
కామవాంబకుఁ బుట్టెఁ గాంతియుక్తుండు గోఁ
కండతనికినాచమ కతిముదమునఁ
బుట్టె మేడండు జగత్పూజ్యుఁ డాతనికి దా
మవకు జన్మించ్చిరి మహితకీర్త్తి
ధనుండు నల్లండు గోంక్కండును దే(చి)యును వీరి
లోన నల్లయ బుధలోకనుతుండు
చోడకన్నరవిభుచేత సూర్య్యవంశ
వర్య్యుచే మంత్రిపదవియు వసుమతీశ
చిహ్నములుఁ బెక్కు వ్రిత్తులుఁ జిరతరముగఁ
బడసి పురుషార్త్థ[1] గౌరవప్ర(పు)డుం డగుచు[2]. ౨

చ. ఒఱపగు శాకహాయనము లుర్వ్వి గజాంబరచంద్రసంఖ్యగా
వఱలిన కన్యసంక్రమణవాసరనాథుదినంబునందుఁ గ(ం)

---

1. పురుషార్థ- అని చదువఁగలయును.
2. ప్రాభుండగుచు- ,,

(చె)ఱ్వుల[3] భీమనాథునకుం జెలువుగ[4] నిల్పె నఖండదీపకం
బె(ఱుకు)వమంత్రి నల్లఁడు ది(నే)శసుధాకరకతారకంబుగాను. 3

స్వస్తిశక[5]వర్షంబులు ౧౦౮౧ గు నేంటి కన్యసంక్రాంతినిమిత్తమున శ్రీమన్మహామండలేశ్వర కన్నరదేవచోడ(మ)హారాజుల పెగ్గడ నల్లపెగ్గడ కంచెఱ్వులభీమేశ్వర దేవరకు నఖండదీపమునకు నిచ్చిన మొదవులు పండ్రెండు వీనిం బయింబెట్టుకొని యొడయరి యాచంద్రతారకముగాం దనపుత్రానుపవుత్రికమున[6] నిత్యమూనెండు నెయి వోయంగ్గలవారు.

44.

శ. స. ౧౦౮౨.

(ఈశాసనము గుంటూరుమండలములో బాపట్లగ్రామమందు శ్రీభావనారాయణస్వామిగుడి గోడమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. VI. No. 181.)

క. అనుపమ మగుబండారము
 ననఘుం బగు సన్ధివిగ్రహి...... బె
 క్కు నియోగ)ంబులుం దేజము
 గానకొని వడసిన యమాత్యకొమ్మండు ప్రీతిని. ౧

చ. కరగజకేందు[1]సంఖ్య శకకాలము వొల్పుగ భావపట్ట(దే
 వరని) నఖండదీప మతిభాసురలీల వెలుంగ్గ నిల్పె వి
 స్తరమతిం దల్లిదండ్రులకు ధర్మ్మువుగా శశితారకంబుగా
 గురుభుజుం డిద్ధవిక్రముండుం గొమ్మనపెగ్గడ ధన్యుం డున్నతిని. ౨

---

3. చెఱువుల- అని చదువవలయును.
4. జెలువుగ- ,,
5. శక- ,,
6. పౌత్రికమున- ,,
1. కేందు- ,,

45.

శ. స. ౧౦౮౨.

(ఈశాసనము గుంటూరుమండలములో బాపట్లగ్రామమందు శ్రీభావనారాయణస్వామిగుడి గోడమీఁద చెక్కఁబడియున్నది. ఇదియు 44 వ సంఖ్యశాసనమువంటిదే. South Indian Inscriptions Vol. VI. No 184.)

ఉ. శ్రీరమణీయ్య[1]వత్సుండు వశీకృతలోకుండు విప్రవంశని
స్తారణకారణుండు విలసద్గుణభూషణుం డిష్ట(జన)[2]ర
క్షారతుం డుత్తమోత్తముండు గౌశికగోత్రుండు గొమ్మశౌరి ధ
మ్మోఘారుచరిత్రుం డప్పెరువంగూరిపురీశుండు ధన్యుం డు(న్నతిని). ౧

ఉ. ఆవసుధామరేశ్వరున కన్వయరత్న(ము కొ)మ్మమాంబకును
భూవినుతుండు విప్రకులభూషణుం డుద్భవమయ్యె (గొంక) ధా
త్రీవిభుసంధివిగ్రహి(య)తిస్థిరచి(త్తుం డ) మాత్యరత్న మా
గోవిందన[3]వంశవర్ధనుండు గోత్రపవిత్రుండు ధాత్రుం డిత్రయుని. ౨

చ. గురునిభుం డయ్యమాత్యనిధి (గొ)ద్దనపెగ్గడ కంబుజాస్యయం
బుగహాదళాక్షి గేతమకుం బుత్రుండు గౌశికగోత్రుం డంబుజో
దరపదభక్తియుక్తుండు ప్రతాపద(నే)శుండు గొంకధారుణీ
శ్వరునకు సంధివిగ్రహి ప్రసన్నముఖుండు గొమ్మం డిమ్మహిని. 3

క. రమణీయ్య[illegible]ధనదపురవర
మనురంగ నిజరాజధాని యయ్యుండ్గంగ నక[4]
రము నెల్లూరును లోపుగం
గ్రమ మొనరంగ నేలె బాహుగర్వము వెలయను. ౪

---

1. రమణీయ- అని చదువవలయును.
2. (బంధు) అని యుండనోపు.
3. ఇచట ఛందోభంగమైనది. గోవిద అనికాని గోవన అనికాని యుండనోపు.
4. ఇక్కడ ఛందోభంగము గలిగినది- సరియైనపాఠము చింత్యము.

క. వననిధిపరివృత మాదిం గలఁ
యనఘశివాలయము లెన్ని......(కాం)
చనకలశంబులు వెట్టిన
యినవిభుం డగు గొంక్క ధారుణీశ్వరు చేతను. ౯

(అసంపూర్తి)

46.

శ. స. ౧౦౮౩.

(ఈ శాసనము గుంటూరుమండలములో నరసారావుపేటతాలూకా తిమ్మాపుర
గ్రామమున కుత్తరముగా నున్నజాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది.)

శ్లో. శ్రీజయలక్ష్మీ......ఃపరమణ్డలికాన్వయాబ్జదే...మధామః
వైభవజితమహేంద్రో(జ)యతికులోత్తుంగచోడగొంకన(రే)ంద్రః.

వ. ఇట్టి శ్రీ గొంకరాజుల కిష్టభృత్యుఁ డైన (స)రణయ నామావలి
యెట్టిదె. ౨

ఉ. శ్రీవిలసద్విలాసజి(త)జిష్ణునిచే నహిసీము క్రిష్ణచే
దేవసమానుచేత నరదేవశిఖామణిచేత ధాన్యవా
టీవరవృత్తిశాసనపటీయశి నాంటగి మేలు నాయక
శ్రీవిభుం డొప్పెం బోతయ వశీకృతసజ్జనలోకుం డై భువిని. ౩

క. జితకాశి దూబవాడకుం
బతి పోతయనాయకునకు భావజరాజ్యా
న్వితలక్ష్మి యుదయమయ్యెను
సుతను శ్రీవిజితరంభ సొక్కమ ధరణిని. ౪

---

౧. మహింగల- అని చదువవచ్చును.

చ. మితగుణశీలరూపములె[1] మేనక నూర్వశి రంభం బోలి సం
స్తుతి కెఱవట్టమై వెలయు సాక్షను శీలమునందు మానవీ
వితతి నధఃకరించి సుకవిద్విజబాన్ధవ(వంది)బృన్దస
మ్మతవిపులార్త్తదాన[2]మహిమం బ్రభదాల్చినధన్య వెంప్పునను.

క. ధర సనదమోలిపత్నీ
శ్వరదేవ(ర) నర్త్తకియ త్రివర్గ్గఫల(శ్రీ)
కర సాక్షమ మాహేశ్వర
పరివార(స్త్రీ)లలోనం బ్రస్తు(తిం) దనరెను. ౬

చ. సురవనితావిలాస య(గుసా)క్షమ కుద్భవమైరి దేవతా
వరము(నం జేసి) వీరభటవంశవిరాముణ్డు(కా)ముణ్డును మహీ
నరనుతశౌర్య్యమూర్త్తి సరనణ్డును గోకమహీశుదేవియై
పరగిన ల(క్ష్మి)దేవియనం బ్రస్తుతికెక్కిన కామదేవియును. ౭

క. నరనుతరాజకలాగమ
గురుణ్డు గులోత్తుంగ్గచోడగాంకధరిత్రీ
శ్వరుం డీశ్వరాంశ మగుటం
బరగిన(శ్రీ)కామిదేవి పార్వ్వతిం బోలును. ౮

క. కామాంబిక నిజాగ్రజుంగ
గామని పరభటవారని... నుస ... బుధచి[3]
న్తామణి నన్వయవనజన
భోమణి... ...ం దగు నభోమణితేజును. ౯

---

1. రూపముల- అని యుండనోపు.

2. విపులార్థదాన- అని చదువవలయును.

3. ఈపద్యము మొదటిరెండుపాదములకు సరియైనపాఠము దొరకలేదు.

క. అనిం గం(చె)ఱుల[4]కోటను
గణపతిసైన్యంబు నోడిచి ఘనుగొంకమహీ
(మనసిజు) మెచ్చిఁచ్చి సురాం
గ్గనలకుం గాముణ్డై[5] సనియె గాముణ్డు మహిమను. ౧౦

క. వీరుణ్డు సరనయచోడిను
హీరాజేంద్రుణ్డు మెచ్చ (నే?) ఊరి యనిని
శూ(రా?) రిం జెండరాయని
వారిధిసార నెగిచి వైరి(వర్గ)ముం జంప్పను. ౧౧

క. సరణయశౌ...మంత్రిపనయ
గురుణ్డు గు(లోత్తు)ంగ్గ(చోడ)గొంకధరిత్రీ
శ్వరుణ్డును......చ్చి యిచ్చెం
బరగిన జేవరము గొణ్డపడుమటింగోనను. ౧౨

క. పరగుశకాబ్దములు జక
త్రరివియదిందుమితినొ(న)రంగా నిస్మిగా వి
స్ఫురదుత్తరాయనం(బున)
గిరిపశ్చిమ జేవరమునం గీర్త్తనం దనరెను. ౧౩

మ. వరగోకేశ్వరనామధేయమున సర్వజ్ఞుం బ్రతిష్టించ్చి సు
స్థిరత న్నిత్యనివేద్యభూసురభు(జ)[6]ద్రిపార్థమై యొప్పంగా
శరణ్యీటం దటాకమును ధరయు శశ్వత్తైలయంత్రంబు నా
స్ఫురదిందుద్యుదిశాంబరామరకుభిదుర్భ్రతారకంబై చనను. ౧౪

వసంతతిలకము-(శ్రీ) రామరామం ద్రిపశేఖరవిష్ణుమూర్త్తి
వీరాగ్రగన్య భుజవిక్రమ పార్త్తివేంద్ర

---

4. చెఱ్ఱుల- అని చదువవలయును.

5. గాముణ్డయి- ,,

6. భువ ర్ణము తరువాతియక్షరము సందేహాస్పదము.

మారారియంఘ్రియుగమానసరాజహంస
కారుణ్య(దా)నసహకారమహీజరా(జ)[7] ౧౫

సీ. అత్రిపశ్చిమభూమియందు ప్రసిద్ధమై
జీవపోషన[8] సేయు జేవరంబు
భాండపభీ...... బడిగొలాజ్జానుప్రాలం
బెక్కుగయ్యము...... వేరుకొనినం
బతి మెచ్చి శాసన...... యుడు
నందుగోకేశ్వర దేవర నిలిపి
వరకా......నిలక్ష్మి వల్లభువల్లభి
గామి దేవుల పేర గట్టిచెఱువు[9]
మాన్యకు నిచ్చి ధర్మార్థాభివృద్ధిగాంగ[10]
దీ(ప)వర్తికిగాను వృత్తము సేసి
భూసురోత్తమవరులకు భూమిదాన
మిచ్చి నల్లిండ్లు నిలిపి తానిత్తవట్టు. ౧౬

... ...

సోదరీపతులదానంబు శాశ్వతముగ
...మముగాను వాత్రిమై ధర్మము
(దీనితరువాతిభాగము శిలమైనది.)

---

7. నాలుగుపాదములందును చివరియక్షరము దీర్ఘముగా నుచ్చరింపవలెను.
8. పోషణ యని కవిహృదయము కాని యీరూపము సాధువు కాదు.
9. రెండు, మూడు నాలుగు పాదములకు సరి యయిన పాఠము తెలియకున్నది.
10. ఈపాదమందు యతి తప్పినది.

47.

శ. స. ౧౦౮౫.

(ఈశాసనము గుంటూరుమండలములో నరసారావుపేటతాలూకా చేజెర్లగ్రామమందు శ్రీకపోతేశ్వరస్వామిగుడిలో నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. South Indian Inscriptions Vol. VI. No. 598.)

సీ. స్వస్తి శకాబ్దములు శరగజదిక్సంఖ్య
విదితసుభాను[1]సంవత్సరమున
పౌష్యమాసంబున బహులపంచాదశీ
నమరేంద్రగురువాసరమునం బరగి
యతిశయం బగునుత్తరాయనసంక్రాన్తి
నఖిలలోకేశ్వరుం డనంగనొప్పి
నాలుగువేలును నన్నూటనలువది
నాల్గులింగంబులనడుమ నెలసి
సిద్ధవంద్యుండైన చేంజెఱువులకపో
తేశ్వరునకు భక్తి శాశ్వతముగ
మనుమకులుండైన తాడూరిఘనుండు మార
మాంబకేతం డఖణ్డదీపంబు నిలిపె[2].

---

1. వరలుస్వభాను- అని యుండవలయును.
2. ఈయెత్తుగీతిలో మొదటివి రెండు నాటవెలఁదిపాదములు, చివరవి రెండును తేటగీతపాదములు.

48.

శ. స. ౧౦౮౭.

(ఇవి గుంటూరుమండలములో సత్తెనపల్లితాలూకాలోని సిరిపురగ్రామమందు మూలస్థానరామేశ్వరాలయములో నొకఱాతిమీఁది శాసనములోని పద్యములు. కొన్ని సంస్కృతపద్యములపిదప నీ తెనుఁగుపద్యము లున్నవి. నాయొద్ద నున్నప్రతిబింబపుఁగాగితము కొంచెము శిథిలమైనది- Government Epigraphist's Collection No. 49 of 1909.)

మ. సకలోర్వీజనరక్షణక్షము దశాశాపూర్ణకీర్తిలతా
ప్రకటుఁ ...... దుర్జయకులప్రాకారు సత్యవ్రతు
న్నకవీంద్రాసురభూజముఁ (బ)డిగులార్జును వీరరాజేంద్రచో
డకుమారుం బ్రణుతింపరే శుభటకంటీరు[1] న్నుదారుం బ్రభుఁ.

చ. ఇల వె(ల)నాంటిగొంక వసుధేశతనూ(భవు)ండైన ...భూ
తలపతి సోడపట్టి ...దంబునం(గ) భుజాబలంబు(నం)
(గొలను జ)యించ్చి యుద్ధు (రి)పుకుంజరు భీమనింజంపి ఆంధ్రభూ[2]
తలము వదాఱువేలు సతత .... లీలఁ. ౨

49.

శ. స. ౧౦౯౦.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామగ్రామమందు భీమేశ్వరాలయము గోడమీఁద చెక్కఁబడియున్నది. ఇది మిక్కిలి పెద్దపద్యశాసనము కాని, చాల భాగము ఖిలమై పోయినది- Suth Indian Inscriptions Vol. IV. No. 1039.)

ఉ. ... ... సత్త్రవీంద్రసం
తానము వైరివారిదసదాగతి బంధునిధానుం డన్వయాం

---

1. సుభటకంఠీరవుఁ- అని భావము కావచ్చును.
2. యాంధ్ర- అని చదువవలయును.

భోనిధిచంద్రముండు (న్రి)పపుంగవుండు......వీరల
శ్రీనిలయుండు వానీరుహ[1]మిత్రసుతేజుండు గ్రిడివారులను[2]. ౧

చ. గుణనిధి వానినందనుండు గొమ్మనిపాలుం డరాతిరాజవా
రణవరకుంజర[3]మ్రిగరాజు వివేకచతుర్ముఖుండు ధీ
మణి విహగేంద్రవిక్రముం డమానుషపౌరుషశాలి వంశభూ
షణుండుసుప్రిసన్నిధానుండునిశాకరతుల్యుండుగాని(నెంతయును).

ఉ. మండితకీర్తిలోలుండు రమాప్రియుం డాతనియగ్రపుత్రుం డా
ఖండలవైభవాస్పదుండు గండవిభుండు విరోధిబ...(వే)
దండకిశోరకేసరి వదాన్యదధీచి పరాంగనామనో
జుండు మురారివిక్రముండు శుద్ధచరిత్రుండు సన్నుతుం డిలను. 3

చ. తదవరజుం(డు న)ంబి[4]హిమధామయశోనిధి వైరిభూపనీ
రదపవనుండు బాంధవసురద్రుమ మబ్ధిగభీరుం డంగనా
మదనుండు వంశవర్ద్ధనుండు మ ...
... ... ౪

(చిట్టచివరిభాగము)

శకవర్షంబులు ౧౦౯౦ నేణ్టి రాజరాజసం.........రాయ
ణసంక్రాంతియు సోమవారమునాండు (శ్రీ)భీమేశ్వరమహాదేవరకు ఓం
గ్గే(ఉమార్గ్గ)మున త్రైలోక్యమల్ల.........జిక్క భీమరాజుధర్మ్మా
ర్థ్థముగాను పెట్టిన (అ)ఖండ్డవర్త్తిలోహదండ్డుదివియ యొక్కణ్టికి
కిలరమున బోలున(లు)వురుం బూ(ణ్ట)గాను మూ(ణ్డ)వు నడపున
కాంటబోలసూరె వసమునం బెట్టిన ఇనుపయెడ్లు ౧౧౧.........గోని
నిత్యపడి గొలావంగల త్రిభువనాంక్కుశ నేతిమాన(౧)- లిఖితం పెద్ద
నాచార్య్యేణ.

---

1. వారిరుహ-అని చదువవలయును.
2. గ్రిడి వోరులను- ,,
3. కుంజరాళి- అని చదువవయును.
4. నంబి యనునది రాజు పేరు.

50.

శ. వ. ౧౦౯౩.

(ఇది గుంటూరుమండలమందు సిరిపురములో రామేశ్వరాలయమం దున్న యొక ఱాతిమీఁది శాసనములోని భాగము- మిగిలిన భాగము చక్కఁగాఁ దెలియుట లేదు. Government Epigraphist's Collection No. 48 of 1909.)

మ. ... ... మం
బరమర్ద్ధార్ధిసురాపగాంబురజతప్రఖ్యాతకీర్త్తిఁ బ్రభం
గరమొప్పను సహకా(ర)వల్లభు(ని)పౌత్రు శ్రేష్టు గోంకక్షితీ
శ్వరసూనును వెలనాంటిచోడి(జ)నపునుసామాన్యమేపేర్కొ(ఁనను).

* * * * *

సీ. రామనిధివ్యోమరాజవత్సరములు
వర్త్తిల్లంగా ఖరవత్సరమునం
బరగిన(యట్టి యీ) గిరిపశ్చిమంబులోం
బూంట్లు[1] వంద్రెం డ(పూ)ర్వభా(తి)
శ్రీకరంబై యొప్పు సిరిపురంబున నుత్త
రాయణంబునయందు రమణతోడ
వజ్జలంగ్గ నెజియన వరతనూజుం డగు
బొల్లన బాలేందుభూషణునకు
పరమభక్తిం దాండిపాలగోత్రుణ్డు మ
నోజనిభుండు గడుమహోత్సవముగ
మణ్డితంబుగా నఖణ్డదీపము వెట్టె
వారిజాప్తచంద్రతారకముగ. ౨

1. బూండులు- అని చదువవలయును.

51.

శ. స. ౧౦౯౪.

(ఈశాసనము గుంటూరుమండలములో కొణిదెనగ్రామమందు శ్రీశంకరేశ్వర స్వామిగుడిలో నొకఱాతిమీఁద చెక్కఁబడియున్నది. ఈపద్యము చివరను "(స్వ)స్తిశ్రీ మత్త్రిభువనచక్రవర్తి శ్రీరా(జరా)జదేవర విజయరాజ్యసంవత్స(రం)బులు ౨౭ శాహి శకవర్షంబులు......" అని యున్నది. వర్షసంఖ్య ఖిలమైపోయినది. ద. శా. 6-168 సంఖ్యగలశాసనములో "స్వస్తి శ్రీమత్త్రిభువనచక్రవర్తి శ్రీరాజరాజదేవ(ర) విజయరాజ్యసంవత్సరంబులు ౧౧ ణ్డగు శాహి శకవర్షంబులు ౧౦౭౯ ది యగునేంటి ఫాల్గుణబహుళ యేకాదశియు శనివారము నాండు"—ఇత్యాదిగా నున్నది. దీనిని బట్టి రాజరాజదేవరరాజ్యము ౧౦౬౮ వ సంవత్సరమునఁ బ్రారంభమైనట్లు కనఁబడుచున్నది కావున నాతనిరాజ్యకాలములో ౨౭ వ సంవత్సరము ౧౦౯౪ శకసంవత్సర మగును. South Indian Inscriptions Vol. VI. No. 626.)

చ. ... ...
...త మగుచుండం (గ)...వరకాం(త్రి)దీపమా
యతిశరకాండ[1]శకాబ్దముల న్విలసిల్లుచుండం(గా)
నతిసయ[2]లీలతో విష్ణు(వున)ండ్డు వినిర్మలధర్మమూర్తియై.
(మొదటిపాదమును రెండవపాదములోఁ గొంతభాగమును ఖిలమై పోయినవి.)

1. శరకాండదిగ్మిత- అని యుండనోపు.
2. నతిశయలీల- అని యుండవలయును.

52.

శ. స. ౧౧౦౦ ప్రాంతము.

(ఈశాసనము గోలకొండదేశములో వెలిగందల యనుప్రాచీననామముగల కరీం నగరముపట్టణమునందు అవ్వల్ తాలూకాదారు (కలెక్టరు) కచ్చేరీలో నున్న యొకఱాతి మీఁద చెక్కఁబడియున్నది. అక్షరముల యాకారమును బట్టి ౧౨ వ శతాబ్దము లోనిదని తోఁచుచున్నది.)

స్రగ్ధర. శ్రీకాన్తాకాన్తుచే (నా)శ్రితవిబుధజనాశీస్స్థిర ప్రాజ్యరాజ్య
శ్రీకాన్తాకాన్తుచే విస్త్రృతనిజభుజనిస్త్రింశనీతాన్యరాజ
శ్రీకాన్తాకాన్తుచే దిక్క్షితిగగనసమాశ్లిష్టవిస్పష్టకీర్త్తి
శ్రీకాన్తాకాన్తుచే నూర్జ్జితరిపుమృగరాజీమృగారాతిచేతన్. ౧

చ. వృ॥ పరనరపాలమౌలిమణిభాసురదీప్తిలతావితాన వి
స్ఫురితపదాబ్జుచే నహితభూతలనాథవరూథినీసరో
వరమథన ప్ర(భూ)తమదవద్విరదాధిపుచే విరోధిభూ
ధరశిఖర ప్రభిన్నవిదిత త్రిదశేంద్రనిశాతహేతిచేన్. ౨

క. సురకరిపరిమృగపతి ... తి
సుర(స)తి(క)మలసరసిరుహా- ౩

(అసంపూర్ణము.)

53.

శ. స. ౧౧౧౦.

(ఈశాసనము దాక్షారామమునందు భీమేశ్వరాలయమం దున్నది. శాసనకాలము గలమొదటిభాగము ఖిలమైపోయినది. "శ్రీమన్మహామణ్డలిక దోరపనాయకుల ప్రధాని సోమనపెగ్గడ కొడ్కు దత్తెనపెగడ" శ.స. ౧౦౮౦ మున శ్రీభీమేశ్వరదేవర కఖండ వర్తిదీపము నిలిపినట్లు ౧౧౨౯ సంఖ్యగల శాసనమువలనఁ దెలియుచున్నది గానఁ బ్రస్తు

తశాసనకర్త యగుసోమనప్రెగ్గడ యాదత్తామాత్యునికొడు కని తలంచినచో నీశాసనకాలము ౧౧౧౦ (౧౦౭౯+౩౧) అని యూహింపవచ్చును. South Indian Inscriptions Vol. IV. No. 1180.)

శా. భారద్వాజపవిత్రగోత్రుఁడు జగత్ప్రఖ్యాతిగాం బెట్టెం భూ
(హారా)భుం డ్గొరగాండివల్లభుఁడు దత్తామాత్యసోముఁడు దా
క్షారామప్రముఖోల్లసత్ప్రకటపంచారామతీర్థంబులను
సారాఖండదశాస్తదీపకము లాచంద్రార్కతారంబుగాన్. ౧

ఉ. దానదధీచి సోముం డవదాతయశఃప్రసారుఁడు[1] పుత్రసం
తాన(స)మృద్ధుండై చెఱువ్[2]ధర్మవివాహము దేవగేహ(ము)
...వనము[3]సత్ప్రబంధము నిధాన మనంజనుచున్న సప్తసం
తానములుం బ్రసిద్ధముగ ధారుణిపై నిలిపెం గ్రమంబునన్. ౨

54.

శ. స. ౧౧౨౨.

(ఈశాసనము గుంటూరుమండలమునం దమరావతిగ్రామములో అమరేశ్వరుని యాలయమునకు వెలుపల తూర్పుదిక్కునం బాతియున్న యొకఱాతిపలకమీఁద నున్నది- South Indian Inscriptions Vol. VI. No. 216.)

—। మొదటివైపు ।—

ఉ. (శ్రీ)పరమేష్ఠిపాదసరసీరుహయుగ్మమునందు సంభవం
బై పరగెం జతుర్థకుల మందులంబుట్టిరి భూరికీర్తులు
(ద్దీపిత)ధర్మచిత్తు లినతేజు లనేకులు సద్గు(ణ)...ం
దీపుడమిం బ్రసిద్ధముగ నెఱ్ఱమనాయకుం డున్నతస్థితిన్. ౧

1. ప్రసరుఁడు- అని చదువునది.

2. చెఱువు ,,

3. ముద్యానము ,,

చ. ఘనుండు దుదియించ్చె[1] నాతనికిం గంజ్జదళేక్షణ రేకమాంబకుం
దనయులు వుట్టి రిద్ధగుణధాములు సోమన వెన్ననలు యశో
ధనులన నందు సోమయకుం దమ్ము ... ... పనాయకుండ్డు స
జ్జన(రవి)జన్మ డాతనికిం జం ... ... కసానికిన్. ౨

(దీనిపిదప నీవైపునఁ గొన్నిపంక్తు లున్నవి. అవి సీసపద్యభాగములుగాఁ దోఁచుచున్నవి. పాదవిభాగము చేయుటకుఁ గూడ నను కూలముగ లేవు గావున విడువంబడినవి. ఎఱ్ఱమనాయకుం డొకానొక పూండిలో తటాకము త్రవ్వించిన ట్లున్నది.)

—। రెండవవైపు ।—

క. కరనయనశశిధరత్రి
పరిగణనం బొంది శకనృపాలాబ్దంబు
ల్వరగంగ నక్షతదియయు
ధరణీసుతదినమునందు దాత్పయ్యర్నముతోను. ౩

స్వస్తి శ్రీయుతు గొట్టిపత్తి ఎఱ్ఱమనాయకుండు శకవర్షములు ౧౧౨౨ గు నేంటి వైశాఖశుక్ల త్రితియ్య భౌమవారమునాండు దనతల్లి (తరువాతిభాగము ఖిలమైనది.)

55.

శ. స. ౧౧౨౩.

(ఈశాసనము గుంటూరుమండలమందు అమరావతీగ్రామమందు అమరేశ్వరస్వామియాలయము వెలుపల తూర్పుదిక్కున పాఁతియున్న యొకజాతిపలకమీఁద నున్నది- South Indian Inscriptions Vol. VI. No. 215.)

శా. శ్రీరమ్యంబగు వారిజాసన ... ... షట్కర్మార్థ
మ్మార్గారంభుం డిల నప్పనా ... ..ద్యన్మూర్తిగా వానికిం

1. దుఁదయించె- అని చదువవలయును.

దారాకల్పవధూ...... గువిద్వాసానికిం బుత్రకుం
డారంగా......ట్టెబుధు లత్యంత్తంబు వన్నింపంగాఁ. ౧

చ. గుణ(నిధి స)జ్జనప్రభుండు గొంటెనపెద్దికి సత్పతివ్రతా
(మణియ)గు మాంకమాంబికకు మానుషపౌరుషగౌరవ ద్వి(జా
గ్రణి) నిజభక్తితోషితవిరాజితచంద్రధరుండు సత్య(భా
ష)ణుం డుదయించె నూర్జితలసన్మతి యప్పనపెద్ది యిద్ధ(రన్)౨

శా. ప్రస్తుత్యంబుగ నిట్లు దా నుదయమ[1]భాస్వద్దశా...ండై
స్వస్తిశ్రీవిభుం గేతభూవిభు నిజస్వామిని సదాసు......
తస్తోత్రశ్రవణీయ్యం[2]జేయుచును మిత్రశ్రేణి రక్షించుచో
న(స్తోకు)ండై యప్పదేవండు సముద్యత్కీర్తిఁ వర్వెన్ మహిని.

క. విద్వత్సభం (జె)ప్పందగును
సద్విజు రాయూరిపూర్వశాసను శ్రీభా
రద్వా(జ)గోత్రు శివుచర
ణద్వయపూజితుని నప్పనం బ్రథిత(య)శున్. ౪

చ. అమలశకాబ్దములు గరసహస్రకరక్షితిసంఖ్య(గా)ంగం బౌ
ష్యము సితపక్షశైవతిథి నారు దినంబున నుత్తరాయనం
బమరిన సంక్రమాణమున నప్పన వెట్టె నఖండదీప ము
త్తముం డమరేశుమ్రోల శశితారక మొప్పి వెలుంగుచుండంగాఁ.

---

1. మై- అని చదువవలయును.
2. శ్రవణీయుం- ,,

56.

శ. స. ౧౧౩౧.

(ఈశాసనము గుంటూరుమండలమందు సత్తెనపల్లి తాలూకాలో వేల్పూరి గ్రామమందు శ్రీరామలింగేశ్వరస్వామియాలయము వెలుపలిమండపములో నొకస్తంభముమీఁద చెక్కఁబడియున్నది- Government Epigraphist's list No 554 of 1925)

చ. శకసమములు మహీగుణవృషధ్వజసంఖ్యగం జైత్రకృష్ణప
క్షకతిథిం జంద్రజాహనజసంక్రమణంబున వేల్పునూరితే
నికి వరరామనామునకు నెమ్మిం బ్రదీపము గేతవల్లభో
త్సుకమతిం బెట్టె దాం గసది సూరమదేవు లఖండ్డ మున్నతిని.

శ్రీమన్మహామండలేశ్వర కోటకేతరాజులు భోగస్త్రీ కసది సూరమదేవులు శకవర్షంబులు ౧౧౩౧ ణ్ణగు నేంట్టి చైత్ర బ౨ బుధవారమున విషువుసంక్రాంతియందు దమతల్లి యమరసానికి ధర్మార్థముగా వేల్పు- (అసంపూర్తి.)

57.

శ. స. ౧౧౮౦ ప్రాంతము.

(ఇది కృష్ణామండలము నందిగామతాలూకాలోని మోగల్లుగ్రామమందు వేణుగోపాలస్వామిగుడియెదుట నున్నరాతిమీఁది శాసనభాగము. శాసనసంవత్సరమున్న భాగము ఖిలమైపోయినది. కాని గద్యభాగములో నీదానము కాకతీయగణపతిదేవుని పుణ్యమునిమిత్తము చేయఁబడిన ట్లున్నది. కావున, శాసనము శ. స. ౧౧౮౦ ప్రాంతమునాఁటి దనవచ్చును- Government Epigraphist's Collection Nos. 265-67 of 1924.)

శా. శ్రీమంతుం డగుబచ్చునామయం బ్రభాశ్రీరమ్యు శ్రీరాముండే
జోమిత్రుం డగునన్నపోతి దయంగాచుం గాత నిత్యంబు సు
త్రామారాధితపాదపంకజసముద్యత్సుందరుం డైనశ్రీ
భోమాధీశుం డభీష్టసత్ఫలము లొప్పం బ్రీతితో నిచ్చుచుః. ౧

దీనితరువాత సీసపద్య మున్నది, గాని, ఖిలమైనది. దానియంత మందలి యెత్తుగీతి—

ప్రస్తుతంబుగా విలిచి గోపాలదేవు
నను హితముగ నాచంద్రతారకముగాఁగ
దేవభోగంబుగా నిచ్చె ధీరనుతుండు
బచ్చుసూర్య్యుండు సుజనైకబాంధవుండు. ౨

58.

శ. స. ౧౧౪౬.

(ఈశాసనము గుంటూరుమండలములో కోణిదెన గ్రామమందు శంకరేశ్వరస్వామి యాలయములో నొకశాలికంబముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. VI. No 628)

శా. శ్రీమత్కౌస్తుభరత్నభూషణరుచిశ్రీరమ్యవక్షస్థలుం
డామందారలతాంత్తదామనవదివ్యామోదపాదాబ్జజా
తామేయామరసింధువారిక్రితపూతాసేష[1]లోకుండు నాం
గా ముల్లోకపిభుండు సక్రి గలం డైక్యవ్యాప్తి దా నాన్యుండై.

ఉ. ఆతరిదాల్పునాభిదలితాబ్జమునం దుదయించె బ్రహ్మ సం
ప్రీతిగ నావిరించికి మరీచి జనించె మరీచి కన్వయ
ఖ్యాతుండుపుట్టెం గస్యపుండు[2] గస్యపుం[2] డనుమునికుద్భవించెలో
కాతతరమ్యమూర్తిఁగమలాప్తుండుసూర్య్యుండువంశకర్తయై.

మ. ఘనుఁడాసూర్య్యునకన్వయాదిజుండనంగ్గారాజధర్మ్మంబతా(౧)
దనువై శాశ్వతరాజయోగమున నొంద్దం బుట్టె వైవశ్వతుం[3]

1. శేష- అని యుండవలయును.
2. గశ్యపుండు- ,,
3. వైవస్వతుం- ,,

ఁడనఘుం డాతని కుద్భవించె మను వృద్యద్వేదశాస్త్రార్థతా
త్వనిజాచారసమస్తధర్మనయశాస్త్రప్రౌఢి కాచార్యుఁడై. 3

గద్య. ఇట్టి మనువంశంబున నిక్ష్వాకు పుట్టె నిక్ష్వాకువంశంబునం గకుత్స్థుండు పుట్టె నాతనికిం బృథివి దనపేరం జేసినం బృథుండు[4] పుట్టెం బృథువంశంబున మాంధాతృండు పుట్టె మాంధాతవంశంబునం బురుకుత్సుండు పుట్టెం బురుకుత్సువంశంబున సాగరంబు దనపేరం జేసిన సగరుండు పుట్టె సగరవంశంబున దిలీపుండు పుట్టె దిలీపవంశంబున భాగీరథి దనపేరు గాం దెచ్చిన భగీరథుండు పుట్టె భగీరథవంశంబున నతీతానాగతవంశకర్త యైనరఘువు పుట్టె రఘువంశంబున నారాయణావతారుండైన శ్రీరాముండు పుట్టె శ్రీరామవంశంబున నలుచక్రవర్తి[5] పుట్టె నలునికిం బుండరీకుండు పుట్టె పుండరీకవంశానుక్రమంబున నాదిరాజులకంటెం బ్రసిద్ధుండై కరికాలచోడచక్రవర్తి పుట్టి భానువంశంబు గరికాలవంశంబునాం బేరుకొని చతుస్సాగరపరియంత[6] మహీచక్రంబు నిర్వక్రంబుగా వాలివాతం బాలించి-

క. కరికాలచోడవరపతి
వరగంగ నిజలాంఛనములు బలువిడి హిమవ
ద్గిరితటముల సేతుమహీ
ధరతటముల నిలిపెం జక్రధరతుల్యుం డై. ౪

క. కావేరిదరులు గట్టంగ
వేవేపల్లవుండు దనదు వెట్టికి రామిని[7]
దావాని నుదిటికను వోం
గావడిం గరికాలవిభుండు గాలం దుడిచెను. ౫

---

4. జేసినప్రిథుండు- అని యుండవలయును.
5. నలచక్రవర్తి ,,
6. పర్యంత అని యుండవలయును.
7. రామిక- ,,

క. ఇనుపాదము లర్చింపంగం
జనుచో(ం)జని అర్ఘ్యమంత్రజలపాత్రలు దా
వినువీది నాంగం బంచ్చెను
ఘనముగం దనయాన వొడిచి కరికాలుం డిలను. ౬

క. అట్టి కరికాలన్రిపతికిం
బుట్టెను మహిమానచోడు భువినతనికిం దాం
బుట్టిరి గరికాలుండు సిరి
కట్ట ననుంగులుం దొండమా(నఘు)నదశవర్ష్మలు. ౭

క. ఆకరికాలనరేంద్ర
ప్రాకటవంశమునం బుట్టె భాస్కరకులర
త్నాకరచంద్రుండు రిపున్రిప
భీకరుం డధికుండు చోడబిజ్జన బిరుదై. ౮

క. వాడిగ బిజ్జన దనురెం
డాడినభూపతుల శిరము లసిముఖమునం జెం
డాడుచుం గయ్యము లిరువది
ఏడెన్నంగం బొడిచె జయమహీవల్లభుం డై. ౯

క. బల్లహుతో ఘనబిజ్జన
వ్రల్లాటమున[8]వచ్చుపాముం బట్టినం గని యా
బల్లహుం డిచ్చె గుణాంగ్కము
గొల్లభిగొని జనులు గండ్డగోపాలుం డనను. ౧౦

క. దండ్డి (జగ)దొబ్బగండ్డండు
గండ్డరగండ్డండు వీరఖణి బిజ్జన యు

8. వ్రల్లటమున- అని యుండవలయును,

ద్దండ్డుండు దాం బదుముప్వ్వర
గండ్డం డనుధార నిలిపెం గటకములోనను. ౧౧

చ. త్రి॥ బిరుదనం జన్నయా తెలుంగుబిజ్జనమనుమండు[9]మల్లిదేవం డ
చ్చెరు వగుచున్నపొత్తపియ చెన్నగుపీడుగ వాలి పాకనాం
డివవదియొక్కవేయిం జననేలుచు బల్లహుదండ్లు గెల్చి త
త్కరివరకుంభమౌక్తికలతాతతిం బూచె నిజాసిపుత్రికను. ౧౨

చ. అతనికిం బుట్టి రొప్ప మధురాంత్తకపొత్తపిచోడసిద్ధిభూ
పతియును మల్లిదేవండును బాహుపరాక్రమవిక్రమక్రములు
నతనరనాథభాల[10]కషణస్థిరపాదసరోజవైభవులు
వితతసముద్రకాంచ్చి పరివేష్టితభూపరిరక్షణక్షములు. ౧౩

క. క॥ ధరం బొత్రపి[11]సిద్ధినరే
శ్వరునికి నుదియించ్చి భూమి సన నేలిరి స
చ్చరితులు పొత్తపిసోమీ
శ్వర[12]దేవండు మల్లిదేవవసుధాధిపుండును. ౧౪

ఉ. త్రి॥ భూపదిలీపుండై పరగుపొత్తపిసిద్ధని తమ్ము మల్లధా
త్రీపతికిని సమస్తజగతీపతికిని సుతు లుద్భవించ్చి రా
శాపరిపూన్న[13]కీర్త్తులు భుజాబలవత్తరులైన తొంట్టియ
య్యొప్పిలిసిద్ధియుం గులసముద్ధరణుం డగుమల్లిదేవండును. ౧౫

క. క॥ ఆపొత్తపిసోమీశ్వర[14]
భూపతికిం దమ్ము మల్లభూపాలున క
య్యొప్పిలిసిద్ధికిం దమ్ముండు
దీపితసితకీర్త్తి మల్లిదేవండు వరగెను. ౧౬

---

9. మన్మండు- అని యుండవలయును.
10. ఫాల- ,,
11. బొత్తపి ,,
12. సోమేశ్వర అని యుండవలయును.
13. పూర్ణ ,,
14. సోమేశ్వర ,,

చ. వ్రి॥ పరగిన మల్లిదేవజనపాలుండు పొత్తపిచోడవంశశే
ఖరుం డినవంశకర్త్ర యనంగాం గడు వాలి విరోధిరాజసం
హరణుండు దొంటితాతలక్రియం దగుపొత్తపిరాజధానిగా
ధర సకలంబునేలె విదితంబగుబాహుపరాక్రమంబునను. ౧౭

క. ఆమల్లిదేవనికిం గుల
భామాతిలకంబు పుణ్యభాగిని గౌరీ
శ్రీమహాదేవికిం బుట్టెం ద
పోమహిమ ఫలమ్ము దాన పొడ వైనగతిని. ౧౮

క. ఇనుం డుదయ మైన య ట్ల
మ్మను వుదయం బై నయట్లు మఱి రఘురాములు
జనియించ్చినట్లు గులవ
ర్ధనుం డోపిలిసిద్ధివిభుండు దానుదియించ్చెను. ౧౯

మ. వ్రి॥ కరికాలోత్తమరాజవంశమునం దా గౌరీమహాదేవికిని
సురభులు గల్పకుజాతములు రసనదీతో(యంబు)[15] సింత్తామణులు
ధరనేకాక్రితిం బుట్టెనో యన జగదాంగ్గుండై[16] యిచ్చు దీ
నుర కియ్యోపిలిసిద్ధివల్లభుండు గన్నుఁ గొందన్ను వన్నిఁ గొంపంగా[17] ను

ఉ. ఓపిలిసిద్ధివల్లభు జయోన్నతుం డేంకణచక్రవర్త్తి నా
జ్ఞాపరిరక్షితాఖిలదిశావలయును ఘనదానకన్నుఁ లీ
లాపరిపూర్న్నఁ[18] రమ్యశుభలక్షణమూర్త్తి జయంత్తు నశ్వసి
క్షా[19] పురుహూతుం బేరుకొనంగాం జనుంజోడకునైకభూషణును.

15. సురనదీస్తోమంబు- అనియుండనోపు.
16. జగద్దానాంక్షుండై ,,
17. గణ్నుఁ గొందన్నువణ్నిఁ గొంపంగా ,,
18. కణ్నుఁ లీలాపరిపూర్ణ్నఁ-అనియుండవలయును.
19. శిక్షా- ,,

మ. సకలాధీశనతోత్తమాంగ్గమణిభూషారమ్యపాదాంబుజుం[20] దా
టకనారాయణు భానువంశ్ర నృపచూడారత్ను స్టిష్టేష్టబం[21]
ద్ధుకవీంద్రద్విజరక్షుం గాస్యప[22] సుగోత్రుం బాటక[23] వ్రాతపు
త్రకు మా యోపిలిసిద్ధిం జెప్పందగు నుద్యద్గండ్డగోపాలునిని. ౨౨

చ. త(న)నిజవృత్తి మింద[24] విదితంబుగ నోపిలిసిద్ధి విన్నసి
ద్ధనకు నన్గుందమ్ముండు[25] ప్రతాపమునం జని కమ్మనాండు సే
కొని గణపతీశు[26] దయం గూడి తదాజ్ఞ వహించ్చి యేలెం బా
వనమగు నాఱువేలును నవక్రపరాక్రమవిక్రమంబునను. ౨౩

వ. ఇట్లేలి సప్తసంతానంబులు దేవబ్రాహ్మణదత్తులు సమస్త ధర్మ్మంబులుం బ్రతిపాలించ్చి॥ స్వస్తి చరణసరోరుహవిహితవిలోచన త్రిలోచనప్రముఖాఖిలపృథ్వీశ్వర కారితకావేరీతీర కరికాలకుల రత్నప్రదీపాహితకుమారగజాంకుశ యొఱయూరిపురవరాధీశ్వర సూర్య్యవంశోద్భవ కాస్యపగోత్ర[27] తేంక్కణాదిత్య జగదొబ్బ గండ్డ క్కీర్త్తినారాయణ సమస్తప్రశస్తి సహితంబు శ్రీమనుమహామండలేశ్వర యోపిలి సిద్ధనదేవచోడమహారాజులు స్వస్తి శ్రీశక వర్షంబులు ౧౧౭౨ గు తారణసంవత్సర కార్త్తికశుద్ధ శ్రీ యేకాదసిశుక్రవారమునం గమ్మనాంటిలోన నిజరాజధానియైన కొట్టియదొన శ్రీశంకరేశ్వర శ్రీమహాదేవరకు గణపతిదేవమహారాజునకు ధర్మ్మ(వు)గా హావిబర్లి యచ్చర్నలకు[28] నంగభోగరంగభోగాలకు నందుల మొగడచెఱువు దేవభోగ మాచం

---

20. పాదాబ్జు- అని యుండవలయును.
21. శ్లిష్టేష్ట- ,,
22. గాశ్యప- ,,
23. బాథక- ,,
24. మింధ = మీద
25. ననుంగుందమ్ముండు-అనియుండవలయును.
26. గణపావనీశు- అని యుండనోపు.
27. కాశ్యపగోత్ర- అని చదువునది.
28. హావిబర్ల్యచ్చర్నలకు- ,,

ద్రాక్షతారకము సర్వ్వకారపరిహారము[29]గా నిచ్చితిమి మంగళ మహా శ్రీశ్రీ.

59.

శ. స. ౧౧౫౭.

(ఇది హైదరాబాదురాష్ట్రమునందు కరీంనగరముమండలములో ఉప్పరపల్లె గ్రామమున నొక దేవాలయములో రాతి స్తంభముమీఁద చెక్కఁబడినశాసనభాగము. Hyderabad Archæological Series No. 3. అనుపత్రికనుండి గ్రహింపఁబడినది.)

ఉ. శ్రీమదనూనదానజలసేవకుం బాయక మ్రోయుషట్పద
స్తోమనినాదము న్వినుచు సూరెల నెప్పుడుం బ్రస్తుతించు సి
ద్ధామరకోటికి న్వరదుండైన గణేశుండు సుస్థిరస్థితిం
గామసమానమూర్త్తి యగుకాటయ కీవుత మిష్టసంపదల్. ౧

క. చరణసరోరుహరాగ
స్ఫురణ న్మహిషునిశిరంబు వొలుపుగ సంధ్యా
భ్రరుచి నెనయ మెట్టిన స
త్తరుణాన్విత దుర్గ్గ వరము గాటయ కొస(ం)గు. ౨

క. ఉరగేంద్రదిగ్గజములకుం
బరమోత్సాహముగ నాతపత్రమువోలె
న్ధర యెత్తిన కిరివరుం డగు
హరి గాటయ కీవుతము దయామతి శుభముల్. 3

క. దేవాదిదేవుం డమిత
స్థావరజంగమమయుండు సర్వ్వేశుండు గా
రీ(వ)రుం డనవరతంబును
నీవుతం గాటయకు దయ నభీష్టఫలంబుల్. ౪

29. సర్వ్వకరపరిహారము-అని చదువవలయును.

క. హరిదశ్వుం డజాచ్యుతశం
కరమూర్తిఁ ద్రయీమయుండు కమలాప్తుండు భా
స్కరుండు ద(యం గాచుచుండెడుం)
గరుణారసపూర్ణహృదయుఁ గాటయం బ్రీతిని. ౫

స్వస్తి శ్రీమదపారపారావారపరివృతమహీతలంబున సకలజన వినుతం బగునంధ్రదేశంబునకు (వి)భూషణం బైన యనుమ కొండ యనుపురవరంబు నిజరాజధానిగా నొప్పుచున్న కాకతె భూపాలక్రమంబున జనవినుతయశోవిలాసుండును జయలక్ష్మీనివా సుండును నైనరుద్రనరేంద్రసుపుత్త్రుండును[1] సదారాధితత్రినేత్త్రుం డును విబుధజనవనవసంతుండును రమణియ్య[2] సీమంతినీజయంతుం డును సకలజనమనోరంజనుండును నరాతిరాజమదభంజనుండును శరణాగతరాజశరణ్యుండును వినతాఖిలరాజవరేణ్యుండును ధై ర్యామరసానుమంతుండును దు(రం)గమరేవంతుండును సత్య హరిశ్చంద్రుండును విభవామరేంద్రుండును నైన గణపతిదేవమహీ నాథునకుం బ్రధానియై-

క. కనకాచలధీరుండు జన
వినుతచరిత్రుండు గార్యవిదుం డిన తేజుం
డనఘుండు గుణనిధి బెజ్జమ
తనయుండు బుధదీనభానుతనయుం డనగాఁగ. ౬

మ. ప్రతిపక్షక్షితిపాలకుంజరమదప్రారంభసంరంభ ము
ద్ధతబాహానిహితప్రచండనిశితోద్యత్ఖడ్గధారానఖా

---

1. గణపతిదేవుఁడు రుద్రనరేంద్రునితమ్ముఁ డైనమహాదేవునికొడు కైనట్లు పెక్కు శాసనములం దున్నది.

2. రమణీయ- అని యుండవలయును.

హాతి భేదించి యఖర్వ్వగర్వ్వబలశౌర్యస్ఫూర్త్తిం గంఠీరవా
కృతియై (సన్నుత) వృత్తి దాల్చి వెలసెను రే(చెర్ల)రుద్రుండిలన్.

సకలజనవినుతయశుండును గుణగణాలంకారుండును నైన కా
త్రెడ్డికిం సౌభాగ్యసౌందర్యచాతుర్య్యంబులు గలిగి[3] పరగిన
పరమపతివ్రత యైన బెజ్జమాంబకుం బ్రియనందనుండును ననవరత
ధర్మ్మసమేతుండును పతిహితాచరణుండునుం గాక తెరాజ్యభార
ధౌరేయుండును సద్గుణప్రఖ్యాతుండును నతులబలపరాక్రమసమ
న్వితుండును నైన రేచెర్లరుద్రునకుం బ్రధాని.

క. కులతిలకుండు వసుధామర
జలధిసుధాకరుం డశేషజననుతచరితుం
డలఘుండు రిపుతరుదావా
నలుం డనంగాం బరగె రాజెనాయకుం డుర్వ్విని. ౮

బొర్కైరలోని వీరభటావలి వధించి గోధుమఱితి తలదెంచి ఉద
గిరి[4] సాధించి పడిరాయనిం దోలి దాక్షారామభీమేశ్వరదేవర కక్షు
యదీపంబు లునిపి ధర్మ్మసమేతుం డైనరాజెనాయకునికి ధర్మ్మ
(పత్నియు)సుచారిత్రయు వనితాలలామయు నైన రవ్వ(మాంబకు)
సుపుత్రుండు.

క. సరనిధి[5] గంభీరుండు సు
స్థిరతేజుండు వంశశేఖరుండు దయా
కరుండు బుధాంబుజదళశత
కరుం డని వర్ణ్ణింప[6] నొప్పుం గాటయధాత్రిని.

---

3. చాతుర్య్యంబులుం గలిగి- అని చదువునది.

4. ఉద్దగిరి- అని యుండనోపు.

5. శరనిధి- అని చదువునది.

6. వర్ణ్ణింప- ,,

(దీనిపిదప నొక పెద్దవచనము గలదు. అందు కాటయ ౧౧౫౭ వ శకసంవత్సరమునకు సరియైన "మన్మథసంవత్సరమాఘశుద్ధ ౧౫ గురువారమునాండు పంచలింగాలకును పెంచరపల్లిని" దానము చేసినట్లున్నది.)

60.

శ. స. ౧౧౫౯.

(ఈశాసనము గుంటూరుమండలమునందు కాజగ్రామములో అగస్త్యేశ్వరస్వామియాలయము తూర్పుగోడమీఁద చెక్కఁబడియున్నది.)

స్వస్తి సమధిగతపంచమహాశబ్ద మహాసామంత మహాసామంతాధిపతి మహాప్రచండదండనాయక పదవిరాజమానులైన (శ్రీ)మహా(దం)డనాయక మల్లినాయకుండు తమతల్లి కొమరమదేవులకు ధర్మ్మ(ర్థ)వుంగాం గ్రాంజ ఐతీశ్వరమహాదేవరకు అఖండదీపానకుం బెట్టిన మేంకలు ౨౫।

(దీని తరువాతఁ గొన్నియక్షరములు భూమిలోఁ గప్పవడిపోయినవి.)

సీ. నుతనిధిశరరుద్రమితశకసమపుష్య
సితవసుతిథి సూర్య్యసుతదినమున
మకరసంక్రమవేల సకలధరాధినా
థుండగుచోడని దండనాథుం
డనఘుండు మల్లన దనమాతగొమరమాం
బికకు ధర్మ్మవుగాంగం బ్రీతితోడ
కనకాద్రిధైర్య్యం (డ)ఖండ్దీవర్త్తికి సప్త[1]
వింశతిగొరుల[2] వెలయనిచ్చి

1, పంచ- అని యుండనోపు, 2, గొఱ్ఱెల- అని యుండనోపు.

అచల(పు త్రి)పతికి నైతీశ్వరాంకున
కమరగణనమద్పదాంబు(జు)నకు
వరదునకుం త్రిలోకవంద్యున కె త్తించె
దీప మఖిలలోక దీపకముగ. ౧

61.

శ. స. ౧౧౭౩.

(ఇది కృష్ణామండలములో వేదాద్రిగ్రామమందు లక్ష్మీనరసింహస్వామిగుడిలో నొకఱాతిమీఁది శాసనము. Government Epigraphist's Collection No. 307 of 1924.)

సీ. శ్రీశక(భూపా)భిషేకవత్సరములు
గుణముని(భూ)చంద్రగణన మాఘ
విశదపక్షంబున దశమియు సోమవా
సరమున గణపతిక్ష్మాత లే(ంద్ర)
(ర)మనియ్య[1]కార్య్యభారకుండు (వాయ...ం) కంటి
కాక.........నుత్పలదళాక్షి
సూరమాంబకుం గీర్తిసారోదయుం డన్న
యకుం బుణ్యముగ జగత్ప్రకటితముగ
శ్రీవిభాతి సూరేశ్వరదేవదేవు
శివు భవానీశు సుప్రతిష్ఠితునిం జేసె
దేవతులితుండు ధారుణీదేవకులుండు
దామనామాత్యుం డాచంద్రతారకముగ. ౧

క. శ్రీరమణామంత్రి దామయ
కోరిక దగ లెంకవంటి కోభిమతవి[2]

---

1. రమణీయ- అని యుండవలయును.

2. కోకవినుతవి- అని యుండవలయునేమో-

స్తారప...దయుండై (శ్రీ)
సూరేశ్వరదేవు పేర శోభితుండయ్యెన్. ౨

చ. వెలయ నుమేశ్వరాయతనవిస్తర మొప్పంగం జేసి యందు నం
దులం దనరించి చిత్రవితతులు ప్రతిభ న్రచియింపంబంచి పే
శలముగ మంటపంబు విలసన్నతి[3] ప్రివృత్తముగా నొనర్చునాటం
బొలుపుగం బ్రస్తుతింపం దగుం బోచయదామనిం గీర్తిధామునిన్.

సీ. ఈహితసిద్ధిగా నేగి సూరేశ్వర
దేవ(దే)వుని సుప్రతిష్ఠ సేసె
ఆదేవునకు భోగ మచ్చోట నిరువుట్టీ
యుత్తమక్షేత్రంబుం గ్రొత్తచెఱువు
వెనుకదక్షిణభాగమున రెండు మఱుతులుం
దగువృత్తి యాచంద్రతారకముగం
గొమరైన లోహితగోత్రుండు దామనా
ర్యాత్మజుం డగుపోచనార్యుఁ బ్రీత్రుం
డంచితముగ దామనామాత్యుం డిచ్చె (శ్రీ)
గణపతిక్షితీశకార్యభరణ
భవ్యమూర్తి లెంకవంటి కోకునకు న
న్నయ్యకుం బుణ్యముగ జనస్తుతముగ. ౪

62.

శ. స. ౧౧౭౫.

(ఈశాసనము నెల్లూరుమండలములో ఒంగోలుతాలూకాలోని చండలూరుగ్రామ మందు రామలింగేశ్వరస్వామి యాలయమునెదుటనున్న రాతిమీఁద చెక్కఁబడియున్నది. Nellore Inscriptions Vol. 2. No. 238.)

3. విలసన్నతి- అని యుండవలయును.

శా. శ్రీశాఖాబ్దము[1] లింద్రియాద్రిశశిధాత్రీసంఖ్యగా విస్ఫుర
ద్వైశాఖంబున సప్తమిని దివసక్రీడ్వారంబునన్[2] షడ్విజి[3]
గీశుం బ్రీతిం బ్రతిష్టసేసె వరభోగేంద్రుండు సేవైకవి
ద్యావరుండు[4] చతుర్త[5]వంశుండు బుధాధారుండు మారుండిలన్.

స్వస్తి సమస్తప్రశస్తిసహితరి శ్రీమన్మహాప్రధాని సర్వాధికారి మాయిదేవపెగ్గడ తంసేలిన అద్దంకి సింగ్గళదేవనికి తనకూ అభివిద్ధిగా చెందలూరి చెంనామల్లినాధదేవర (అసంపూర్తి.)

63.

శ. స. ౧౦౨౭.

(ఈశాసనము కృష్ణామండలములో బెజవాడలో ఇంద్రకీలపర్వతము నడుగున శిలమయిన మంటపములో నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No. 716. ఆఱాతిమీఁదనే యీ శాసనముపైని శ. స. ౧౦౨౭ లో గొంటూరినారాయణదేవరాజుల ప్రధాని కూచెనపెగ్గడ అఖండదీపము వెట్టించిన ట్లున్నది. ఈశాసనము కూడ నాకాలమునందే పుట్టిన ట్లూహింపవచ్చును.)

ఉ. (పాత్రు)ల సత్కవీంద్రుల విపశ్చిదనీకముం బ్రోచి నీ(తిచే)
ధాత్రికి నెంత్తయేనియు ముదం బొనరించిన యాపరాంగనా
పుత్రుండు దన్మునారి బలింబోలి మహీతల మేలుం గావుతను
ధాత్రియు నబ్జమిత్రుండు సుధాకరుండుం గ్గలయంన్తకాలమును.

---

1. శాకాబ్దము- అని యుండవలయును.
2. దివసరాడ్వారంబునన్- అని యుండనోపు.
3. ఇచ్చట గణము తప్పినది- సరియైనపాఠము చింత్యము.
4. విద్యాశూరుండు- అని యుండనోపు.
5. చతుర్థ- అని యుండవలయును.

64.

శ. స. ౧౧౮౪.

(ఈశాసనము గుంటూరుమండలములోని పెద్దకాకాని గ్రామములో వేణు గోపాలస్వామియాలయము నెదుట నున్న యొకశిలాస్తంభముమీఁద చెక్కఁబడి యున్నది. South Indian Inscriptions Vol. IV. No. 700.)

శ్రీశకరాజాభిషేకసంవత్సరంబులు ౧౧౮౪ దుందుభిసంవత్సర మాఘశుద్ధదశమియు గురువారమునాండు కోటకాకాంటిని కీర్తి శ్రీగోపినాధనిని మాణికము ప్రతిష్ఠసేసి తిరుముట్ట మెత్తించి అంగరంగభోగములు దేవునికి సమర్పించె.

క. కందం। శ్రీకీర్తి గోపినాధునిం
గాకాంటిపురేశుం గొలిచి కౌస్తుభరత్న
శ్రీ కనురూపము నాంగా
లోకములో మాణికము వెలుంగ్గుచు నొప్పెను. ౧

క. వినుతింప మానికమునకుం
దనయుండు గీర్తియన బుట్టి ధర్మపరుండై
వనజోదరు శ్రీకార్యము
నొనరంగం జేయించుచుండ్డె నుత్తమచరితను. ౨

(దీనితరువాతిభాగము చాల ఖిలమైనది.)

65.

శ. స. ౧౧౯౭.

(ఈశాసనము గుంటూరుమండలములో నంబూరుగ్రామమందు మల్లేశ్వ రాలయములో నొకఱాతి స్తంభముమీఁద చెక్కఁబడియున్నది- South Indian Inscriptions Vol. IV. No. 703.)

క. (ధర)రిసి(ని)ధిరుద్రసమితిం
(బర)గంగ భాద్రపదక్రిష్ణపంచమి గు(రువా)

సరము(న)సంగయకాముండు
చిరతరముగ మండపంబు (స్సే)యించె ధరన్. ౧

66.

శ. స. ౧౨౩౫.

(ఈశాసనము కృష్ణామండలములో గణపేశ్వర గ్రామమందు దుర్గాంబగుడిలో నొకఱాతిస్తంభము మీఁద చెక్కఁబడి యున్నది- South Indian Inscriptions Vol. IV. No. 952.)

సీ. స్వస్తి సమస్తరాజన్యచూడామణి
కిరణరంజితపాదసరసిజా(తుం)
డగుకాకతియ్యధరాధీశు(శ్రీ)వాకి
లికి నంగరక్షుఁయై ప్రకటశౌర్య్య
ధనుం డనం బరగి యమ్మనుజేంద్రుం డొసగిన
వెలనాంటినాయకస్థలము ప్రీత్తిం
బెనుపొందం బడసిన పెదనీలినాయని
యగ్రనందనులు భయార్తిహరులు
పురుహూతనిభుం డగు బోలైయ[1]నాయుండు
నాయకాగ్రణి గాళినాయకుండు
ననంగం (బ)రగి రవని నతులప్రతాపసం
పన్ను లధికబాహుబలులు ఘనులు[2]. ౧

ఉ. వారియనుంగ్గుందమ్ముండు సువన్న[3]గిరీంద్రసమానధైర్య్యుం డం
భోరుహమిత్రతేజుండు ప్రభుత్వసమగ్రుండు వల్లినాయకుం

---

1. బొల్లెయ- అని చదువవలయును.
2. ఈపద్యములో సీసపాదము లైదును గీతపాదములు రెండును గలవు.
3. సువణ్ణ- అని చదువవలయును.

డారంగ నగ్రజానుమతి[4]ననంతసమంచితధర్మకార్యములు
ధీరుఁడు సేయుచుండ్డుం దగ దేవగురుద్విజపూజ లొప్పంగాను. ౨

చ. వరగుణరత్నరాసి యగువల్లెయ[5]కును శివపాదపద్మష
ట్చరణపతివ్రతాగుణవిశాలయశోనిధి యన్నమాంబకును
వరసుతుఁడైనపోచయ యవార్యభుజాబలశౌర్యశాలి సుం
దరజితమన్మథుండ్డు రుచిధాముసు తేజుం డుదారమూర్తియై. 3

సీ. తమతల్లిదండ్రులకు[6] ధర్మువు రాజ్యాభి
వృద్ధియుంగాం దనబుద్ధిం గోరి
శరగుణరవిమిత శకసమాసితపుష్య
సురపతితిథియును గురుదినమును
వెలనాంటిలోపల వినుతింపంగాం బేరు
గలిగి క్రిష్ణాబ్ధిసంగమమునందు
పొలుపైన పెదదీవిపురమున గణపతీ
శ్వరదేవునకు గోని కరము నేథ
యింటి[7]నొసగి పెయ్య తేంభది[8] వెరసినూ
రును నఖండదీపమునకు భక్తి
దనరంగా రవీందుతారకముగ నిచ్చి
పుల్లరియును విడిచె భూనుతుండు. ౪
కామరాజుగడ్డను సుక్షేత్రము యెందును॥ శ్రీ॥

---

4. అగ్రజానుమతి- అనునది సాధురూపము కాని యట్లు దిద్దిన ఛందోభంగ మగును.

5. రాశి యగువల్లెయ- అని చదువునది.

6. తల్లిదండ్రులకును ధర్మువు- అని చదువవలయును.

7. నేంబదింటి- ,,

8. తేంబది- ,,

67.

శ. స. ౧౨౫౪.

(ఈశాసనము గుంటూరుమండలములో నకరికల్లుగ్రామమునందు నరసింహ స్వామియాలయములో నొకఱాతిమీఁద చెక్కఁబడియున్నది.)

క. శ్రీనారీసహితుండై
 శ్రీనరసింహుండు తనదు సేవాపరులను
 శ్రీనగరకంటి నెప్పుడు
 శ్రీనిలయులంజేసి కరుణం జేకొనికాచును. ౧

శ్లో. సదా నగరకంటీశో నృసింహో భక్తవత్సల[1]
 తరంగితకృపాదృష్ట్యాః[2] పాయా ద్వో స్సాన్వ్వకాలికం[3]. ౨

క. స్వస్తి శ్రీశకవర్షస
 విస్తరణం బెట్టిదనినం వేయిటిమీంద[4]
 నిస్తారం మిన్నూఱును[5]
 ప్రస్తుతి నేంబదియు నాల్గు వరలెడిచోటను. 3

సీ. శ్రీముఖనైశాఖ శితపక్షపంచమి
 నాదివారమున మధ్యాంహ్నమందు
 నగరకంటను శాంతనరసింహ్వదేవర
 సంనిదా ..మననంతలమునను[6]

---

1. వత్సలః- అని చదువునది.
2. దృష్ట్యా- ,,
3. పాయాద్వస్సాన్వ్వకాలికమ్- అని చదువునది.
4. మీంపెక్- అని చదువవలయును.
5. నిస్తారమ్మిన్నూఱును- ,,
6. అక్షరములు కొన్ని లోపించుటచేత సరియైనపాఠము నిర్ణయించుట కష్టముగాకయున్నది.

జగములు వ్రోవం గాంచాళిపురంబు శ్రీ
గోపళయ్యమనసు కోర్కిదీప్ప
అరుగ భూవరు ణిచ్చె[7]నని చెల్లనిచెను[8]
బుద్ధాంకుం బొంబడి[9] పుల్లపొలము
అదియు నూరుగా సమర్పించెం జెనుకాలి
సింగవిభుండు నారసింహ్వనకును
నారసింహ్వపురము నలినొప్పుచు నన
వేమ మహీంద్ర[10] పుణ్యవిహార మయ్యె. ౪

68.

శ. స. ౧౨౫౮.

(ఈశాసనము గుంటూరుమండలములో అమీనుబాదాగ్రామమందు మూలం
గూరమ్మగుడి యున్నకొండమీఁద చెక్కఁబడియున్నది.)

సీ. శాకాబ్దములు సహస్రమును నిన్నూంటతోం
బదియెనిమిది యగు భవ్యసంఖ్యం
గలిగి యొప్పారెడు నలవత్సరంబున
మాఘమాసము పూర్ణిమాదినమున
విశ్వోత్తరుం డన వేమభూపాలుండు
దమకులస్వామిని కమృతకిరణ
రేఖావతంసకు శ్రీమూలంగూరస్థ
కఖిలజగన్మాత కంగరంగ

---

7. భూవరుం డిచ్చె-అని యుండనోపు.
8. నిచ్చెను- అని చదువవలయును.
9. డేంబడి- ,,
10. నలినొప్పుచును ననవేమ మహీపు- అని యుండనోపు.

కొమక పిశాచవధూటి దా నుత్సహించె
రాయజగతాపగంగభూరమణుం డాజి
సమరం బెండ్లి[5]కొడుకు మల్లావనీశుం
డెలంగి సురకాంతతోం బెండ్లిసేయునపుడు. 3

ఉ. పన్ని తురంగమంబునకుం బక్కెరవెట్టినవార్త (హే?) రిచే
విన్నభయంబునం గలంగె వీసరనాండునుం జక్రగో(ట్ట)మును
మన్నియ (వఙ్గక్కెలియ) మ(ల...ద్యన) వేంగి గళింగ లాదిగా[6]
నిన్నియు నొక్కనాండ.........(నే)జువ భీమనృపాలుధాడికిని.[7]

(ఈచివరపద్యమునకుం బైపద్యములో సంబంధ మున్నట్లు తోంచదు.)

70.

శ. స. ౧౩౦౩.

(ఈశాసనము గోదావరీమండలములో దాక్షారామమున భీమేశ్వరాలయములో నున్నది- South Indian Inscriptions Vol. IV. No. 1379.)

శకవరుషంబులు ౧౩౦౩ గు నేంటివైశాఖ శు ౧౦ గు।

సీ. నంద్దిదీపావలి నాట్యకల్యాణహో
మశనివారగయాకర్ణమంటపములు
దిరుచుట్టుమాలియ దివ్యలింగ్గంబుల
గుళ్లు వజ్రంపురాకోట గోపు
రములు వాతాళగేహములు సోపానభాం
డాగారవివిధధాన్యాలయములు

5. బెండిలి- అని చదువవలయును.

6. ఈపాదమునకు సరియైనపాఠము నిర్ణయింపవీలులేకున్నది.

7. ధాటికిని- అని కాని, దాడికిని అని కాని యుండవలయును.

వంటయిండ్లు[1] సతుద్వారకవాటములు
ప్రేమ దాక్షారామభీమనాథు
నగర నాచంద్రతారకోన్నతులు దిశల
వెలయం జేయించె నన వేమువేచురాను(?)
విజయ[2]చండ్ర ధాముని[3]జగనొబ్బగండ్డం డహిత
ఖండనోద్దండదోర్దండ్డమండ్డనుండు. ౧
ప్రకాశ భారతీ యోగి కావ్యం। పెద్దనాచార్య్యలిఖితం(శ్రీ)।

71.

శ. స. ౧౩౦౩.

(ఈశాసనము దాక్షారామములో భీమేశ్వరాలయమున నున్నది. శాసనకాలము చెప్పఁబడలేదు, కాని, కావ్యకర్త యొక్కఁడే కావున ౭౦ వ శాసనము నిది యు నేకకాలమునందే పుట్టియుండు నని యూహింపఁదగి యున్నది- South Indian Inscriptions Vol. IV. No. 1380.)

సీ. అమరాద్రి భీమేశ్వరావాస మబ్ధిస
ప్తకము (శ్రీ)సప్తగోదావరంబు
వలయాచలేంద్రంబు వజ్రపుఁబ్రాకోట
గులపర్వతంబులు గోపురములు
దిరుచుట్టుమాలియ యరవిందజాండ మ
మర్త్యలోకము నాట్యమంటపంబు
పరివారదేవతాభవనంబు లీచతు
ర్దశభువనంబులు (ద్వా)రకవులు

---

1. యిండులు- అని చదువవలయును.
2. విజయ- అను పద మధికముగా నున్నది.
3. చండ్డధాముండ్డు- అని యుండనోపు.

గనకకుంభతతులు గాంగ దాక్షారామ
మన్నవో(ంతు)వేమనానుజుండు
గడు నపూర్వశ్రిష్టి[1] గావించి వాసన
కెక్కె శ్రీవేమ సితయశుండు[2].

ప్రకాశభారతీయోగికావ్యం। పెద్దనాచార్యలిఖితం॥

72

శ. స. ౧౩౩౧.

(ఈశాసనము గుంటూరుమండలములో ఫిరంగిపురముగ్రామమందు వీరభద్రస్వామిగుడి యెదుట శిలాస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. Epigraphia Indica Vol. XI.)

సీ. శాకాబ్దములు సహస్రమును మున్నూంటము
ప్పదియొక్కండును నైన భవ్యసంఖ్య
వఱలువిరోధిసంవత్సరంబున ఫాల్గు
నంబున బహుళపక్షంబువిదియ
శుక్రవారంబున శుభముహూర్తంబున
శ్రీధాన్యవాటిపురాధిపతియుం
గ్రిష్ణవేణ్ణాజలక్రీడావినోదుండు
నగుగన్నభూపాలుననుంగుంబుత్రి
వీరనారాయణుండు వేమవిభునిదేవి
భూరిసద్గుణనికురుంబ సూరమాంబ
జగము వినుతింప సంతానసాగరాఖ్య
వరతటాకప్రతిష్ఠోత్సవం బొనర్చె. ౧

---

1. సృష్టి- అని చదువునది.
2. నాల్గవపాదము "శ్రీలకెక్కె వేమసితయశుండు" అని యుండనోపు.

ఫిరంగిపురము శాసనభాగము.

(౯౮ వ పుట కెదురుగా)



సీ. జాహ్నవీయమునాదిసకళపావననదీ
విమలతీర్థాంభఃపవిత్రితంబు
సవిధదేశస్తాయి[1] శివమౌళిబాలేందు
కౌముదీసంఫుల్లకైరవంబు
బహుమహాపరివాహపాథోభరధ్వాన
ఘుమఘుమాయితదిశాగోళకంబు
జలసారణీసేకసంవర్ధితానేక
వనవినీతాధ్వగాధ్వశ్రమంబు
బలవదురుమత్స్యకచ్ఛపమకరకుళీర
తిమి తిమింగిళ విక్రమక్రమవిహార
తరళతరతుంగభంగకదంబచుంబి
తాభ్రవీధి సంతానమహాపయోధి. ౨

సీ. కపటసూకరమైనకైటభాసురవైరి
ఖురపుటంబులం బరిత్రుణ్ణ మయ్యె
రఘుకులోద్వహధనుర్యంత్రముక్తము లైన
చిచ్చుటమ్ముల వేండిం జేవదఱిగెం[2]
గుంభసంభవునిహస్తాంభోరుహంబున
నాపోసనం బయి[3] ప్రాంస మొందెం
బాషాణముల నచ్ఛభల్లగోలాంగూల
కపియూథములచేతం గట్టువడియె
వనధి యేభంగి సరివచ్చు ననంగవచ్చు
నారసాతలగంభీరవారి యగుచు
నపగతాపాయ మగుచు శోభాఢ్య మగుచు
ననుపమం బైనసంతానవనధికోడ. ౩

1 స్థాయి- అని చదువునది.
2. దఱిగె-   ,,
3. నాపోశనం బయి- అనిచదువునది.

(దీనితరువాత నీయర్థమునే తెలుపు సంస్కృతపద్యములుగలవు. ఆపద్యముల చివర-

విద్యాధికారీ శ్రీనాథో వీరశ్రీవేమభూపతేః
అకరో ద్దాకరో వాచాం నిర్మలం ధర్మశాసనం.

అనియున్నది.

73.

శ. స. ౧౩౩౭.

(ఈశాసనము గుంటూరుమండలములో అమీనాబాదాగ్రామమున కీశాన్యమూల నున్న పుల్లరిబో డనుకొండ పదుమటిప్రక్కను వరాలగాది యను బండ కుత్తరముగా చెక్కఁబడియున్నది- Government Epigraphist's Collection No. 543 of 1909.)

సీ. శాకాబ్దములు సహస్రంబును మున్నూంట
ముప్పదియేడును యొప్పు[1] మిగుల
మహనీయ మైనమన్మథవత్సరంబున
మఖమాసమునం బూర్ణిమాదినమున
హేమాద్రిదానచింతామణి యరిరాయ
బసువశంకరుం డాజిఫల్గునుండు
సమదారిరాయవేశ్యాభుజంగుండు వే
మయ రాచవేమనక్ష్మావరుండు
దల్లిసూరాంబచే సముత్పన్ను డగుచుం
బరగు సంతానవార్ధికి వరువగాంగ
నొలయు గిరివాహినుల జగనొబ్బగండ
కాలువ ఘటించె నాతారకంబుగాంగ. ౧

శ్రీనాథకృతి.

---

1. నొప్పు- అని చదువునది.

౭౪.

శ. స. ౧౩౩౯.

(ఇది కృష్ణామండలము నందిగామతాలూకాలోని వేదాద్రిగ్రామమందు లక్ష్మీనరసింహస్వామి గుడిలో నొకరాతిమీఁద చెక్కఁబడియున్నది- Government Epigraphist's Collection No. 306 of 1924)

శుభమస్తు, స్వస్తిశ్రీశకవర్షంబులు ౧౩౩౯ అగు నేంటి హేమళంబ్బి సంవత్సర శ్రావణ శు ౫ గు స్వస్తి శ్రీమన్మహామండ్డలేశ్వర మహారాయ రాయపరమేశ్వర అవఘళిరాయమానమర్ద్దన శింగ్గిణీఠంకార రాయపక్షిసా(ళు)వా బిరుదప్రతాప పేరోజ(ను)లుతాను రాజ్య ప్రతిష్ఠాప(నా)చార్య్యులైన మసదనయేలిఅబి( )బునిదామలు మలక వొడయు(ల)ంగారి అనుజన్ముండైన శరఖుమలుక జైనదివొడయలు తూర్పుదేశము క్రిష్ణవేణ్యాతీరం వోడపల్లి వజీరుబాద యేలుచున్న తననిజహితుండైన యీజదిమలుకంగారిని శ్రీకృష్ణవేణ్యాతీరము శ్రీరంగ్గరాజుకొండ్డ యేలం బుత్తెంస్తేను సకళధర్మ్మములలోనున్ను పరమధర్మ్మ మని తమవొడయులైన జైనదిమలుకవొడయులకున్ను నిదామలుమలుక వొడయలకున్ను పేరోజుసులు తాని ఖొందాలమ్మంగారికిన్ని పుణ్యముగాను జైనదిపురము చెఱువు గట్టించ్చి అన్నదాన వుదకదానములు వెట్టి శ్రీరంగ్గరాజుకొండ్డ శ్రీకృష్ణవేణ్యా నీళ్లతేన్ప పృథ్వివిన్ని ఆకాశమున్నుం. గలకాలము ఆచంద్రార్క్కస్థాయిగాను సొపానములు గట్టించి పృథివి రాజ్యము చేయుచుండ్డెను.

శా. శ్రీరంగక్షితిపాలుశైలమునకుం జెంనొంద్దువాయవ్యమం
    దారంగ్గాం దగు నీజదీమలుక దానాచంద[1]తారార్క్క మై

---

1. చంద్ర- అని యుండవలెయును.

భూరంగం బగుం గృష్ణవేణ్యాదరళీ*పూతోదకప్రాప్తిచే
(సా)రంగ్గాఖ్య వహింప్పం జేశె వారా†సోపానమార్గ్గంబిలన్యా.
మంగ్గళమహా శ్రీ శ్రీం జేయును.

75.

శ. స. ౧౩౩౮.

(ఇది 74 వ శాసనము క్రిందనే యున్నది- Government Epigraphist's Collection No. 307 of 1924.)

గీ. వారుండు చెసిన ధర్మంబు వుండ్డనీక[1]
చెఱిచి ధర్మంబు దనదని చేశినట్టి[2]
నరుండు అఱువది[3] వేలేండ్లు నరకమంద్దుం
గూలి క్రిమికీటకాకృతిం గుంద్దుచుండ్డు. ౧

[4]శ్లో. శ్రీకృష్ణాతటినీతటోన్నతతమా శ్రీరంగ్గభూపాచల
ప్రాగల్భ్యాధిప యాజిదీమల్లు(జి)కృత్వాయశోధామకం
సోపానాంకితశాసనప్రకటితం శాకాబ్దరుద్రోద్భవ
శోచిత్రేశశి హైమళంబిశరదాద్యావాసరే శ్రేయసే శ్రీ శ్రీ.

సీ. తగవును ధంర్మ్మంబు దయయును నేప్రొద్దం
దనమనంబునం గలిగి[5] దనరు నితండు

---

*వటీనీ- అని యుండనోపు. †సవురా- అని చదువవలయును.

1. ఒరుండుచేసినధర్మ్మంబు నుండనీక- అని చదువునది.
2. చెఱచిధర్మ్మంబు తనదని చేసినట్టి- ,,
3. అఱువది- ,,
4. సంస్కృతశ్లోకము రెండవపాదములో ఛందోభంగము కలిగినది. నాల్గవ పాద మనన్వయముగా నున్నది.
5. గల్గి- అని చదువునది.

సీ. నిండ్డె నెవ్వనికీర్త్తి నిఖిలలోకంబ్బుల
చంద్రికావిష్ఫార[1]సాంద్రగరిమ
నుండ్డె[2] నెవ్వనియింట్ట పుణ్డరీకాక్షుని
ప్రాణవల్లభయైన పద్మనయన
(పం)డ్డె నెవ్వనికృపాపాథోధి నిలయెల్ల
ధాన్యసంపూర్ణ[3]వదాన్య యగుచు
మండ్డె నెవ్వనికోపమహిమానలంబుచే
అరివీర[4]గేహంబు లక్షణంబ్బ
అనుచుం గొనియాడుదురు నిన్ను నఖిలసభల
వేమభూపాలకారుణ్యావిమలపాత్ర
ప్రబలకరతేజ వాసయప్రభుతనూజ
మనుజదేవేంద్ర పోతకుమారచంద్ర. ౧

77.

శ. స. ౧౩౫౪.

(ఈశాసనము విశాఖపట్టణమండలములో పంచధారలగ్రామమందు శ్రీధర్మలింగేశ్వరస్వామిగుడిలో ఆస్థానమండపము దొకరాతిమీఁద నున్నశాసనములోఁ జిట్టచివరభాగము. దీనికి ముందున్న గద్యములో "శ్రీశుభాభ్యుదయ శకవర్షంబులు ౧౩౫౪ అగు నేంటి పరిధావిసంవత్సర వైశాఖశు ౧౫ మొదలుగాను చంద్రవంశ్యుండైన నాగేంద్రదేవచక్రవర్త్తికిని భవానిదేవమగారికిని సుపుత్రుండైన కుమారయెఱ్ఱమయంగారు పరమేశ్వరప్రీతిగాను ఆయాదేవస్థానాలయందుల దేవళ్ళకు సమర్ప్పించ్చిన ధర్మాల వివరం" అని యున్నది. South Indian Inscriptions Vol. VI. No. 663.)

1. విస్ఫార- అని చదువునది.
2. నుండ్డె ,,
3. సంపూర్ణ- అని చదువునది.
4. నరివీర- ,,

ఉ. శ్రీ త్రి(త)వ(త్సు)ం డిుద్దకులసింధుసుధాకరమూర్తి సంతతా
పాశ్రితబంధురక్షణకృపావశవర్తి చతుస్సముద్రస
మ్మిశ్రితకీర్తి లోభినృపమిండం... డికరి¹సర్వలో
కాశ్రయచక్రవర్తిమహిమాధ్యుండునాగయయెఱ్ఱందువిర్వలోను.

78.

శ. స. ౧౪౫౩.

(ఇది గుంటూరుమండలములోని ఎనమదలగ్రామమందు వీరేశ్వరస్వామి గుడి ప్రాకారముమీఁద నున్న శాసనము.)

సీ. గుణబాణగతిచంద్ర గణనంబు శాలివా
హానశకవర్షంబు లవనియందుం
బరగు నందనభాద్రపదశుద్ధదశమిని
సోమవారమునాండు ప్రేమతోడ
నెనమదల* వీరన్న కిరువుగాం బ్రాకార
మును భోగరాగంబు లనువు పఱచె
తననాథుం డయ్యపదండ్డనాయకునకు
పుణ్యంబుగా నని బుధులుపొగడ
తారతారకమందారశారదాభ్ర
తుహినహిమకరవిఖ్యాతినహారహంబు
గెలుచుసత్కీర్తి ధనముగా మెలంగ నేర్చు
మల్లనరనాథుచినబొమ్మమనుజవిభుండు. ౧

స్వస్తి శ్రీజయాభ్యుదయ శాలివాహనశకవరషంబులు ౧౪౫౩ అగు నేంటి నందనసంవత్సర భాద్రపదశుద్ధ ౧౦ సోమవారమునాండు

---

1. గణము తప్పినది.

* ఒకమాత్ర యధికముగా నున్నది. ఎనమదల్ అని చదువవలయును.

రాయసం అయ్యపరుసయ్యవారు కొండవీటిసింహాసనము పాలించంగాను ఆయనసేవకుండు చినబొమ్మనాయండు వీరేశ్వరుని ప్రాకారముఖమండపములు సమర్పించెను॥ ఆయన మఱది బాణాల వీరయ్య పదకము సమర్పించెను॥

79.

శ. స. ౧౪౬౦.

(ఈపద్యము గుంటూరుమండలములో కొండవీటికోట యుత్తరపు (కొండపల్లి) ద్వారము కుడివైపుగోడమీఁద చెక్కఁబడియున్నది. అచ్యుతదేవరాయలు శ. స. ౧౪౫౨ ప్రాంతమున రాజయ్యెనుగావున నీశాసనము శ. స. ౧౪౬౦ ప్రాంతమునఁ బుట్టిన దనవచ్చును.)

సీ. నిర్మించె నేమంత్రి నిరుపమప్రాకార
నవకంబుగా గోపినాథపురము
నిలిపినాఁ డేమంత్రి నియతవైభవముల
గోపికావల్లభుం గూర్మి వెలయ[1]
పాలించు నేమంత్రి ప్రకటధర్మఖ్యాతి
మహిమమీఱంగ నంధ్రమండలంబు
గెలిచినాఁ డేమంత్రి లలితవిక్రమమునం
బ్రబలుండై యవనులబలము నెల్ల
నతండు భూపాలమంత్రీంద్రసతతవినుత
ధీవిశారదుం డచ్యుతదేవరాయ
మాన్యహితవర్తనుండు శౌర్యమహితయశుండు
భానుతేజుండు రామయభాస్కరుండు. ౧

1. గూర్మి వెలయ. అని చదువునది.

80.

శ. స. ౧౪౬౨.

(ఈపద్యములు గుంటూరుమండలమునందు వంకాయలపాడుగ్రామములో గోపి సముద్ర మను పెద్దచెఱువు గట్టుక్రింద నున్నశిలాస్తంభముమీఁది పెద్దసంస్కృతశా ు చివర నున్నవి. ఈశాసనములో కర్ణాటరాజగు అచ్యుతదేవరాయలమంత్రి రామ ాస్తరునిసోదరియు "ప్రతాపయల్లప్రభు" ధర్మపత్నియు నగుచిన్నాంబ గోపీనాథ ద్ర మనుపేర నొకతటాకమును ౧౪౬౨ వ శకసంవత్సరమందుఁ ద్రవ్వించె నని ఁబడినది.)

చతురజనానీతసప్తపావననదీ
తీర్థపవిత్రితాధికజలంబు
సవిధదేశవిశాలసరసరసాలాది
ఫలరసజంబాలభాసురంబు
కలకంఠచంచ్చరీకశుకకలాలాప
కలితమందమనోజకౌతుకంబు
ఘటితకుల్యాగతఘనసీరసంచార
సంవర్ధితానేకసస్యచయము
చక్రవాళాచలోపమచారుసేతు
బంద్ధబంద్ధురనీరంధ్ర(భా)సురోర్మి
చుంబితా(ంబ)ర మత్యంతసుక్ర(   )ణీస
నాథశుభనిధి శ్రీగోపినాథజలధి. ౧
జనతృష్ణమాన్పని జలముం బూనకయున్న
పవనజుచే దాంటంబడకయున్న
మంథానభూధరమథితంబుగాకున్న
మూంటిమూంటికి నుబ్బి మరలకున్న
గరళంబు దనలోనం గలిగి లంగకయున్న[1]
నొకవే(ల)లోంబడి యుండకున్న

1. లోంగకయున్న - అని యుండవలయుగా ?

(బ)డబాగ్నికీలలం బరిత(పిం)ప్పకయున్న
నోడంగూడి(   )నవారి నోరయకున్న
జలధి సరివచ్చు మాధుర్యచారుజలము
నపగతా(ఖి)లదోషంబు నగుచు ధరణిం
దనవదీనత్వమహిమచే ననుదినంబు
వెలయు శ్రీగోపికానాథజలధిత్రోడ. ౨

సీ. శ్రీమించు గన్నడక్షితివరాచ్యుతరాయ
సన్మంత్రిరత్నంబు జలజనాభు
పాదాబ్జసేవాతిభాసురహృదయుండు
కొండవీటిధరామండలేంద్రుం
డైనరామయభాస్కరామాత్యుసోదరి
యనఘ ప్రతాపయల్లార్యపత్ని
పర్వతేశ్వరదేవు భక్తిం బ్రతిష్ఠించి
గ్రామా(ది)భోగము ల్గలుగంజేసి
చిన్నమాంబిక నిజ(కృ)తస్థిరతరాగ్ర
హారవంకాలపాటిశు(భా)పరాఖ్య
రామచంద్రపు(రా)భ్యర్ణసీమయందు
విప్ర(స)త్ఫలసంధానవిమలమతిని. 3

సీ. కర్ణాటభూపాలఘనకృపాక(లి)తవి
స్తీర్ణగజా... ... ... ండు
చండప్రతాపభాస్కరుండు భాస్కరదండ
నాథుసోదరి మహోన్నతగుణాఢ్య
పూని షోడశమహాదానవిద్యాప్రౌఢిం
జిరకీర్తి గనిమన్న చిన్నమాంబ
దుగ్ధాంబునిధిలోడం దులదూంగు గోపికా

సాధసముద్రంబు వలువమీఁద
ధరణిం గట్టించ్చె నాచంద్రతారకముగ- ౪

(అసంపూర్ణము.)

(ఈపద్యములలో మొదటిపద్యము మాత్రమే మాతృకనుబట్టి నేను వ్రాసినది. తక్కినవి వంకాయలపాటి సత్యనారాయణ యనునాయన వ్రాసి పంపినవి. వీనిలోని వర్ణక్రమ మెల్లెడల యథామాతృక మని చెప్ప ననువుపడదు. శ్రీనాథుని ఫిరంగిపురశాసనపద్యముల ఛాయ యీపద్యములందు స్పష్టముగాఁ గానవచ్చుచున్నది.)

81.

శ. స. ౧౪౭౫.

(ఇది గుంటూరుమండలములో దుగ్గిగ్రామమందు వంకేశ్వరస్వామి గుడి ముఖమండపములో నొకఱాతిస్తంభముమీఁద నున్నశాసనము శ. స. ౧౧౭3 ప్రాంతమందు సాముదేవపండితులు తమతండ్రి వాయిపండితులపేర వంకేశ్వరదేవుని బ్రతిష్ఠచేసినట్లు మఱియొకశాసనమునం దున్నది.)

సీ. కాకితాంన్వయు డైన[1] గణపతిదేవని
పండితుం డ్డగువాయిపండ్డితుండు
యేపార[2] దుగ్గివంకేశ్వరదేవుని
ప్రతి[3] నూత్ననగరప్రతిష్ఠ శేశె[4]
క్రితము మునున్నూరేండ్లకిందట ఇప్పుడా[5]
నగరికంభము[6] ఱాలు పగిలియున్న

---

1. యుండైన- అని చదువునది.
2. ఏపార- ,,
3. ధృతి- అని యుండనోపు.
4. సేసె- అని చదువునది.
5. క్రిందట నిప్పుడా- ,,
6. కంబము- ,,

మలిపించ్చి తెప్పించి నిలిపించె కంభముల్[6]
తలంప[7]గోచరమైన తరము లెత్తి.
జగతి ఆచంద్ర[8]తారార్క మగుచు నెరయ
నికిలజను లలర ప్రఖ్యాతిని వహించె[9]
(భాగ్యసవుభాగ్యనిధి)[10] పరమవైష్ణవసజ్జనపారిజాత
కోరి సద్గుణమణి పెదకూరపాటి(వంశాబ్ధిచంద్ర)
దీపితోదారి మాదయగోపశవురి.[11] ౧

ప్రమాదీచసంవత్సర పుష్యశు ౧౦ సో॥ కూరపాటి గోపినేడు దుగ్గవంకేశ్వరదేవుని కంభంప్రతిష్ట సేశను.

82.

శ. స. ౧౫౦౦ ప్రాంతము.

(ఇది కర్నూలుమండలములోని ఎగువ అహోబలమందు అహోబలస్వామి యాలయముగోడమీఁద నున్నపద్యము. వ్రాతతప్పులు పెక్కులు గలవు. లిపినిబట్టి శాసనము ౧౫౦౦ ప్రాంతము దనవచ్చును.)

సీ. తిరిగెం గవ్వంబై శరధిలో నొకకొండ
వుగ్ర్మనివిల్లయ్యె నొకకొండ
ఆలంగా(చు)టకై హరియెత్తె నొకకొండ
వుదధిలోపల డాంగె నొకకొండ

---

6. కంబము- అని చదువునది.

7. తలంపం గోచరమై,,

8. నాచంద్ర- ,,

9. నిఖిలజగములం బ్రఖ్యాతిని వహియించె- అని యుండనోపు.

10. కుండలీకరణములు చేసినభాగములు విడిచినచో నైదు గీతపాదము లగును. పెక్కుచోటుల విసంధు లున్నవి.

11. శౌరి- అని చదువునది.

రయమునం బెకలించె రావణుం డొకకొండ
స్ఫ్రక్తెం గుమారుచే నొకకొండ
వరముని ఆజ్ఞ గర్వ్వ మణంగె నొకకొండ
వుర్వ్విం జుట్లువ్వెట్టె నొకకొండ
వున్నకొండలుం గపులెత్తి రుదవిడిని
చారుధీరత సీతోడ సవతుశాయ
యెన్నివిధములం దలంచిన యింకం గలరె
అలఘుదోర్దణ్డ పీణెతిమయకొ(ండ). ౧

వ్రాంతతప్పులు మెండుగా నుండుటచే వానిని సవరించి యిప్పటి వర్ణక్రమానుసారముగాఁ బైపద్యము క్రిందఁ జూపఁబడినది.

సీ. తిరిగెఁ గవ్వంబయి శరధిలో నొకకొండ
యుగ్రునివి ల్లయ్యె నొక్కకొండ
యాలఁ గాచుటకునై హరియెత్తె నొకకొండ
యుదధిలోపల దాఁగె నొక్కకొండ
రయమునఁ బెకలించె రావణుం డొకకొండ
స్రుక్కెఁ గుమారుచే నొక్కకొండ
వరమునియాజ్ఞ గర్వ మణంగె నొకకొండ
యుర్విఁ జుట్టులు వెట్టె నొక్కకొండ
యున్నకొండలఁ గపులెత్తి రుద్దవిడిని
జారుధీరత స్సీతోడ సవతుసేయ
నెన్నివిధములఁ దలఁచిన నింకఁగలవె
యలఘుదోర్దండ పీణె తిమ్మయ్యకొండ.

83.

శ. స. ౧౫౧౪.

(ఈపద్యము గుంటూరుమండలములోని అమీనుబాదాగ్రామమందు మూలాంకు రస్మగుడి తూర్పుద్వారము కుడిప్రక్కను చెక్కఁబడి యున్నశాసనములో నిమిడియున్నది. ఇది గోలకొండరాజయిన ఇభరాం (Ibrahim) పాదుషాగారి సేనానాయకుఁడైన అమీ౯మలక (Amin-ul-mulk) గారు శ. స. ౧౫౧౪ కు సరియైన నందనసంవత్సర వైశాఖశు 3 గురువారమునాఁడు చెక్కించిన ప్రతాపధర్మశాసన మని యున్నది. ఇభరాంగారు కొండవీడురాజ్యమును సంపాదించిన విషయమును జెప్పునవసరమున నీపద్యము చెప్పఁబడినది.)

"మొదలను శాలివాహనశకవర్షంబు లగు ౧౫౦౨ అగు సేందు విక్రమసంవ్వత్సర చైత్ర బ ౧౪ భవుమవారంనాండు హాజరత్ యిభరాహిం పాదశహావొడయలుంగారు తమనామజాదు అంపి తేను-

దాటగ[1] నేంగి వృద్ధగిరి[2] దాకో౯ని వెంకటరాజుం దోలి ముం
గోటలు లగ్గవట్టి వినికొండ్డయు బెల్లముకొండ్డ తంగ్గెడల్
పాటపరి౯ హరించ్చి మరి బస్మిని గైకొనె కొండ్డవీడు క
నా౯టకరాజధాని యిభరాముండు బాహుబలంబు మీరుచునూ.

యీలాగు ప్రతాపాన కొండవీంటి రాజ్యం పుచ్చుకొని రాజ్యం పరిపాలిస్తున్ను వుండ్రైను.

84.

శ. స. ౧౫౨౭.

(ఈశాసనము కడపమండలము సిద్ధవటము ప్రాంతకోటయొక్క తూరుపుద్వారము గోడమీఁద చెక్కఁబడియున్నది. Government Epigraphist's Collection No. 564 of 1915.)

---

1. ధాటిగ- అని చదువవలయును.
2. యుద్ధగిరి- ,,

స్వస్తి.

శాకే శాంబ్బక[1]బాణభూపరిమితే వ[ర్షేచ వి]శ్వావసౌ
వాన్నత్యేన చిరాయుషాచ గుణభాజా చంద్రతారం భువి॥
యస్యానంత్తనృపేణ తేన జనకే నైవోటుకూరీగణే
ప్రాప్తస్స్నిగ్ధవటో య ముజ్వలశిలాసాలో విశాలః కృతః॥

సీ. [శాలి]వాహననామశకవర్షములు వేయు
                నేనూంటయిరువదియేడు చనిన
విశ్వావసు వసంగ్గ వెలయు వత్సరమున
                సకలహిందూరాజ్యసార్వభౌమ
వీరవేంకటరాయవిభుండు చంద్ర[గిరీంద్ర]
                సీమసామ్రాజ్యంబ్బు సేయుచుండ
జంబ్బులమడకభూసంగ్రామజయశాలి
                కటకపురీచూరకారహారి ౨
నందేలక్రిష్ణమనరనాథభయదాన
                దక్షదోర్దండ విచక్షణుండు
అఖిలకర్నాటసింహాసనాధీశ్వర
                దక్షిణబాహాభిధానధారి
విదళితకొండ్రాజువెంకటాద్రివిభుండు
                చెంన్నూరిహరణసంపన్నగృహుండు
విబుధస్తుతకకుస్థవిజయప్రబంధాది
                కావ్యనిబంధనగ్రంధకర్త 3
శ్రీమదెల్లమరాజు చెరువు[పే]ర తటాక
                ఘటనానుభావసంఘటితయశుండు

---

1. శాకేఽద్ర్యంబక- అని యుండనోపు,

ద్రవిడభూమధురాదిధాటీచలద్రయ
బలరక్షణాక్షీణబాహుబలుండు
పెనుగొండ్డసమరయావనపాదుపాగర్వ
ఖర్వీకరణచణాఖర్వభుజుండు.
ర[०]గమాంబ్బాకుమారవతంసరత్నంబ్బు
పరభీమబిరుదులభాణుబండ్డి ౪
విమతావనీశ్వరవేశ్యాభుజంగ్గుండు
బల్లరగండాంకభాసురుండు
మన్నెహంవ్వీరుండు మగలరాయండు[రా]చ
బెబ్బులి పరరాజభీకరుండు
మట్లి తివేంగ్గళమానవాధిపరత్న
రత్నాకరుం డనంత్తరాజశౌరి
తమతండ్రి యల్లభూరమణుండు ...
తిరుపతి రాజుపైం బెరిగికొట్టి ౫
తనకత్తిమొనం దెచ్చుకొనిన[సి]ద్ధవటంబు
చెల[०గత]²నపేర చెరువుసేసె
హృదయ ముప్పొంగ సిద్ధవటేశ్వరునకు
ఔపచారికమైన సాలాంత్తరముగ
పురముచుట్టును వరణమై పరిణమింప్ప
ధాత్రిం గట్టించ్చె నాచంద్రతారకముగ. ౬

---

2. చెలంగంగం దనపేర-అని చదువునది.

85.

శ. స. ౧౫౩౮.

(ఈపద్యము నెల్లూరుమండలములో ఆత్మకూరుతాలూకా కుల్లూరుగ్రామమందు శివాలయముదగ్గఱ నున్న యొకఱాతిమీఁద చెక్కఁబడియున్నది. పద్యమునకుఁ బూర్వ భాగమునం దున్నవచనములో "శాలివాహనశకవర్షంబులు ౧౫౩౮ అగు నేంటి పరి ధావిసంవత్సర కార్తిక బ ౧౨ సో॥ నాఁడు చింతపట్ల రుద్రప్పనాయఁడు అనంత సాగర మను చెఱువు తూర్పుటలుఁగునకు "ముప్పదిమూడుశిలాస్తంభాలు నిలిపి యిరుగ డల సంతనిసారువులు సోపానాలు కలుగు" కట్టించిన ట్లున్నది—నెల్లూరి శాసనములు-౧-౨౮౫)

సీ. అవగాహనేహాసమాయాతవిబుధరా
ట్రమణీయ్య[1] మణిశతాంగము లనంగ
తాటాకసేతుసందర్శనేచ్ఛాగత
స్థితసమున్నతమహాశిఖరు లనగ[2]
నీతి నుజ్వలధరానేతృసంపాదిత
మూర్తిభస్త్రీర్తిమూర్తు లనగ[2]
ముక్తామణీయుక్త మోహనాంబరచుంబి
వరుణరాజన్యగోపురము లనగ[2]
నిలిపెం గుల్లూరి నల్లచెర్వులుగునందు
ముప్పదియుమూడు[3] రాకంబములుం జెలంగ
చింతపట్లపురస్థాయి శ్రీనిధాయి
రుచిరగుణహారి చెంచయరుద్రశౌరి. ౧

1. కమనీయ- అని చదువవలయును.
2. లనంగ- ,,
3. మూండు- ,,

86.

శ. స. ౧౫౪౮.

(ఈపద్యములు గుంటూరుమండలములో అమరావతిగ్రామమందు అమరేశ్వరదేవాలయము మండపములో నొకఱాతిపలకమీఁద చెక్కఁబడియున్న శాసనములో నున్నవి. Government Epigraphist's Collection No. 260 of 1897)

ఉ. యింద్రుండు ధాన్యవాటి నమృతేశు ప్రతిష్ట యొనర్చెఁ పంటరె
డ్డీంద్రుండు అన్న వేమధరణీశ్వరుచేశె పునఃప్రతిష్ట ఆ -
చంద్రదినేంద్రతారకము శాశ్వత మవునని యీశ్వరాజ్ఞచే
హంద్రికె పెద్దమంత్రి సుగుణాంబుధి నిల్పెను సుప్రతిష్ఠయును. ౧

చ. వరవసువేదబాణశశివర్ణితమా శకవత్సరంబులను
అరయంగ అక్షయాబ్దమున హంద్రికె కోనయపెద్దమంత్రి యి
ద్ధరవిచంద్రతారకము దన్నలకోట అమరేశలింగమును
స్తిరతరభక్తితోడ ప్రతిష్ట యొనర్చెఁ పుణ్యశాలియై. ౨

ఈపద్యములందు దోషములు మెండుగా నుండుటచే వానిని సవరించి యిప్పటివర్ణక్రమమును బట్టి యీక్రిందఁ జూపుటయైనది.

ఉ. ఇంద్రుఁడు ధాన్యవాటి నమృతేశుఁ బ్రతిష్ఠయొనర్చెఁ బంటరె
డ్డీంద్రుఁడు అన్నవేమధరణీశుఁడు చేసెఁ బునఃప్రతిష్ఠ యా
చంద్రదినేంద్రతారకము శాశ్వతమా నని యీశ్వరాజ్ఞచే
హంద్రిక పెద్దమంత్రి సుగుణాంబుధి నిల్పెను సుప్రతిష్ఠయుఁ. ౧

చ. వరవసువేదబాణశశివర్ణితమా శకవత్సరంబుల
న్నరయఁగ నక్షయాబ్దమున హంద్రికె కోనయపెద్దమంత్రి యి
ద్ధర రవిచంద్రతారకము దన్నలకోటమరేశలింగముఁ
స్థిరతరభక్తితోడను బ్రతిష్ఠ యొనర్చెను బుణ్యశాలియై. ౨

87.

శ. స. ౧౬౦౦.

(ఇది కృష్ణామండలములో నందిగామగ్రామమందు రామలింగేశ్వరస్వామి గుడి మండపములో నొకఱాతిస్తంభముమీఁది శాసనము. Government Epigraphist's Collection No. 252 of 1924.)

చ. అరయంగ శాలివాహనశక*హాయనముల్ వెయినారునూరుపో
మరిదగు పింగ్గళాబ్దమున మాఘమునందలి శుద్ధపంచ్చమిన్
విరివిగ వాశిరెడ్డి ఘనవీరయరామన నంద్దిగామలో
స్మరహరుకై యొనర్చ్చె ముఖమంటపమా శశి†భాస్కరంబ్బుగనూ.

88.

శ్రీముఖ.

(ఈశాసనము కృష్ణామండలములో బెజవాడగ్రామమందు మల్లేశ్వరాలయములో విఘ్నేశ్వరునిమందిరమునెదుట నొకఱాతిస్తంభముమీఁద చెక్కఁబడియున్నది. శక సంవత్సరము లేదు. South Indian Inscriptions Vol. IV. No. 775.)

శ్రీముఖసంవత్సర మాఘశు ౧ ఆ దాసమహంతి కుమారుడు శివమహాపాత్రుని అంన చోకాఇపాత్రుడు మల్లేశ్వరుని గుళ్లోని కేశవ నాధని గుడి సుంనం శేయించెను॥

శా. శౌరాదాసయచొక్కపాత్ర(ం)డుసమోంన్నత్యదానవారాశి(మై[1]
శ్రీ) రంజిల్లై (డి)మోటుకీపురి(ం) బ్రతిష్ఠించెక్ముదంబొప్ప(ం)గాం

---

*శాలివాహశక- అని చదువవలయును. †శశి- అని చదువవలయును.

1 పాత్రుండసమానొన్నత్యవారాశి యై- అని యుండనోపు.

దా రేందుగ్రహసూర్య(మై) వెంచి[2] దక్షాధ్వరధ్వంసునిఁ
కారుణ్యాకర[3]మానసాంబురుహిణీకళ్యాణ[4]వీరేశ్వరుఁ. ౧

శ్రీ శ్రీ శ్రీ జేయునుఁ.

---

2 వెలయంగా- అని యుండనోపు.

3 గారుణ్యాకర- అని చదువనది.

4 మానసాంబురుహునిం గల్యాణ- అని యుండనోపు.

సంపూర్ణము.